RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :127 శుక్రవారం , ఆగష్టు 22, 2025, పేజీలు -20 వెల :5/-

– మిగతా2లో

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ, ఆగస్టు21:
భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు.

### లిపులేఖ్ ప్రాంతంపై

## నేపాల్ అభ్యంతరం

ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన

తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,ఆగస్ట్21: లిపులేఖ్ ప్రాంతంపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది.

### కాంగ్రెస్ పాలనలోనే

## తెలంగాణ అభివృద్ధి

●పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ●తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే చూస్తున్నారు ●కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వం



మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం, ఆగస్టు21 ఆగస్టు21 :
కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చోప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి – మిగతా2లో



### కాంగ్రెస్ పాలనలో

## రైతులకు కష్టాలు

యూరియా కోసం రైతులకు అగచాట్లు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు21 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిలో భాగంగానే ఇప్పుడు యూరియా కష్టాలు అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని అన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. – మిగతా2లో

### రైతుల సంక్షేమానికి

## కట్టుబడి ఉన్నాం

కాంగ్రెస్‌పై కావాలనే విష ప్రచారం : మంత్రి తుమ్మల



హైదరాబాద్, ఆగస్టు21 :
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియా ను దిగుమతి చేసుకోలేక పోతున్నదని వెల్లడించారు. యూరియా ను దాచు కుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. – మిగతా12లో



## ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు

కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్

బెల్లంపల్లి, ఆగస్టు21 : మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్–బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. – మిగతా2లో



## కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

- విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
- ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

2

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

2



### ఉపరాష్ట్రపతి పదవికి

## జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్



నామినేషన్ కార్యక్రమంలో సోనియా, ఖర్గే

న్యూఢిల్లీ,ఆగస్ట్21 : విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. – మిగతా2లో



2

### అధికారులపై దాడి

## చేస్తే ఉపేక్షించొద్దు

ఏపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని

ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్టు21:
అధికారులపై దాడి చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారని..

### భారత్‌తో వాణిజ్య సంబంధాలు

## మెరుగుపర్చుకోవాలి

–అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ–

న్యూఢిల్లీ, ఆగస్టు21 : భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది. విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

### యూరియా కోసం 2

## రైతుల అష్టకష్టాలు

సొమ్మసిల్లిపడిపోయిన రైతు.. తలకు గాయాలు



### విద్యుత్ షాక్ ఘటనలు

## దురదుష్టకరం

కేబుల్‌వైర్లతో కరెంట్ లైన్లపై ఒత్తిడి ముషారఫ్ అలీ

వివరాలు2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

–మొదటిపేజీ తరువాయి : మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

## ప్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

–మొదటిపేజీ తరువాయి :హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

న్యూఢిల్లీ, ఆగస్టు21 : ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

## అధికారులపై దాడి చేస్తే ఉపేక్షించొద్దు

–మొదటిపేజీ తరువాయి : ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కల్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన కూడా ఉంటుందని సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు. శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలా కాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు. మునుపటి పార్టీలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి క్రైస్తవ కుటుంబాలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

మహబూబాబాద్, ఆగస్టు21 : రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. తెల్లవారుజామునే సహకార కేంద్రాలకు వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు సాగును పండుగలా చేసిన రైతులు కాంగ్రెస్ ఏలుబడిలో ఒక్క యూరియా బస్తా కోసం రక్తం చిందించాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. సాగు నీళ్లు ఇవ్వరు, కరెంట్ సరఫరా చేయరు, కనీసం ఎరువులు, పురుగు మందులు కూడా అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైం దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాల కోసం రైతులు యుద్ధం చేయాల్సిన దారుణ పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయి. తాజాగా మహబూబాబాద జిల్లా మరిపెడ మండలం మల్లమ్మ కుంట తండాకు చెందిన అజ్మీరా లక్క, విజయ అనే దంపతులకు 20 రోజులైనా యూరియా దొరకడం లేదని ఇవాళ ఇస్తున్నారని తెలిసి భార్య భర్తలు వచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. అయితే లక్కకు గతంలో పక్షపాతం వచ్చి ఇబ్బంది పడుతున్నాడు. అదే బాధలో యూరియా కోసం గురువారం రాగా లైన్‌లో నిలబడి ఒక్కసారిగా సొమ్మసిల్లి మెట్ల పైనుంచి కింద పడడంతో తల పగిలి తీవ్ర గాయమైంది. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది లక్కను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల కష్టాలను చూసి సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

### భారత్‌లో పెట్టుబడులు పెట్టండి : విదేశాంగ మంత్రి జైశంకర్

–మొదటిపేజీ తరువాయి : భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

–మొదటిపేజీ తరువాయి : కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్లలోను కమీషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు. గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు..రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే లు గదారి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం

న్యూఢిల్లీ,ఆగస్ట్21: లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని తెలిపింది.భారత్– చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు–.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

–మొదటిపేజీ తరువాయి :నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

హైదరాబాద్,ఆగస్టు21 : మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

## విద్యుత్ షాక్ ఘటనలు దురదుష్టకరం

హైదరాబాద్, ఆగస్టు21 ఆగస్టు21: హైదరాబాద్ నగరంలో విద్యుత్ షాక్ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో సీఎండీ ముషారప్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు. అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టంచేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు. కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతాపుర్‌లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# విద్యార్థి ప్రాణాలు బలిగొన్న పబ్జీ వ్యసనం

- బైంసాలో విషాద ఘటన
- పబ్జీ గేమ్ ఆడకుండా కొడుకును కట్టడి చేసిన తల్లిదండ్రులు
- మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్న బాలుడు

నిర్మల్ జిల్లా భైంసా (లోకేశ్వరం) ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):

పబ్జీ ఆటకు బానిసగా మారిన కొడుకును తల్లిదండ్రులు మందలించి, ఆట ఆడకుండా కట్టడి చేయటంతో మానసిక ఒత్తిడికి గురై బాలుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర ఘటన బుధవారం నిర్మల్ జిల్లా బైంసా పట్టణ పరిధిలోని అనంద్ నగర్ కాలనీలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ లోని మౌళాలి ప్రాంతానికి చెందిన బేతి సంతోష్, సాయిప్రజ దంపతులు గత కొంత కాలంగా భైంసాలోని ఆనంద్ నగర్ కాలనీ నివాసముంటూ చిరు వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు బేతి రిశేంద్ర హైదరాబాద్ లోని భాష్యం పాఠశాలలో తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకొని పదవ తరగతిలో చేరాల్సి ఉంది. అయితే బేతి రిశెంద్ర గత కొంత కాలంగా పబ్జి ఆటకు బానిసగా మారాడు. వేసవి సెలవుల్లో ఇంటికి వచ్చిన విద్యార్థి అప్పటి నుంచి పబ్జి ఆట ఆడటానికే పరిమితమయ్యాడు. పబ్జి ఆటకు బానిసైన విద్యార్థి చదువుపై నిర్లక్ష్యం చేసి పదవ తరగతి కోసం పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. తల్లితండ్రులు ఎన్ని విధాలుగా నచ్చ చెప్పిన చదువు పై ధ్యాస పెట్టకుండా సమయమంతా పబ్జి ఆట ఆడటంలోనే గడిపేవాడు. పబ్జీ ఆటకు బానినగా మారిన కుమారుడిలో మార్పు తెచ్చి చదువుపై దృష్టి పెట్టే దిశగా తల్లితండ్రులు ఎన్ని ప్రయత్నాలు చేసిన ఫలితం కానరాలేదు. చివరి ప్రయత్నంగా గత రెండు మూడు రోజుల నుంచి



కుమారుడికి కుటుంబీకులు పబ్జీ గేమ్ ఆడకుండా కట్టడి చేసినట్లుగా తెలిసింది. దీంతో మానసిక ఒత్తిడికి గురైన సదరు విద్యార్థి మనస్థాపం చెంది బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బైంసా పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టారు. మృతదేహన్ని పోస్టుమార్గం నిమిత్తం భైంసాలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# వెంకంపాడు గ్రామ దళితుడికి దక్కిన గౌరవం

-గ్రామంలో అంబరాన్నిఅంటిన సంబరాలు.

దోర్నకల్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం వెంకంపాడు గ్రామపంచాయతీ చెందిన తప్పెట్ల మైసయ్య, ఇద్దమ్మ (లేటు)లకు పదిమంది సంతానం 10వ సంతానమైన చిన్న కుమారుడు తప్పెట్ల నరేందర్ చిన్నప్పటినుండి చదువుపై మక్కువతో తల్లిదండ్రులు అన్నల సహకారంతో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు సీతారాంపురం బంగ్లా ఉన్నత పాఠశాల 8 నుండి 10వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ నరసింహులపేటలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ సూర్యాపేటలో డిగ్రీ పాల్వంచలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్ వనపర్తి లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ లో పిహెచ్డి పూర్తి చేశారు. విద్యా వ్యాసం మొత్తం ప్రభుత్వ హాస్టల్లోనే గడిచిపోయింది అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పరిశోధన సమయంలో పలు జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.

బర్రెల కాపరి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పట్టా

నరేందర్ కుటుంబం వ్యవసాయ కుటుంబం తల్లితండ్రుల కష్టాలను చూసి తను కూడా వాళ్లకు చేదోడు వాదోడుగా నిలిచేవాడు బాల్య దశలోనే తల్లిదండ్రులను కోల్పోవడం. వలన విద్యాభ్యాసం సమయంలో తప్పెట్ల నరేందర్ అనేక కష్టాలను ఎదుర్కొన్నప్పుడు తన విద్యా ఖర్చులకోసం అతను హైదరాబాద్ లో హోటల్లో పనిచేసి తన చదువుల కోసం కొంత పైకాన్ని సమకూర్చుకునేవాడు. అలా తన విద్యా కోసం తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని



మంగళవారం 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ ఓయూ విసి చేతుల మీదుగా వృక్షశాస్త్రం విభాగంలో పిహెచ్డి పద్దాను పొందాడు. పిహెచ్డి పట్ట పొందిన సందర్భంగా పుట్టిన ఊరు వెంకంపాడులో బహుజన నాయకులు ,దళిత నాయకులు ,గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకోవడం జరిగింది.

## సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయానికి వెళ్లే రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది

-స్థానిక సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల బిజెపి కార్యాలయానికి రోడ్డు వేసే నాథుడే కరువయ్యాడు

సంగారెడ్డి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం...

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక బిజెపి కార్యాలయానికి వెళ్లాలంటే భయం. ఇది మార్గంలో ప్రముఖ ఉమ్మడి జిల్లా ప్రజల ప్రతినిధులు అలాగే ఇతర రాష్ట్రాలకు చెందిన బిజెపి ప్రముఖ ప్రజా ప్రతినిధులు ప్రయాణించడం జరుగుతుంది. ఇక్కడి కోసం మెరుపు ఏంటి అంటే అదే మార్గంలో ప్రయాణిస్తున్న బిజెపి ప్రజాప్రతినిధులు బిజెపి కార్యాలయానికి వెళ్లి గుంతలమయం మరియు చెరువును తలపించే రోడ్లను పట్టించుకోకపోవడం గమనార్హం. . ఇలాగే ఇదే శ్రీ విజ్ఞాన కాలనీ కాలనీలో వనిచేసే నివసించే వాసులు ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు అదే ఉద్యోగాలకు వెళ్లే సమయంలో ఉదయం పూట సాయంత్రం పూట పాఠశాల బస్సులు వచ్చే ఉద్యోగస్తులు ఆ నీటిలో కూరుకుపోయి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపణలు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వమే కాబట్టి బిజెపి ఆఫీసుకు వెళ్లడానికి ఇంత వ్యవస్థ పడుతుంటే మామూలు ప్రజలకు దిక్కుతోచకుండా ఏం చేస్తారని ప్రజల విజ్ఞప్తి. ఎన్నిసార్లు చెప్పినా కాలనీవాసులకు పట్టించుకునే నాథుడు లేడని కాలనీవాసులు వాపోతున్నారు. ఎక్కడ పడతాము అని భయంతో వణుకుతూ స్కూల్కు గాని ఆఫీసులకు గాని వెళుతున్నటువంటి ప్రజల యొక్క దీన వ్యవస్థ చూడండి. ప్రభుత్వాలు అంటే ఇలా ఉంటాయి పనిచేసే నాథుడు ఉండడు అడిగితే చేస్తామని మార్గంలో వెళ్లిపోతుంటారు కానీ ఇలాంటి కాలనీలు కూడా ఉంటాయి ప్రజా ప్రతినిధులు ఉండే



తిరిగేటటువంటి రహదారి ఎలా ఉందో చూడండి.

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-పెద్దకల్వలోని ప్రభుత్వ బీసీ వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

తెలంగాణ పత్రిక పెద్దపల్లి ఆర్సి ఆగస్టు 21 ఆదివర్ల రమేష్

బీసి హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ పెద్దకల్వలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్



డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దోమలు చిన్నవి - జబ్బులు పెద్దవి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,21)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వైద్యాధికారి సి రామరాజు మాట్లాడుతూ గత కొద్ది రోజులు గా వర్షాలు కురుస్తున్నందున అందరు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ను పాటించండి. అలాగే ఇంటి పరిసరాల్లో నిలువ నీటి కుంటలు లేకుండా వర్షపు నీరు నిల్వకుండా చూసుకోండి.ఎక్కడ పడితే అక్కడ నిల్వచెత్తను ఎప్పటికప్పుడు తగులబెట్టి, మురుగునీరు లేకుండా చూస్కోండి.ముఖ్యంగా పిల్లల్ని అపరిశుభ్రమైన ప్రదేశాల్లో తిరగనీయకండి.ఇంటి పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరగనీయకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయండి.ఏదైనా ఆహార పదార్థాలను తినేముందు చేతులను శుభ్రంగా కడుక్కోండి.వీలైనంత వరకు పదార్థాలను వేడి వేడిగా తినడానికి ప్రయత్నించండి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తెలుసుకోండి. మలేరియా,డెంగ్యూ, చికున్ గున్యా మొదలగు వ్యాధులకు దోమలే కారణం అని తెలుసుకోండి.ఇవి పాత టైర్లు, త్రాగేసిన కొబ్బరి బోండాలు, పూల కుండీలు, నిల్వ నీటి కుంటలు మొదలగు ప్రదేశాల్లో ఉంటాయని గమనించండి.దోమలు కుట్టిన తరువాత వచ్చే రోగాలకు చేసే చికిత్స కంటే నివారణే ఉత్తమం. అలాగే సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండండి.సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన జబ్బులకు దూరం కండి.భయంకర వ్యాధులైన డెంగ్యూ, మలేరియా,వైరల్ ఫీవర్స్ వచ్చినప్పుడు కాచి వడబోసిన నీటినే త్రాగండి.ఇవి వచ్చాక హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ లక్షలు పోగొట్టుకోకండి.ఈ సీజనల్ జబ్బులు వచ్చినప్పుడు మీ పరిసరాల్లో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వెళ్ళండి వైద్యులు చెప్పిన సలహాలు సూచనలు పాటించండి.వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి.ఆరోగ్యమే మహాభాగ్యం. అనారోగ్యమే మహా దౌర్భాగ్యం .అని తెలుసుకోండి.సి. రామ రాజు జన విజ్ఞాన వేదిక తెలంగాణ.



## వాంకిడి ఉపాధ్యాయునికి గౌరవ డాక్టరేట్



వాంకిడి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు వద్దూరి రాజేష్ కు ఇటీవల గౌరవ డాక్టరేట్ బిరుదు అందుకొన్నందుకు బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ భారతీయ బౌద్ధ మహాసభ,అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వాంకిడి కి చెందిన ఉపాధ్యాయుడు వద్దూరి రాజేష్ సృజనాత్మకత బోధనలతో స్థానిక వనరుల ఉపయోగించుకుని విద్యార్థులకు అర్థమయ్యే భాషలో బోధన చేసి ,వారి విద్యాభివృద్ధికి చేసిన కృషిని గుర్తించిన హర్యానా రాష్ట్రంలోని మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మ్యాజిక్ అండ్ యూనివర్సిటీ ఆఫ్ ఫరిదబాద్ వారు ఆగస్టు 2న డాక్టరేట్ అవార్డు అందజేసి గౌరవించారు. పేద వర్గాలకు చెందిన బహుజన విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు రాజేష్ ను ఆదర్శంగా తీసుకొని విద్యా బోధన చేసి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్, కోరారు. ఉపాధ్యాయుడు రాజేష్ మాట్లాడుతూ.. సృజనాత్మకత బోధనలతో విద్యార్థులు బాగా అర్థం చేసుకుంటున్నారని విద్య ఒక సామాన్య మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని, విద్యార్థులు బాల్య దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని, చెడు వ్యసనాలకు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా, సమాజంలోని చెడును వదిలి, మంచి స్నేహితులతో స్నేహం చేయాలని, విద్యార్థులకు ఉపాధ్యాయుడు రాజేష్ సూచించారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరంతరం శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే,సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహాజి దుర్గే,రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు పాండురంగ జాడే,కాంగ్రెస్ నాయకులు దుర్గం ప్రశాంత్, యువజన నాయకులు దుర్గం దీపక్, బల్వంత్,రాజేంద్ర ప్రసాద్,మారుతి, రాజయ్య, భీమ్ రావు,ప్రశాంత్ జాడే, అన్నదాన్,రమేష్ ఉన్నారు.

## ఆట స్థలాన్ని శుభ్రం చేయించాలి : టీజీవీపీ

భిక్నూర్, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ క్రీడ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని టీజీవీపీ మండల అధ్యక్షుడు భరత్ గ్రామపంచాయతీ



కార్య నిర్వహణ అధికారి మహేష్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. భారీ వర్షాల కారణంగా మైదానంలో పిచ్చి మొక్కలు పెరిగి క్రీడలు ఆడేందుకు వీలు లేకుండా పోయిందని వివిధ పోటీ పరీక్షలకు సంబంధం అవుతున్న అభ్యర్థులు అక్కడ ప్రాక్టీస్ చేయలేకపోతున్నారని క్రీడాకారుల సౌకర్యార్థం తక్షణమే చర్యలు తీసుకొని క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ం

## అర్బన్ హౌసింగ్ కాలనీ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 21

జగిత్యాల అర్బన్ హౌసింగ్, ఇందిరమ్మ కాలనీ నూకపల్లి లో బస్తీ దవాఖాన అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ లను ప్రారంభోత్సవం చేసి 9 లక్షలతో వీధి దీపాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలకు బాలామృతం



పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఎంహెచ్ఒ ప్రమోద్,జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్ ,కమిషనర్ స్పందన, డిఇఓ రాములు నాయక్,హౌసింగ్ పీడీ ప్రసాద్,ఎమ్మార్వో రామ్మోహన్, డిప్యూటీ డీఎంహెచ్ఒ శ్రీనివాస్,డిఇ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు,మున్సిపల్ అధికారులు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ం

## రేచపల్లిలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన

-సారంగాపూర్ మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 21

నానో యూరియా వాడకంపై రేచపల్లి గ్రామంలోని రైతులకు క్షేత్ర ప్రదర్శన సారంగాపూర్ మండలం పరిధిలోని రేచపల్లి గ్రామంలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన



కార్యక్రమం నిర్వహించారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40 శాతం ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుంచి 85 శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని ఏఓ ప్రదీప్ రెడ్డి తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## డాక్టరేట్ సాధించిన గర్రెపల్లీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోల్డ్ బల్బీర్ కౌర్

తెలంగాణ పత్రిక పెద్దపల్లి ఆర్సి ఆగస్టు 21 ఆడిచర్ల రమేష్



తెలంగాణ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో గోల్డి బల్బీర్ కౌరుకు డాక్టరేట్ ప్రధానం చేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వి.శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రిన్సిపాల్"ద ఇమేజ్ ఆఫ్ న్యూ ఉమెన్ స్టడీ ఆఫ్ శోభడీ సెలెక్ట్ నావెల్స్" అనే అంశంపై పరిశోధన సమర్పించారు.ఈ ఘనతను పురస్కరించుకొని సుల్తానాబాద్ గర్రెపల్లి మోడల్ పాఠశాలలో బుధవారం వైస్ ప్రిన్సిపాల్ కొండయ్యా, ఉపాధ్యాయులు, విద్యార్థులు గర్రెపల్లి మోడల్ విద్యార్థుల ప్రిన్సిపాల్ డాక్టర్ గోల్డి బల్బీర్ కౌర్ ను ఘనంగా సన్మానించారు.

## అంగన్వాడీ సెంటర్ ఆకస్మిక తనిఖీ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,21)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 1,4 th. సెంటర్లను డిడబ్ల్యూఓ లక్ష్మీరాం, ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో ఆక్టివిటి చేయించారు, అలాగే పిల్లలను గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అడిగి తెలుసుకున్నారు.

## రోడ్లపై ఆవులు తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 21 తెలంగాణ పత్రిక



జన్నారం పట్టణంలోని రోడ్లపై అధికంగా ఆవులు తిరగడం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దాసరి గణేష్ అన్నారు. రోడ్లపై ఆవులు తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ మండల ప్రెసిడెంట్ సాయినాయక్, వినీత్, రఘు, రాకేష్ ,సుమిత్,సాయి రెడ్డి, బన్నీ , పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

## 70 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎంఎల్ఏ సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 21

జగిత్యాల పట్టణ 10 వ వార్డు లింగంపేటలో రూ.25 లక్షల నిధులతో ,12 వ వార్డు ఉప్పరిపేట లో రూ.25 లక్షల నిధులతో,13 వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ నాయకులు,అధికారులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ లో గురువారం తెలంగాణ రాష్ట్ర పనులు జాతర కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి సింగరేణి వారి ఆధ్వర్యంలో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ ను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్టీఆర్ కాలనీ లో నిర్మాణం లో వున్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి, లబ్ధిదారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సింగరేణి జెవిఆర్ ఓసీ పీవో ప్రహ్లాద్, సింగరేణి ఉద్యోగులు రాంబాబు, రవి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజల రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణ రావు, కమల్ పాషా, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు అలవాలా కరుణాకర్, ఐ శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, కొత్తపల్లి శివ, పాపారావు, వెంకటేశ్వరరావు, అజయ్ యనమాల, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి మండల, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ఎన్టీఆర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాల ప్రభావంతో కూలిన ఇల్లు

– పేద కుటుంబానికి సిపిఎం పక్షాన ఆర్థిక సహాయం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,21)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో ఇటీవల వర్షాల కారణంగా దళిత సామాజిక వర్గానికి చెందిన ఎదురుగట్ల మల్లయ్య,నివసిస్తున్న పాత పెంకుటిల్లు పూర్తిగా కూలిపోయింది. వర్షాల వల్ల ఇల్లు కూలిపోయి దెబ్బతిని రోడ్డుమీదకు వచ్చిన మల్లయ్య కుటుంబం దుర్భర పరిస్థితిలో ఉండడంతో,వాళ్ళ ఇల్లును మరమ్మత్తులు చేసుకోలేకుండా చేసింది.విషయం తెలుసుకొని మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రామాంచ అశోక్, గ్రామస్తులు గాజుల పార్టీ రాంబాబు, అత్తెన నరసయ్య, కళ్ళపల్లి కృష్ణమూర్తి, రామంచ ప్రభాకర్, పర్లపెల్లి అంజయ్య, రామంచ దుర్గయ్య సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి, సంబంధిత జిల్లా అధికార యంత్రాంగం ఈ బాధిత కుటుంబానికి నూతన ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, మానవతవాదులు కూడా ముందుకు వచ్చి తమవంతుగా సాయం చేయాలని పిలుపునిచ్చారు.

## మాజీ జడ్పీటీసీ ములకలపల్లి బత్తుల అంజి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

-వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం ఈరోజు మాజీ జడ్పీటీసీ ములకలపల్లి బత్తుల అంజి జన్మదినము సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్,బస్టాండ్,అనాధ శరణాలయం సందు రెండువందల మందికి భోజనం ప్యాకెట్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమములో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంజి మంచి స్నేహశీలి,మృదుస్వభావి,సేవతత్పరుడు,నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తి,



చాలా మంది పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక సహాయ సహకారాలు,అందిస్తున్నారని,అంజి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు అనేకం జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుణ్ణి



కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గారావు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోదాస్ కనకరాజు,టౌన్ ప్రెసిడెంట్ ముద్దంగల రామకృష్ణ,కట్ల కిరణ్, ఇడగోటి శ్రీను,సంతోష్,రాకేష్,లాజర్,బాలరాజు,మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ

-వేడుక చేసుకునే అద్భుత రత్నాభరణాల సేకరణ 'వ్యాన'ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ – డైమండ్స్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 21,( తెలంగాణ పత్రిక)

బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మరియు ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ,వేడుక చేసుకునే అద్భుతమైన సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన 'వ్యాన'ను సగర్వంగా ఆవిష్కరించింది.ఏ రెండు రత్నాలు,ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరనే నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన,మహిళల యొక్క వ్యక్తిత్వం,వారి అంతర్గత బలం మరియు స్వీయవ్యక్తీకరణకు ఒక ప్రశంసగా నిలుస్తుంది.వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును,వర్ణరంజితమైన శక్తివంతమైన రత్నాలను,18 మరియు 22 క్యారట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా 'వ్యాన'ను సుందరంగా రూపొందించారు.ట్రెండీగా, బోల్డ్‌గా మరియు సులభంగా ధరించగలిగే ఫ్యూయిడ్,తేలికైన సిల్హౌట్లు ఈ సేకరణలో ఉన్నాయి. వివిధ పాత్రల్లో,విభిన్న సంప్రదాయాల్లో సులభంగా ఒదిగిపోతూ మరియు మారుతున్న కాలానికి అనుగుణంగా సులభంగా మారుతున్న ఆధునిక భారతీయ మహిళలకు ఇవి సరైన ఆభరణాలు.మహిళల బహుముఖ ప్రజ్ఞకు ప్రతి ఆభరణం ఒక ప్రతిబింబం, అంతేకాకుండా సొగసైన,శక్తివంతమైన నిస్సందేహంగా ప్రామాణికమైనది. అంతర్గతంగా దాగియున్న శక్తికి ఒక ప్రశంసగా,తనదైన ప్రత్యేక మార్గంలో ప్రకాశిస్తూ సంప్రదాయాన్ని గౌరవించే స్త్రీ యొక్క గొప్పతనానికి 'వ్యాన' నిదర్శనంగా నిలబడుతుంది.జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్‌లో సొగసైన 'వ్యాన' కలెక్షన్‌తో పాటు, అద్భుతమైన రత్నాలు,అన్‌కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శిస్తుంది. ఈ ఫెస్టివల్లో భాగంగా,వినియోగదారులు అన్ని రకాల రత్నాలు,అన్‌కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25% వరకు తగ్గింపును పొందవచ్చు. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7,2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.నియమ నిబంధనలు వర్తిస్తాయి.వ్యాన ఆవిష్కరణ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ,'వ్యాన అనేది కేవలం ఆభరణాల సేకరణ మాత్రమే కాదు, ఇది మహిళా స్ఫూర్తి యొక్క అనేక ఛాయలకు ప్రశంస.వ్యానలోని ప్రతి రత్నం, మహిళలోని బలం,దయ మరియు వ్యక్తిత్వం యొక్క కథను చెబుతుంది.వ్యాన ఆభరణాలు ధరించే మహిళల మాదిరిగానే, ప్రతి ఆభరణం నిజంగా ప్రత్యేకమైన తేజస్సును ప్రసరింపజేస్తుంది.అని అన్నారు. 'జస్ట్ లైక్ మీ' అనే ఆకర్షణీయమైన ప్రచారం ద్వారా ఈ 'వ్యాన' ఆవిష్కరణ విస్తరించబడింది,దీనిలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్ శ్రీనిధి శెట్టి ఉన్నారు,ఆమె 'వ్యాన' స్ఫూర్తికి జీవం పోస్తుంది.బహుముఖ ప్రజ్ఞకు, ఆత్మవిశ్వాసానికి పేరుగాంచిన శ్రీనిధి ఆధునిక భారతీయ మహిళను మూర్తీభవిస్తుంది: ఆక్వామెరిన్ లాగా ప్రశాంతంగా,పింక్ టోపాజ్ లాగా సొగసైనదిగా ఎమరాల్డ్ లాగా శక్తివంతంగా ఉంటూ.ఆభరణాల సేకరణలోని ప్రతి రత్నం ప్రాతినిధ్యం వహించే విభిన్న లక్షణాలను గొప్పగా ప్రతిబింబిస్తుంది.ప్రపంచ సౌందర్యాన్ని భారతీయ ఆత్మతో మిళితం చేసే 'వ్యాన' ఆభరణాలను తయారుచేయడం ద్వారా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది,మహిళలు తమ నిజమైన స్వభావాన్ని చక్కదనం మరియు విశ్వాసంతో స్వీకరించడానికి ఇది సాధికారత కల్పిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం,మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూఎస్ఏ, యూకే, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాల్లో 400కి పైగా షోరూములు కలిగియున్న మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, ఆభరణాల వ్యాపార ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటిగా నిలుస్తుంది వైవిధ్యభరితమైన ఆభరణాల సేకరణలకు, రాజీలేని నాణ్యతకు మరియు కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి ప్రసిద్ధిగాంచిన మలబార్ బ్రాండ్, ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించుకుంది.26 దేశాల నుండి అంకితభావంతో కూడిన 25,000 మంది బహుభాషా నిపుణులతో కూడిన బృందం మద్దతుతో,ప్రపంచ ఆభరణాల రిటైల్ వ్యాపారంలో తన స్థానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతుంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.కస్టమర్ల సంతృప్తికి,అచంచలమైన నిబద్ధతకు ప్రసిద్ధిగాంచిన మలబార్,తమ కస్టమర్-ఫస్ట్ బెనిఫిట్ సూట్ – సిగ్నేచర్ మలబార్ ప్రామిసెస్‌ను ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటుంది.సవివరమైన వ్యయ విభజనలతో పారదర్శక ధరల పట్టిక,ప్రపంచ వ్యాప్తంగా అన్ని షోరూముల్లో జీవితకాలం ఆభరణాలకు ఉచిత నిర్వహణ మరియు పాత బంగారం,వజ్రాలకు 100% మార్పిడి విలువ అందిస్తుంది. ప్రతి మలబార్ ఉత్పత్తి చేసిన ప్రతి ఆభరణం 100% హయుఐడి ధృవీకరణతో ప్రామాణికతను,సంపూర్ణ పారదర్శకతను నిర్ధారిస్తుంది.కఠినమైన 28-పాయింట్ల నాణ్యత తనిఖీకి లోబడిన వజ్రాలు ధృవీకరణతో లభిస్తాయి.ప్రతి కొనుగోలుకు సంవత్సరం పాటు ఉచిత బీమా పథకం అందించడం ద్వారా రక్షణ కల్పించబడింది.బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్,నైతిక మార్గాల ద్వారా మాత్రమే సేకరణకు కట్టుబడి ఉంది,ధృవీకరించబడిన, అధీకృత మార్గాల ద్వారా సేకరించిన బంగారం మరియు వజ్రాలను మాత్రమే ఉపయోగిస్తుంది. అంతర్జాతీయ ధృవపత్రాలు మరియు కఠినమైన నాణ్యత నియంత్రణ ద్వారా బ్రాండ్ యొక్క సమగ్ర బలోపేతం చేయబడింది,ఇది అద్భుతమైన హస్తకళకు హామీ ఇస్తుంది.ఆభరణాల వ్యాపారానికి అతీతంగా,మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సమాజాభివృద్ధిపై ప్రభావం చూపించడంలో లోతుగా దృష్టి సారించి విద్య, ఆరోగ్య సంరక్షణ,గృహనిర్మాణం,మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ మరియు ఆకలి నిర్మూలన వంటి సి.ఎస్.ఆర్ కార్యక్రమాలకు తాము ఆర్జించిన లాభాలలో 5% కేటాయిస్తోంది. .



## అయోధ్య,కాశీ పుణ్యక్షేత్ర యాత్రకు భారత్ గౌరవ్ రైలు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్ 21తెలంగాణ పత్రిక :



అయోధ్య,కాశీ పుణ్యక్షేత్ర యాత్ర కోసం ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.ఈ రైలు సెప్టెంబరు 9న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.10 రోజుల యాత్రలో పూరి జగన్నాథ ఆలయం,కోణార్క్ సూర్యదేవుని ఆలయం,డియోఘర్‌లోని బాబా బైద్యనాథ్ ఆలయం,వారణాసి లో కాశీ విశ్వనాథ ఆలయం, విశాలాక్షి,అన్నపూర్ణ దేవి ఆలయాలు,గంగా హారతి సందర్శనతో పాటు అయోధ్యలోని రామజన్మభూమి, హనుమాన్‌గఢి,ప్రయాగ్‌రాజ్ లో త్రివేణి సంగమం వంటి పుణ్యక్షేత్రాలను కవర్ చేస్తూ తిరిగి వెళ్లడం జరుగుతుంది.మార్గమధ్యంలో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు కాజీపేట,వరంగల్, ఖమ్మం,విజయవాడ,గుడివాడ,భీమవరం,తణుకు,నిడదవోలు,రాజమండ్రి,సామర్లకోట, తుని,దువ్వాడ, పెందుర్తి,విజయనగరం స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తుందని పేర్కొన్నారు.యాత్ర ప్యాకేజీలో స్లీపర్ క్లాస్ ధర రూ.17వేలు,త్రీటైర్ ఏసీ రూ.26,700, టూటైర్ ఏసీ టికెట్ ధర రూ.35వేలని తెలిపారు.ప్యాకేజీలో భాగంగా భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు కల్పిస్తారని, వెల్లడించారు.వివరాలకు ఐఆర్‌సీటీసీ టూరిజం వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నేరేడుచర్ల పట్టణ మరియు గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కమిటీ

నేరేడుచర్ల ఆగస్టు 21 తెలంగాణ పత్రిక



గురువారం. రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం నేరేడుచర్ల మండలం కేంద్రంలో గల ఎంపీడీవో ఆఫీస్ లో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాస పల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలు మరియు మునిసిపాలిటీ సంబంధించిన ప్రభుత్వ స్థానిక సంస్థల నిధులు మంజూరు చేసి గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండి మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు మరియు ఈగలు దుర్వాసన విపరీతంగా పెరిగి అనారోగ్యాలకు ప్రజలు గురవుతున్నారు. కాబట్టి ఎంపీడీవో తక్షణమే చర్యలు తీసుకొని నిధులు మంజూరు చేయాలని హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య ఎంపీడీవో ఆఫీస్ లో గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, వ్యవసాయ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం, టి యు సి ఐ జిల్లా నాయకులు షేక్ రజాక్, పి వై ఎల్ జిల్లా నాయకులు ఉబ్బపల్లి సైదులు, నియోజకవర్గ నాయకులు వడ్లకొండ వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు చందనబోయిన లక్ష్మి వేమునూరు పావని, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సయ్యద్ రేష్మ, సిరికొండ శ్యామల, సటు నాగేంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

-అసంపూర్తిగా నిలిచి పోయిన గంజి వాగు బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 21)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక తహసీల్దారు,కి బోయినిపల్లి మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగినది,బి అర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల పాలనలో మండలంలో ఉన్న సమస్యలను పట్టించుకోలేదు, తెలంగాణలో ఆరు గ్యారెంటీ ల పేరిట అధికరంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బోయినిపల్లి మండలంలో ఉన్న లో లెవెల్ వంతెనలను ఇప్పటివరకు కూడా నిర్మించలేకపోయింది, బోయినిపల్లి నుండి వేములవాడ పోయే రహదారిలో ఉన్న గంజి వాగు వద్ద పిల్లర్లు వేసి ఇడిచి పెట్టినారు కానీ బ్రిడ్జి నిర్మాణం కాకపోవడం వలన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లాలంటే బోయినిపల్లి మండల ప్రజలకు అదే విధంగా వివిధ జిల్లాల నుండి మండలాల నుండి గ్రామాల నుండి వస్తే భక్తులకు ఇబ్బంది కలుగుతున్న పట్టించుకోవడంలేదని నెల రోజుల క్రితం జిల్లా కలెక్టర్, అదేవిధంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం, తొందరగానే పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది, కానీ ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదు, గంజి వాగు వద్ద బ్రిడ్జి తో పాట మండలంలో ఉన్న లో లెవెల్ వంతలను హై లెవెల్ వంతెనలు గా ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు ఏలాంటి మట్టి కొరత లేకుండా ఇసుక కొరత లేకుండా చూడాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఎడపల్లి పరుశరాములు,ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహాచారి, బిజెపి మండల నాయకులు, బొంగాని అశోక్ గౌడ్, జువ్వెత్తుల శ్రీనివాస్ రెడ్డి, సారం పెళ్లి రాజు తుమ్మనపల్లి కిరణ్, అమిరి శెట్టి గంగయ్య, బోగోజి గంగాధర్ చారి, మెరుపుల గంగాధర్ గౌడ్, అమిరిశెట్టి అంజయ్య, రమేష్, సావనపల్లి అనిల్, ఆంజనేయులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం తోనే వసతి గృహాలు మూతపడ్డాయి



వాంకిడి, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక) :-

వాంకిడి మండలం కేంద్రంలోని ఎస్సి బాలికల మరియు బిసి బాలుర వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకోవడంతో అవి మూత పడినట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దింపారు అన్నారు. మూత పడి దాదాపుగా 10 సంవత్సరాలకు పైగా అవుతున్న అధికారులు నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు నిరుపయోగంగా ఉందన్నారు. వసతి గృహాల స్థలాలు



కబ్జాకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో కొన్ని వసతి గృహాలు ప్రభుత్వ స్థలాలు లేక అద్దె భవనాల్లో కొన సాగుతున్నాయని ఇక్కడ ప్రభుత్వ స్థలాలు ఉండి భవనాలు ఉండి కూడా నిరుపయోగంగా ఉన్నాయని ఆయన జిల్లా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల వసతి గృహం లేక మండలంలోని బాలికలు రోజు ఆటోలలో మరియు ఇతర ప్రైవేటు వాహనాలలో డబ్బులు పెట్టుకొని పాఠశాలకు కళాశాలకు రాకపోకలు సాగిస్తున్నారు.దాంతో నెలకు వేల రూపాయలు ఖర్చు కావడం తో బాలికల తల్లిదండ్రులు ఆ ఖర్చు భరించలేక అమ్మాయిల



చదువులు మధ్యలోనే ఆపు తున్నారు . దాంతో చాలామంది అమ్మాయిలు పాఠశాలకు మరియు కళాశాల విద్యకు దూరమై,తమ గ్రామం లో వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. ఇకనైనా జిల్లా సంబంధిత అధికారులు వాంకిడి లో ఉన్నా బాలికల మరియు బిసి బాలుర రెండు వసతి గృహాలను వినియోగం లో తెచ్చే విధంగా లేదా ఆ స్థానం లోనే కొత్త వసతి గృహాలను నిర్మించేల చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పదం లో నడిపిస్తాం

– గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు

సత్తుపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్నివార్డులు నేరుగా పరిశీలించి, సత్తుపల్లి మున్సిపాలిటీని తిరిగి అభివృద్ధి పదంలో నడిపిస్తామని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. గురువారం గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ 8, 9 వ వార్డ్, ఎన్టీఆర్ కాలనీ లో ప్రజలతో మమేకమయ్యారు. ప్రజల వద్దకే ప్రజా పాలన తీసుకొస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఎన్టీఆర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి, అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో కలిసి మార్నింగ్ వాక్ లో సమస్యలు పరిష్కరిస్తున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వ వార్డ్, ఎన్టీఆర్ కాలనీ లో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా ప్రతి ఇంటి ముందుకు వెళ్లి వారి సమస్యలన్నీ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేనే వారి ఇంటికి వచ్చి సమస్యలు



పరిష్కరించడం పట్ల సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ లోని రోడ్లు, డ్రైనేజి, వీధి లైట్స్, పరిశుభ్రత గురించి తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధికారులకు ఆదేశించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క సహకారం తో, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో, అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రోత్బలంతో, సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తప్పకుండా సత్తుపల్లి మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లోసత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ



అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కౌన్సిలర్స్ పద్మ జ్యోతి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, గఫార్, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణ రావు, మలిరెడ్డి మురళి రెడ్డి, మొరిశెట్టి సాంబశివరావు, కమల్ పాషా, ఎన్సీసీ రాష్ట్ర అధ్యక్షులు అలవాలా కరుణాకర్, ఐ శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, కొత్తపల్లి శివ, వెంకటేశ్వర రావు, అజయ్ యనమాల, మానుకోట ప్రసాద్, ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్ పాల్గొన్నారు.

### గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటించిన

-ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలంలో గోదావరి పరివాహక ప్రాంతం, రామాలయం టెంపుల్ వద్ద కరకట్ట, స్లూయిస్, కునవరం రోడ్లో నూతన కరకట్ట పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ పర్యటించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి గోదావరి వరద నీరు ఊర్లోకి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పాలన

-తులం బంగారం తూచ్.

-ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద

గుండాల,తెలంగాణ పత్రిక :



రాష్ట్రప్రజలను అమలు గాని హామీలతో మభ్యపెడుతూ ప్రజా పాలనా అంటూ గొప్పలు చెబుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడమే పనిగా రేవంత్ పాలన సాగుతుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేసిందని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్ని వర్గా లను కాపాడాలని చిత్తశుద్ధి లేదని రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని నేడు మళ్ళీ యూరియా కొరతతో రైతులు నానా తండాలు పడుతున్నారని ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన విద్వాంసమే ప్రస్తుతం పునరావృతం అవుతుందని ఎన్నికల హామీల భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు విద్యా ఉద్యోగం రాజకీయంలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి మోసం చేస్తున్నారని మహిళలకు ప్రతినెల 2500, నూతన పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి తో పాటు తులంబంగారం ఇలా మోసపూరిత హామీలతో అబద్దాలే సిగ్గుపడే విధంగా మాయమాటలతో స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని తెలంగాణ ప్రజలంతా మళ్లీ కెసిఆర్ యే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని త్వరలోజరగబోయే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మద్దుల బాల్ రెడ్డి, గిరి కత్తుల శ్రీనివాస్, తాండ్ర శోభన్ బాబు, జ0పల కొమురయ్య, దుడుక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



సత్తుపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణ పరిధిలోని జవహర్ నగర్, విరాట్ నగర్ కాలనీలలో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా విరాట్ నగర్, జవహర్ నగర్ కాలనీ లలో గల పాత ఎన్టీఆర్ కాలువ ను పూడ్చిన స్థలం ను పరిశీలించి, భూమి లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించాలని అట్టి స్థలంను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్,సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణ రావు, దామోదర్ రెడ్డి, ఖలీల్, సత్తుపల్లి మండలం, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, రేజర్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరోసారి క్రీడల్లో ప్రతిభను చాటుకున్న పొల్లంపల్లి వసంత్ గౌడ్

మునగాల : ఆగస్టు 21 ( తెలంగాణ పత్రిక )



మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి వసంత్ గౌడ్ జాతీయ స్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు ఏలూరులో జరిగిన అండర్ 14 హైదరాబాద్ రీజియన్ నవోదయ విద్యా సమితి క్రికెట్ సెలక్షన్లలో అద్భుతమైన ఆట కనబరిచారు. ఈ క్రికెట్ సెలక్షన్లలో కర్ణాటక కేరళ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీ పడగా పోలంపల్లి వసంత్ గౌడ్ అద్భుతమైన ఆట ప్రదర్శన చేసి 15 రోజుల రీజినల్ క్రికెట్ శివరానికి ఎంపిక అయ్యారు. ఆ క్రీడల్లో మరోసారి తన ప్రతిభను రుజువు చేసుకొని ఆగస్టు నెలలో హర్యానా రాష్ట్రంలో ప్రారంభమయ్యే నవోదయ క్రీడా సమితి జాతీయ క్రికెట్ పోటీలకు 2025 ఎంపిక కావడం గర్వకారణం. ఇట్టి విజయానికి. తన తండ్రి గారైన పోలంపల్లి సురేష్ ప్రోత్సాహం అదేవిధంగా కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్ధిక్ శ్రమ ఎన్ వి ఎస్ నల్గొండ పాఠశాల నుండి అందిన సహకారం ప్రధాన కారణం ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం తరపున. భవిష్యత్తులో పోలంపల్లి వసంత్ గౌడ్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తన ఆటను కనబరిచి గ్రామానికి రాష్ట్రానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాము పోలంపల్లి వసంత్ గౌడ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అభినందించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కొత్తపల్లి చెరువు వేలం పాట

**-98 వేలకు కోటగిరి సతీష్ కుమార్**



కోటగిరి తెలంగాణ పత్రిక 20.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో కొత్తపల్లి ఊర చెరువును జిల్లా మత్స్యశాఖ అధికారి లాయక్ మహీనుద్దీన్ వేలంపాట నిర్వహించారు. చెరువు వేలం పాట కాలపరిమితి పది నెలలు మాత్రమే ఉంటుందన్నారు. డిపాజిట్ చేసిన సొమ్మును వేలం పాట దక్కని వారికి డిపాజిట్ సొమ్మును తిరిగి ఇవ్వబడదని సూచించారు. వేలంపాట దక్కించుకున్న వారు సొమ్మును మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలో జమ చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆదేశించారు. ఈ వేలం పాటలో ఆరుగురు వ్యక్తులు వెయ్యి రూపాయల చొప్పున డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొన్నారు. వేలంపాటలో పాల్గొన్న ఆరుగురు వ్యక్తులలో అత్యధిక వేలం పాట పాడి 98 వేల రూపాయలకు కోటగిరి సతీష్ కుమార్ కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఊర చెరువును దక్కించుకున్నాడు. 98000 రూపాయలను మత్స్యశాఖ కార్యాలయం అర్సపల్లిలో జమ చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న తెలిపారు. ఈ వేలం పాటలో జిల్లా మత్స్యశాఖ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న కారోబారి లింగం సిబ్బంది చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గుండాల,తెలంగాణ పత్రిక:



టిఆర్ఎస్ నాయకులు రైతుబంధు సమితి మాజి కోఆర్డినేటర్ పురుగుల మత్స్యగిరి నానమ్మ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మండల0 లోని తుర్కలశాపురం గ్రామంలో కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, మద్దుల బాల్ రెడ్డి, తాంద్ర శోభన్ బాబు, గిరి కత్తుల శ్రీనివాస్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకి ఆన్లైన్ నమోదు తప్పనిసరి

గంగాధర , ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)



గంగాధర మండల పరిధిలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని గంగాధర ఎస్ఐ వంశీ కృష్ణ సూచించారు. మండపాల వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేసుకోవడం ద్వారా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు కట్టుదిట్టం చేయడానికి సులభం అవుతుందని ఆయన తెలిపారు. మండపాల నిర్వహణకు సంబంధించి రూపొందించిన ఈ పోర్టల్ పూర్తిగా సమాచారం సేకరణ కోసమేనని స్పష్టం చేశారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసులకు ముందస్తు సమాచారం అందజేయాలని సూచించారు. ఇందుకోసం http://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా అప్లికేషన్ నింపి పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమాలలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మరాదని, సందేహాలు ఉన్నవారు నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని లేదా 100 నంబర్‌కు కాల్ చేయవచ్చని ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు.

## రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు కల్లూరి హన్మాండ్లు**

పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 20.



పోతంగల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బిజెపి బిజెపి మండల అధ్యక్షుడు కల్లూరి హనుమన్లు ఆధ్వర్యంలో ఉప తహసిల్దార్ కు, వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా హనుమాన్లు మాట్లాడుతూ.... గత నాలుగైదు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో మండల కేంద్రంలో పలు గ్రామాలలో పంట పొలాల మీదుగా నీటి ప్రభావం అధికంగా ప్రవహించడంతో రైతుల పంట పొలాలు నష్టపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. . వారికి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్ నందు 24 గంటల వైద్య సదుపాయాలను కల్పిస్తూ వైద్యం అందించాలన్నారు. మండల సముదాయ భవనం నిర్మాణం చేపట్టాలన్నారు. మండల కేంద్రంలో పలు గ్రామాలలో వర్షాల వలన పడిపోయిన ఇండ్లను గుర్తించి ఇళ్ల మంజూరు చేస్తూ వారికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహాన్ని అందించాలని అధికారులకు తెలియజేశారు. గ్రామాలలో వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు కాలుష్యం కాకుండా జాగ్రత్తలను పాటిస్తూ పరిశుభ్రమైన నీరును గ్రామ ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కల్లూరి హన్మాండ్లు వెంకాగౌడ్ మక్కన్న శెట్టి సాయిలు శ్రీను విజయ్ కుమార్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేద్దాం

**-బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 21:



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హైద్రాబాద్ ఇందిరాపార్కు లో నిర్వహించిన బీసీల సత్య గ్రహం దీక్ష కు బీసీ లందరూ తరలిరావాలని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు నేటికి మోసం చేస్తూనే ఉన్నాయి ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు బీసీల గురించి గళం విప్పు తున్నప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42% స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల గురించి ఎందుకు చట్టం చేయలేకపోతున్నారని ఆయన అన్నారు.బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయి తప్ప బీసీలకు న్యాయం జరిగే దిశగా ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలు అంటే రాజకీయ పార్టీలకు ఓట్లు వేసే ఓటు బ్యాంకు గానే పార్టీలు బీసీలను చూస్తా ఉన్నాయి జనాభాలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీలకు విద్యా ,ఉద్యోగ ,రాజకీయ రంగాలలో జనాభాకు తగ్గట్టుగా ప్రభుత్వాలు ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని అన్నారు.బీసీలపై కపట ప్రేమ చూపి బిసి లను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు భిన్నంగా ఈనెల 25న బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య ఇందిరాపార్కు లో సత్యాగ్రహ దీక్ష కు పిలుపునివ్వడం జరిగింది.ఈ దీక్ష కు బీసీ లందరం పార్టీలకు అతీతంగా హాజరై బీసీ రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్కరు కలిసి పోరాటం సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, బోయిన ఉపేందర్, శ్రీకాంత్, నరేష్, సతీష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్..**

తెలంగాణ పత్రిక పెద్దపల్లి ఆర్ సి ఆగస్టు 21 అడిచెర్ల రమేష్





భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపోందించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు.ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి.శంకర్,సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు

లక్షెట్టిపేట,ఆగష్టు 21,తెలంగాణ పత్రిక:





లక్సెట్టిపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ రోజు “షీ టీమ్” ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. సమాజంలో మహిళల భద్రత, యువతలో చట్టాల పట్ల అవగాహన, నేర నివారణలో విద్యార్థుల పాత్ర వంటి అనేక అంశాలపై విద్యార్థులకు వివరణాత్మకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. లక్ష్మణరావు గారు అధ్యక్షత వహించారు. అధ్యాపకులు అశోక్ గౌడ్, అరవింద్, శ్రీనివాస్ రావు, బాలాజీ, హేమచందర్, చిన్నయ్య గారు పాల్గొన్నారు. షి టీమ్ మంచిర్యాల ఎస్ ఐ హైమా మాట్లాడుతూ మహిళలపై ఎలాంటి వేధింపులు గమనించినా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత కాదు, ప్రతి పౌరుని బాధ్యత అని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ క్రైమ్‌లపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి సేవ చేసే బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ కె. లక్ష్మణరావు మాట్లాడుతూ “మా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరం. భవిష్యత్తులో వారు మంచి పౌరులుగా, సమాజానికి ఆదర్శప్రాయంగా ఎదగాలి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఈ సదస్సు ద్వారా తమలో కొత్త అవగాహన పెరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**-అడిషనల్ కలెక్టర్ రాంబాబు, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**

సూర్యాపేట : ఆగస్టు 21 ( తెలంగాణ పత్రిక )




కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాంతి సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మండపాలలో షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంచాయతీ అధికారుల,మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని,మండపాల వద్దకు రోడ్డు ఏర్పాటు చేయాలని,చిన్నపిల్లలకి వృద్ధులకి నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని,నిమజ్జనం అయిపోగానే వాహనాలు వెళ్లిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపాలిటీలలో శోభయాత్ర ని నిర్వహించేటప్పుడు చెట్లు అడ్డు తగలకుండా కొమ్మలు తొలగించాలని, రోడ్లపై గుంటలు పుడ్చాలని,స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,భక్తులకు త్రాగునీరు వసతి కల్పించాలని,నిమజ్జనం చేసే ప్రదేశాలకు రూట్ మ్యాప్ తయారు చేయాలని, నిమ్మజనం చేసే ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించేందుకు, బయటికి వెళ్లేందుకు వేరు వేరు రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.డివిజన్ స్థాయిలో మండల స్థాయి లో ఆర్డీఓలు, డిఎస్పీలు తమ సిబ్బందిచే క్షేత్ర స్థాయి పర్యటన చేపించి తర్వాత కార్య చారణరూపొందించుకోవాలని,ఎంపీడీవోలతో,గ్రామపంచ -యతీ అధికారులతో జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు అధికారులకు సూచించాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పీహెచ్ సి సబ్ సెంటర్లు,ఏరియా హాస్పిటల్ లో, అత్యవసర సేవలకు తగినట్లుగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్త్ క్యాప్ నిర్వహించాలని ఆదేశించారు. పెద్దలందరూ యువతకు పలు సూచనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.నిమజ్జనం చేసే ప్రదేశాలలో,మండపాలలో మహిళా భద్రతకే ప్రాధాన్యత ఇస్తామని,నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, నవరాత్రులు పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పండుగను ఆహ్లాదకర వాతావరణం లో జరుపుకునే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ ప్రజలను రక్షించేందుకు పోలీస్ శాఖ ముందుగా ఉంటుందని శాంతి భద్రలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దాన్ని తగినట్లుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. కాబట్టి పోలీస్ స్టేషన్లో గాని మొబైల్ ద్వారా గాని ఆన్లైన్లో ప్రతి మండపాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.నవరాత్రులలో ఎలాంటి సంఘటన జరగకుండా ప్రజల రక్షణ కొరకు కొన్ని నిబంధనలు ఉంటాయని,వాటిని ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రతి మండపము వద్ద సీసీటీవీ ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిదని,నిమజ్జనం రోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సమయంలో నిమజ్జనం చేసుకుంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని సూచించారు. నిమజ్జనం రోజు డ్రైవర్లు ఒక వాహనానికి ఒక్క డ్రైవర్ని ఉంచుకోనేలా అదేవిధంగా మందు తాగకుండా, మొబైల్ ఉపయోగించకుండా,నెమ్మదిగా వాహనం నడిపే విధంగా చూడాలని,ఆరోజు కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ పండగ ఉన్నత్యాన్ని పెంపొందించేలా చూడాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.అంతకు ముందు భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వ హిందూ పరిషత్ సభ్యులైన కృపాకర్ , రుప్మా రావు, రాజేశ్వరరావు, నరసింహారావు,షేక్ ఫరూక్, పాండురంగ చారి,విజయ్ కృష్ణ,రవిచంద్ర మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా శాంతియుతం వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, నిమజ్జనం చేసే సద్దలచెరువు వద్ద ఏర్పాటు చేయాలని,మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ నిర్వహించాలని, ముఖ్యమైన ప్రదేశాల్లో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, లైటింగ్స్ ఏర్పాటు చేయాలని,రోడ్డుపై గుంతలు పూడ్చాలని,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని ఈ సందర్భంగా కోరారు.అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీవోలు, డిఎస్పీలు,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు,భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృపాకర్, రుక్మా రావు,రాజేశ్వరరావు,రమేష్,ఉపేందర్,నరసింహారావు, జయ కృష్ణ, షేక్ ఫరూక్,రవిచంద్ర, ప్రభాకర్, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు,తదితరులు ఈ సమావేశానికి పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నారాయణపూర్ పై మాట్లాడే అర్హత రవిశంకర్‌కు లేదు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్**

**గంగాధర, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక) :**

నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల సంక్షేమంపై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌కు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మండిపడ్డారు. గంగాధర మండలం మధురానగర్ ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ – ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి నిర్వాసితుల సమస్యలను పక్కన పెట్టి, సాగునీటి కోసం అడిగిన రైతులకు నిర్లక్ష్య సమాధానాలు ఇచ్చారని విమర్శించారు. "ఒక్క రూపాయి పరిహారం ఇప్పించని రవిశంకర్ ఇప్పుడు నారాయణపూర్ పేరుతో



రాజకీయాలు చేయడం విచిత్రం" అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏడాది కాలంలోనే రూ.43 కోట్లు మంజూరు చేయించి ప్రాజెక్టు పూర్తి,నిర్వాసితుల పరిహారం కోసం కృషి చేశారని అన్నారు. రైతు సమస్యలు, ప్రజా సంక్షేమంపై పూర్తి అవగాహనతో సత్యం పనిచేస్తున్నారని ప్రశంసించారు. "ఫోటోలకు పోజులు ఇచ్చి పేపర్లో చూసుకుంటూ మురిసిపోయే స్థాయిలోనే మాజీ ఎమ్మెల్యే ఉన్నారు. అందుకే చొప్పదండి ప్రజలు ఆయనకు గట్టి బుద్ధి చెప్పారు" అని మనోహర్ ఎద్దేవా చేశారు. ఇకపై అబద్ధపు ప్రచారం కొనసాగిస్తే కాంగ్రెస్ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బసి బుచ్చన్న, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, బూర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రోమాల రమేష్, సాగి అజయ్ రావు, వేముల అంజి, మంత్రి మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలి

**-కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచకపోతే పోరాటం తప్పదు**

**-సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్**

**ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక ప్రతినిధి) పుల్కల్**

కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయాలని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి జిల్లా కార్యదర్శి జి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈరోజు శివంపేట్ సిబిఎల్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుల క్యాంపెయిన్ లో భాగంగా సిఐటయు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



కార్మికులకు ఉన్న హక్కులు సౌకర్యాలను తొలగిస్తూ మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లతో కార్మికులను కట్టు బానిసలుగామార్చేందుకు చూస్తుందని అన్నారు.. జిల్లాలో సుమారు 1700 పరిశ్రమలు ఉన్నాయని , వాటిలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. నేటికీ అనేక పరిశ్రమల్లో చట్టబద్ధమైన సౌకర్యాలు హక్కులు సరిగా అమలు కావడం లేదని అన్నారు. సిఐటియు యూనియన్ ఉన్న దగ్గర మాత్రమే కనీస వేతనాలు చట్టబద్ధమైన సౌకర్యాలు కాంట్రాక్టు కార్మికులను సంఘటితం చేసి అమలు జరుగుతుందని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు వస్తున్న జీతాలకు ఏమాత్రం సరిపోక కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను పడుతున్నాయని అన్నారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ 26వేల పెంచాలని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలని, చట్ట బద్ధమైన సౌకర్యాలు హక్కులు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కనీస వేతనాలు పెంచుకునేందుకు కార్మికులు సంఘటితంగా పోరాడాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ , విఠల్, మల్లారెడ్డి, నాగభూషణం,మహేష్, శ్రీనివాస్, మైపాల్, లక్ష్మణ్, రమేష్, విష్ణువర్ధన్, నరేష్ సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జన్నారం మండలంలో గణేశ్ ఉత్సవాలపై హిందూ ఉత్సవ సమితి సమావేశం

**మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక ఆగస్టు 21:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో బుధవారం హిందూ ఉత్సవ సమితి సమావేశం జరిగింది. ఉత్సవ సమితి సభ్యులు తమ సందేహాలను, అభ్యర్థనలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఎస్సై గొల్లపల్లి అనూష కోరారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగడం ద్వారా ఉత్సవాలు సజావుగా జరుగుతాయని ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై గొల్లపల్లి అనూష, మాట్లాడుతూ... గణేశ్ మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి



డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. సూచించిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు అత్తే రఘు, ప్రధాన కార్యదర్శి ఒడిపల్లి రాజేష్, గౌరవ అధ్యక్షులు భూమన్న, కార్యదర్శి తుడుం జితేందర్, కోశాధికారి అప్పల జలపతి, సోషల్ మీడియా కన్వీనర్గా గోనె సత్యం, నల్లపు కృష్ణ, పూర్ణాచారి, గోపాల్, కొమురయ్య, బద్రినాయక్, సలహాదారులు రాజన్న, లీగల్ సెల్ పందిరి మనీష్, సందవేని పవన్, రాగుల పూర్ణాచారి, చేపూరి గోపాల్, గుంటూ కొమురయ్య, అజ్మీర బద్రి నాయక్, చెట్పల్లి రాజన్న, పెద్ది ప్రభాకర్, గొల్లపల్లి దేవేందర్, రాగుల రామచంద్రం, కస్తులపూరీ నరేష్, ఎరుకల రమేష్ గౌడ్, గోలి చందు, కందుల రమేష్, చెరుకు ప్రణయ్ కుమార్, శ్రావణ్ సింగ్, కొండగొర్ల శ్రీనివాస్, వేయెగ్యాండ్ల రవి చారి, రాజు నాయక్, దండ వేణి శ్రీధర్, సంధ వేణి మల్లేష్, రంగు రాకేష్, ఎంబడి సత్యం, గాజుల దేవేందర్, కల్లెం రాజు రెడ్డి, పెట్టం మధు, రాజలింగం, సాయి సంజయ్, మధుకర్. తదితరులను పాల్గొన్నారు.

# సమాధానాలు చెప్పలేక తోక ముడుచుకొని పారిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వాంకిడి, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ. కార్యాలయం వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చలకు వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకులు పారిపోయారని భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ అన్నారు. విలేకరుల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కేంద్ర మరియు రాష్ట్ర నిధుల మరియు ఇందిరమ్మ ఇండ్ల అవకతవకల గురించి ఎంపీడీవో కార్యాలయం వద్దకు చర్చలకు రాకుంటే ఎక్కడ పరువు పోతుందో అని భావించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చలకు వచ్చారని, కాని భారతీయ పార్టీ నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం లేక, ఎం.పీ.డీ.ఓ కార్యాలయం లో కాకుండా వేరే స్థలం లో చర్చిద్దామని సమాధానం దాటేసి తోక ముడుచుకొని భయపడి దమ్ము ధైర్యం




లేక పారి పోయారని ఆయన మండి పడ్డారు.

**అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి**

మండలం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మరియు కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, నిరుపేద ప్రజలకు ఒక్కటి కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై మండల అధికారులు మరోసారి సమగ్ర విచారణ చేపట్టి, అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ వాంకిడి శాఖ నుండి డిమాండ్ చేశారు. అర్హులకు మంజూరు చేయలేని పక్షంలో సోమవారం నుండి వాంకిడి ఎం.పి.డి.ఓ కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని అధికారులను వారు హెచ్చరించారు . భారతీయ జనతా పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు చీదర్ల నరేష్, బిజెపి జిల్లా నాయకులు వనపర్తి సదాశివ్, మండల కార్యదర్శి ఏకబిల్వం నరేందర్ , బీ.జే.వై.ఎం వాంకిడి మండల అధ్యక్షులు మండోకర్ వికాస్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్ కుమార్, సోషల్ మీడియా మండల కన్వీనర్ పైశెట్టి వేణు, యువ మోర్చ నాయకులు తిరుపతి ,చింటూ, కార్తీక్ మరియు గణేష్ ఉన్నారు.

# సిపిఐ రాష్ట్ర 4 వ మహాసభ లో పాల్గొన్న

**-జిల్లా మహిళా సమైక్య నాయకురాలు. కరిసే రత్నకుమారి వారి మిత్రబృందం**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ. రెండవ రోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ ఒక్క మహాసభలో కొత్తగూడెం శాసన శాసనసభ్యులు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. కోనమనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశంలోనే ప్రశ్నిస్తే తత్వం లేనట్టేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ యొక్క కార్యక్రమంలో. డి రాజా. నారాయణ. చాడ వెంకటరెడ్డి. మాదాల రవి. ఎస్.కె సాబీర్ పాషా. ఇతర జిల్లాల ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రజాప్రతినిధులు మహిళా సమేత ప్రతినిధులు పాల్గొని విజయం చేయడం జరిగింది. అమరవీర స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది.





# సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**గంగాధర, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక) :**



రాష్ట్రంలోని తాజా మాజీ సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, గ్రామపంచాయతీల ఖాతాల్లో నిధులు జమ చేయాలని సర్పంచుల జేఏసీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జోగు సాగర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో సర్పంచులు అప్పులపాలై తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని, పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఏడాదిన్నర గడిచినా నిధులు విడుదల కాలేదని ఆయన విమర్శించారు. ఈనెల 24న చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పర్యటిస్తున్న సందర్భంగా, ఆమెను కలిసి తమ బాధలు వినిపించే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేలు, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. "ఆమెను కలిసే అవకాశాన్ని నిరాకరించి ముందస్తు అరెస్టులు చేస్తే, సర్పంచుల జేఏసీ పోరాటాన్ని ఉధృతం చేసి పర్యటిస్తున్న నేతలను అడ్డుకుంతున్నారు" అని సాగర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర నాయకులు మెచినేని నవీన్ రావు, వేముల దామోదర్, శ్రీమల్ల మెగారాజ్, ఎండి నజీర్ హుస్సేన్, జిల్లా నాయకులు మడ్లపెల్లి గంగాధర్, రామిడి సురేందర్, సాగి మహిపాల్ రావు, పంజాల అంజన్న, వడ్లూరి ఆదిమల్లు, ముక్కెర మల్లేశం, బోల్లాడి శ్రీనివాస్ రెడ్డి, పొట్టాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా చింత సృజన్ కుమార్

**దేవరుప్పుల, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):**



దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత సృజన్ కుమార్ భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చింత సృజన్ కుమార్ మాట్లాడుతూ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా లోని పలు మండలాల నాయకులను, కార్యకర్తల సహకారంతో పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషిచేస్తానన్నారు. నా పై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి వచ్చేందుకు కృషి చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డికి రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాట్లు వేసి రోజులు గడుస్తున్న యూరియా లేకా వరి పైర్లు అవస్థలు

**-యూరియా కొరత లేకుండా చూడాలి- సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక,వేములపల్లి ఆగస్టు 21:**



మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వల్ల, రైతులకుసరైన సలహాలు ఇవ్వకపోవడం వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జలాశయాలలో సమృద్ధిగా నీరు ఉండడంతో ఆయకట్టు కింద పూర్తిగా సాగులోకి వచ్చింది అన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాటు వేసిన పైర్లు నెలరోజులు దాటుతున్నప్పటికీ యూరియా వేయక పోవడం వల్ల వరి పైర్లు దెబ్బతింటున్నాయన్నారు. రోజుల తరబడి ప్రాథమిక సహకార సంఘాల వద్ద పడికాపులు కాయాల్సి వస్తుందన్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో సాగు విస్తీర్ణం బట్టి యుద్ధ ప్రాతిపదికన మండలంలోని అన్ని సహకార సంఘాలకు, ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేమిడాల బిక్షం, వల్లమల్ల ఎల్లయ్య, బ్రహ్మాచారి, బొమ్మగాని సీనయ్య, పాలకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ

**దేవరుప్పుల, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):**



మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పోకల రవీందర్ ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. చదువుతోపాటు సంస్కారం, నైతిక విలువలు, పెద్దలపట్ల గౌరవభావం కలిగి ఉండి, ఉన్నత పౌరులుగా ఎదగడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య గ్రామ కారోబార్ వారాల సోమరాజు, ఉపాధ్యాయులు చైతన్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## తంగళ్ళపల్లి లో నూతన మదీన మజీద్ ప్రారంభం

తంగళ్ళపల్లి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)





తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున నూతనంగా మదీనా మజీద్ ప్రారంభించారు.ఈ మసీదు యొక్క దాత పతే అలీ ఇరానీ(హైదరాబాద్)దాదాపు 35 లక్షలతో నిర్మించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పతే ఆలీ ఇరానీకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరాల నరసింహం గౌడ్, గజభీంకర్ రాజన్న,పడిగల రాజు, పెద్దూరి తిరుపతి,మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఖాసిం,ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్,హైదర్ బాబా గౌసోద్దిన్, సలీం, ముస్తఫా,సిరిసిల్ల అధ్యక్షులు సమీ ఇమామ్,అనీఫ్,ఖాలీద్, మౌలానా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కౌర గ్రామం లోని మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి 20లక్షల మంజూరు

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు ఘనంగా సన్మానం దేవాలయ కమిటీ సభ్యులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 21 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని కౌర గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి మొత్తం 40 లక్షల రూపాయలు మంజూరు కాగా మొదటి పేస్ కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి 20 లక్షల రూపాయలు విడుదల అయినందుకు గాను ఆలయ కమిటీ సభ్యులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ లను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే జిల్లా ఇంచార్జి మంత్రి,దేవాదాయ శాఖ మంత్రి, నియోజకవర్గం ఇంచార్జి ఆధ్వర్యంలో ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## దాతల సహకారంతో ఆర్థిక సహాయం

మంగపేట ఆగస్టు,21(తెలంగాణ పత్రిక)



నరసింహసాగర్ కు చెందిన గుండ్ల లక్ష్మీ అనారోగ్యంతో చనిపోయారు చావు ఖర్చులు కూడ పెట్టుకోలేని పరిస్థితి అటువంటి కటిక నిరుపేద కుటుంబం వీరిది వీరి పరిస్థితి ఊరి వారి సహాయం తో తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు దాతల సహకారంతో 15000 వేల రూపాయలు ఈరోజు 9 వరోజు సందర్భంగా వారి కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఇలాంటి వారికి అండగా ఉండాలని ఈ కారిక్రమానికి సహకరించిన దాతలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ దాతలసహాకారం మరువలేనిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి ,హరిక్రిష్ణ ,కోడెం శ్రీకాంత్ ,గూడూరు వెంకన్న ,గుమ్మడి సారయ్య,కార్యవర్గ సభ్యులు తాటి చంటి,వట్టం శ్రీను పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంఎల్ఏ సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 21

సమీక్ష సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ,ముఖ్యమంత్రి జగిత్యాల పట్టణానికి మంజూరు చేసిన 50 కోట్లు, జగిత్యాల లో విలీనం చేసిన ప్రాంతాలకు కేటాయించిన 20 కోట్ల ప్రతిపాదనలపై చర్చించి సూచనలు చేశారు.జగిత్యాల పట్టణంలో ముఖ్యమైన డ్రైనేజీలు గంజ్ నాలా, ధర్మపురి రోడ్డు, అన్నపూర్ణ చౌరస్తా నుండి సుమంగళి గార్డెన్స్,చింతకుంట డ్రైనేజీల నిర్మాణం.పట్టణంలో గల పార్క్ లు అయిన టిఆర్ నగర్ ,హౌసింగ్ బోర్డు ,చింతకుంట ,నూకపల్లి పార్కులలో క్రీడా స్థలాల ఏర్పాటు, స్థలాన్ని బట్టి ఓపెన్ జిమ్ లు,వాలీబాల్ బాస్కెట్ బాల్, టెన్నికాయిట్, కోర్టు ల ఏర్పాటు.ఎక్కడైతే ప్రజలు చాలా సంవత్సరాలు గా ఉంటున్నారో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అయిన రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ కు ప్రాధాన్యం ఇవ్వాలి.ప్రజలకు అత్యవసరమైన పనుల ఎంపిక పై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులు,ప్రతి పైసా సక్రమ వినియోగానికి అధికారులు కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్,డిఇ లు వరుణ్,ఆనంద్,ఎఇ లు శరన్ అనిల,తదితరులు పాల్గొన్నారు.

# చందాపూర్ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

-రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన
-సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి . ప్రవీణ్ కుమార్

సదాశివపేట,ఆగస్టు 21, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట మండలం చందాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారడం వలన వాహనాలు పోవడానికి ఇబ్బందిగా ఉన్నాయని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చందాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుపై నిరసన నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చందాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది అన్నారు వాహనాలు అసలు పోవడానికి రావడం లేదు గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల ఇంకా రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైంది అన్నారు . చాలా రోజుల నుంచి రోడ్డు బాగు చేయాలని అనేక సార్లు అడిగినా అధికార యంత్రాంగం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఈ చందాపూర్ గ్రామం గుండ మునిపల్లి మండలానికి కూడా అనేక గ్రామాలకు ఈ రోడ్డుపైనే వెళుతున్నారు తక్షణమే ప్రభుత్వం తాత్కాలికంగా ప్రజల సౌకర్యార్థం కోసం వెంటనే మరమ్మతులు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు శాశ్వత పరిష్కారం కోసం బీటీ రోడ్డు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ నర్సింలు,మల్లేశం శ్రీనివాస్ మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 21 ఆగస్టు ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, ఈ రోజు రాత్రి 10:05 నిమిషాలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు. ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో



నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు: సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం - 08743-232444 వరదల కంట్రోల్ రూమ్ - 7981219425 జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ - 08744-241950 ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం - 7995268352 %ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

# పట్నం నుంచి పల్లెలకు చేరిన మార్వాడి గో బ్యాక్ అంశం

కామారెడ్డి, ఆగస్ట్ 21 ( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి : హైదరాబాదులో మొదలైన మార్వాడి గో బ్యాక్ అంశం చాప కింద నీరుల జిల్లాలకు వ్యాపిస్తుంది మార్వాడి గో బ్యాక్ ఉద్యమం పేరుతో ఆగస్టు 22 తారీకు బందుకు పిలుపునిచ్చారు. తెలంగాణ పత్రిక నిర్వహించినటువంటి సర్వేలో మార్వాడి గో బ్యాక్ అనే నినాదం భిన్న వాదనాలతో ముందుకు వెళ్తుంది. మార్వాడీలు మనోళ్ల కారంటూ గత కొద్ది రోజులుగా తెలంగాణలో మార్వాడి గో బ్యాక్ నినాదాలు వింటున్నాము. అసలు ఈ నినాదం ఎక్కడి నుంచి వచ్చింది దీని సృష్టికర్త ఎవరు దీన్ని ముందుకు తీసుకెళుతున్న సంస్థలు ఏవి? నిజంగా మార్వాడీల ద్వారా తెలంగాణ అంతగా నష్టపోతుందా దీని వెనుక కుట్ర ఏమైనా దాగి ఉందా తెలియాల్సి ఉంది. సమాజంలో ఒక వ్యాపార వర్గం ఉంటుంది అది ఆ సమాజానికి ఆయువుపట్టు లాంటిది ఈ వ్యాపార వర్గం ఎవరి చేతిలో ఉన్న దాన్ని ఆక్రమించుకుంటే వారికి ఆర్థిక శక్తి లభిస్తుంది . దానితో పాటు రాజకీయాలను ప్రభావితం చేయడం జరుగుతుంది అనేది ఒక ఆలోచన. ప్రస్తుతం తెలంగాణలో సమాజంలో ఎన్నో ఏళ్లుగా చాలా మార్పులు వస్తున్నాయి కులం మతం వర్గంతో సంబంధం లేకుండా వ్యక్తుల సామర్థ్యాల ప్రకారం వ్యాపారాలు చేస్తున్నారు ముఖ్యంగా వ్యాపారాలు వేరే రాష్ట్రాల వారు లేదా మన ప్రాంతంలో ఉన్న స్థానికులు చేస్తున్నారు. భారతదేశాన్ని ఉత్తర దక్షిణ భాగాలుగా విభజించాలని విదేశీ శక్తులు కుటిల ఆలోచనలు పన్నుతూనే ఉన్నాయి అందుకే ఉత్తర భారతీయులు దక్షిణభారతంపై దోపిడీ చేస్తున్నారు అనే నినాదాలు మనం వింటూనే ఉంటాం. ప్రధానంగా తమిళనాడు కేంద్రంగా ఉన్న వీసీకే పార్టీ నేత తిరుమవలవన్ వీసీకే పార్టీ ఆధ్వర్యంలో మార్వాడి గోబ్యాక్ అనే నినాదాన్ని ముందుకు




తెస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఎన్నో కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వచ్చాయి అన్ని చిన్నచితక దుకాణాలను ముగించాయి మరి ఆ మాల్స్ ని ప్రశ్నించేవారు లేరా ఇక్కడ వ్యాపారం చేస్తున్న విదేశీ సంస్థలను ఎందుకు ప్రశ్నించడం లేదు. మార్వాడి గో బ్యాక్ ఉద్యమ సానుభూతిపరులు మార్వాడీలు స్థానికులకు ఉపాధి ఇవ్వడం లేదని రాజకీయ పెత్తనం చేస్తున్నారని వారి వర్గానికి ఒక రేటు బయట వారికి మరో రేటుకి అమ్ముతున్నారని జీఎస్టీ కట్టడం లేదని పలు రకాల ఆరోపణలు చేస్తున్నారు. నిశితంగా పరిశీలించి చూస్తే మార్వాడి గో బ్యాక్ అని మార్వాడీలను వెనక్కి వెళ్ళండి అనే దాని మీద నినాదం కాదు కానీ వారి వ్యాపార కోణం పైన పలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి దానికి అమ్మకం దారులు ఇచ్చే రేటు కంటే తక్కువ రేటుకు ఇస్తూ స్థానికంగా ఉన్నటువంటి అమ్మకందారులకు ఇబ్బందులు కలగ చేస్తున్నారు అని ముఖ్య అభియోగం. అన్ని వ్యాపార సంస్థలు కూడా కచ్చితంగా ప్రభుత్వ నిర్దేశ ఆదేశకంగానే పనిచేస్తాయి నాసిరకం వస్తువులు అమ్మిన జీఎస్టీ కట్టకుండా ఎగ్గొట్టిన ప్రభుత్వం పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. భారతదేశ%శీ% ఒక వ్యక్తికి భారతదేశంలో ఎక్కడైనా బ్రతకడానికి అలాగే ఎక్కడైనా వ్యాపారం చేసుకోవడానికి పలు రకాల హక్కులను ఇచ్చింది ఆ హక్కులను కాలరాసే అధికారం ఎవరికి కూడా లేదు కానీ ప్రభుత్వ నిబంధనలకు లోబడి న్యాయంగా నీతిగా వ్యాపారం చేసుకోవడం చట్టబద్ధమే. బాంబే చెన్నై హైదరాబాద్ లాంటి మెట్రో నగరాల్లో ఎక్కడెక్కడినుండో వచ్చి వ్యాపారాలు చేస్తూ తరతరాలుగా స్థిరపడిన కోట్లాదిమంది దేశమంతా కనిపిస్తారు పుణ్యక్షేత్రాలలో గ్రామాల్లో జరిగే జాతర్లలోనూ కొద్దిరోజులు పక్క జిల్లాలు రాష్ట్రాల నుంచి వచ్చి చిన్న వ్యాపారాలు ఎందరో చేసుకుంటారు వీరిలో మన తెలంగాణ వ్యాపారులు కూడా ఉన్నారా స్థానికులకే అన్ని దక్కాలంటే మనకి కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లే హక్కు ఉండదని అర్థం చేసుకోవాలి. మార్వాడీలు జీఎస్టీ కట్టడం లేదని నాసిరకం వస్తువులు అమ్ముతున్నారని ఆరోపణలు ఉన్నాయి మరి కేవలం మార్వాడి వ్యాపారాలు మాత్రమే జీఎస్టీ ఎగ వేస్తున్నారా ఐటీ దాడులు కేవలం మార్వాడీల పైనే జరుగుతున్నాయా ఈరోజు భారత ఐటీ శాఖ చాలా కట్టుదిట్టంగా వ్యవహరిస్తుంది ఒక్క మార్వాడీలే కాదు దేశంలో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరి పైన చివరికి బజ్జీలు అమ్ముకుంటూ కోట్లు కూడా పెట్టి పన్నులు ఎగవేస్తున్న వీధి వ్యాపారుల పైన కూడా చాలా నిగా పెట్టింది. ఎవరైనా ఇలా జీఎస్టీ ఎగవేస్తున్నారని అనుమానం వస్తే నేరుగా ఐటీ శాఖ ఫిర్యాదు చేసి ఎవరిపైనా చట్టబద్ధంగా చర్య తీసుకోవచ్చు. భిన్న వాదనలతో ముందుకు వెళుతున్న మార్వాడి గో బ్యాక్ ఉద్యమం ఎంత వరకు వెళ్తుందో ఏక్కడ ఆగుతుందో వేచి చూడాలి. చిలికి చిలికి గాలి వాన కాకముందే దీనికి సరైన పరిష్కారాలు వెతకాల్సిన అవసరం ఎంతైనా ఉంది స్థానికంగా స్థానికులు నష్టపోకుండా వ్యాపారం చేసుకునే హక్కు ఎవరికైనా ఉంటుంది కానీ స్థానికులకు ఇబ్బంది కలిగించేలా వారి హక్కుల్ని కాలరాసేలా ఉంటే అది కచ్చితంగా శిక్షార్హమే అవుతుంది.

# హరిత నిధి ఎవెన్యూ ప్లాంటేషన్ ప్రోగ్రాం

-చెట్లు నాటిన నాయకులు గాజుల పోతన్న, బత్తుల రమేష్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 21:-

అదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని రాష్ట్ర, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ హరిత తెలంగాణ లక్ష్యంగా ఏర్పాటుచేసిన హరిత నిధి ఎవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా జీడిపల్లి టు టివి టి పరిధిలో చెట్లు నాటే కార్యక్రమం లో భాగంగా నేడు టివి టి శివారులో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా పోతన్న రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చెట్లు నాటడం తో పాటు వాటి రక్షణకై గ్రీన్ మ్యాట్ మరియు జీవామృతం, మరియు



గుళికలు మొక్కకు అందిస్తూ మొక్క ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నారని అదేవిధంగా పచ్చదనంతోనే ప్రగతి అని నేడు ఉన్న పరిస్థితులలో స్వచ్ఛమైన గాలి కావాలంటే ప్రతి ఇంట్లో చెట్లు నాటాలని, అదేవిధంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు నాటిన చెట్లను రక్షించి హరితహారాన్ని పెంపొందించాలని ఎంతో కష్టపడి చెట్ల పెంపుకై కృషి చేస్తున్న అధికారులు, ఎఫ్ ఆర్ వో, ప్రణయ్ కి, ఎఫ్ ఎస్ ఓ జీడిపల్లి ఎండి ముంతాజ్ కి, ఎఫ్ బి ఓ రాధే శ్యామ్ కి, ఎనిమల్ ట్రాకర్ శ్రీధర్, శంభు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో బద్దం శ్రీను, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మల్లారెడ్డిపల్లిలో శుక్రవార అన్నదానానికి వంట పాత్రల బహుకరణ

వీణవంక ప్రతినిధి,ఆగస్టు 21( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం గత 26 వారాలుగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. దీనికి కావలసిన వంట పాత్రలను కీర్తిశేషులు నూనె వీరయ్య- ఓదమ్మ దంపతుల జ్ఞాపకార్థం,వారి కుటుంబ సభ్యులు కుమారుడు కోడలు నూనె సతీష్ - పద్మ, మనుమరాలు,మనుమడు సౌమ్య ,రాజు ,గ్రామం :కన్నాపూర్, మండలం: శంకరపట్నం, జిల్లా: కరీంనగర్ వారి నివాసం హైదరాబాద్



వాస్తవ్యులు6000/-ఆరువేల రూపాయల విలువగల వంట పాత్రలు బహుకరణ చేశారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న మాట్లాడుతూ మేము చేస్తున్న కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు మాకు వెంట ఉంటూ ఆర్థిక సహకారం అందిస్తున్న దాతలం దరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరినీ పెద్దమ్మతల్లి ఎల్లవేళలా కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ సభ్యులు రాయణవేణి అంజి,రాయణవేణి సాగర్,అర్సం సాయి,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మాజీ వార్డ్ మెంబర్ స్వరూప-చంద్రయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు రాయణవేణి మదునయ్య, డైరెక్టర్ రాయణవేణి కనుకయ్యలు పాల్గొన్నారు.

# దేవరుప్పుల-కోలుకొండలో ఎరువుల షాపుల తనిఖీ

-మండలంలో యూరియాకి కొరత లేదు

-మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య



దేవరుప్పుల ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రం తోపాటు గోలుకొండలోని ఫర్టిలైజర్ షాపులను గురువారం మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల షాపుల్లోని రిజిస్టర్ల తనిఖీ తో పాటు స్టాక్ నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని ఎరువుల షాపులలో యూరియా 62.64 టన్నులు నిల్వలు ఉన్నాయన్నారు. కోలుకొండ, , దేవరుప్పుల లోని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా కావలసిన రైతులు వెళ్లి తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా దేవరుప్పుల, కోలుకొండలోని డీలర్ షాపులకి కూడా యూరియా త్వరలోనే వస్తుందన్నారు. మండలంలో రైతులకి కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని మండలంలో యూరియా ఎక్కడ కూడా కొరత లేదు. అంతేకాకుండా గ్రామాల్లోని అన్ని డీలర్ షాపులలో నానో యూరియా కూడా అందుబాటులో ఉందన్నారు. ప్రస్తుతం యూరియా లిక్విడ్ రూపంలో (నానో) ఎకరానికి 1 లీటరు.2 సార్లు స్ప్రే చేస్తే ఒక బస్తా యూరియా వేసిన దానితో సమానం అవుతుందని రైతులు విషయాన్ని గమనించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సుధ గాని సాగర్ పాల్గొన్నారు.

# రాజీలేని నాణ్యత రామ రాజ్ కాటన్ షోరూం మన మిర్యాలగూడలో

-భారతీయ సంస్కృతిక సాంప్రదాయక ప్రతీక రామ రాజ్ కాటన్

-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 21:

దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచి ఇతర దేశాలకు ఉత్పత్తుల ఎగుమతి చేస్తున్నదుస్తుల రామ్ రాజ్ కాటన్ షోరూం ను మిర్యాలగూడ పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గురువారం నాడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి ముఖ్యఅతిథిలుగా పాల్గొని షోరూమ్ లో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగరాలలో ధోతీల అమ్మకాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక కంపెనీ రాంరాజ్ కాటన్ మన మిర్యాలగూడ ప్రజలకు అందుబాటులో షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు...రాజేష్ మాట్లాడుతూ...తెల్లటి దుస్తుల అమ్మకాలలో రామరాజ్ కాటన్ కంపెనీ మంచి పురోగతి సాధించింది. 43 సంవత్సరాల నుండి భారతీయ సంప్రదాయం సంస్కృతిని కాపాడుకోవడానికి ఆసక్తిగా ఉన్న ఈ కంపెనీ, అన్ని ముఖ్యమైన కేంద్రాలలో తన షోరూమ్లను ప్రారంభించింది. ఇంకా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయుల కోసం, ఇది www.ramrajcotton.in లో ఆన్లైన్ అమ్మకాలను ప్రారంభించింది అన్నారు.రామరాజ్ కాటన్ వ్యవస్థాపకుడు %c% ఛైర్మన్ శ్రీ కె.ఆర్. నాగరాజన్ స్థాపించిన 1982 నుండి నేటి వరకు అనేక కుటుంబాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధి కల్పిస్తూ ప్రజలకు నాణ్యమైన ధోతీలు, చొక్కాలు, బనియన్లతోపాటు మహిళలకు చిన్నారులకు పట్టు వస్త్రాలు డ్రస్సులు అనేక రకాల మోడల్స్ మారుతున్న జీవనశైలికి అనుగుణంగా నగరాలలోనే కాకుండా మిర్యాలగూడ ప్రజలకు అందుబాటులో షోరూం ప్రారంభించడం జరిగిందని ప్రజలందరూ



సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జర్నలిస్ట్ సత్యనారాయణ మాతృమూర్తి ఆకాల మరణం బాధాకరం

-సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్



కోదాడ : ఆగస్టు 21 ( తెలంగాణ పత్రిక )

అనంతగిరి మండలం జర్నలిస్ట్ బుర్ర సత్యనారాయణ మాతృమూర్తి అనసూయమ్మ గుండెపోటుతో బుధవారం రాత్రి ఆకాల మరణం చెందడం బాధాకరమని సూర్యాపేట మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో గురువారం అనసూయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపరవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జర్నలిస్టులు కొలిచలం నరేష్, బాలెబోయిన గోపి, గుడిమెట్ల రామకృష్ణ, భానోత్ రవిచంద్ర ఉన్నారు.

# యూరియా పై చిల్లర రాజకీయాలు మానుకో కేటీఆర్

-ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

-ముస్తాబాద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్ ఆగస్టు 21(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రంలో ముస్తాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు యూరియా గురించి అడగడంతో వారికి సమాధానం చెప్పి అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు.కేటీఆర్ యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రాష్ట్రానికి పంపిస్తారని నీకు తెలియదా?తెలంగాణలో ఉన్న ప్రతి రైతాంగానికి తెలుసు యూరియా కొరత బిజెపి వల్లే ఉంది అని ఇంగిత జ్ఞానం లేకుండా ప్రభుత్వంపై అబాండాలు వేస్తూ పబ్బం గడుపుకు%శీ%టున్నావా అన్నారు.ఢిల్లీలో చీకటి ఒప్పందాలకు అర్ధరాత్రిలు బిజెపి నేతల చుట్టూ తిరగడం తెలుసు కానీ బిజెపి





నేతలను యూరియా గురించి ప్రశ్నించే అడిగే దమ్ము లేదా?ఈ ఖరీఫ్ సీజన్ కు తెలంగాణ కు 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమంటే ఈ ఆగస్టు వరకు మనకు 8.30 లక్షల మెట్రిక్ టన్నులు రావాలి కానీ ఇప్పటికీ మన తెలంగాణకు వచ్చింది కేవలం 5.42 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇప్పటికే లోటు 2.88 లక్షల కోట్ల లోటు ఉన్నది ఈ లెక్కలన్నీ తెలియకుండా బిజెపి అధ్యక్షుడు ఇష్టారీతిన మాట్లాడడం సబబు కాదు అన్నారు.తెలంగాణ రైతాంగం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఇదివరకే లెటర్లు రాశారు అని,మన ప్రాంత ఎంపీలు కూడా పార్లమెంటు ప్రాంగణంలో నిరసన తెలియజేశారని,జేపీ నడ్డా పై ఒత్తిడి తెచ్చారన్నారు.అందుకే నిన్నటికి నిన్న 50 వేల మెట్రిక్ టన్నులు అందించారని, ఇంకా రావాల్సిన వాట గురించి తప్పకుండా పోరాడుతామని రైతులు అధైర్య పడవద్దు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ తలారి రాణి- నర్సింలు,మాజీ ఎంపీటీసీలు,జిల్లా నాయకులు,మండల నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు,మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ సహకారంతో వీల్ చైర్ అందజేత



నార్సింగి ఆగస్టు 21 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల సిద్ధిరాములు రెండు కాళ్లు కోల్పోయిన విషయం తెలుసుకున్న సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ శివ గురువారం సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన ఇక్షణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేఘన నందురి,రాజశేఖర్ రెడ్డి వారి సహకారంతో సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా డి.శివ, సభ్యులు శ్రీకాంత్ వీల్ చైర్ అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు కాళ్లు పోగొట్టుకొన్న విషయం మీడియా మిత్రుల ద్వారా తెలుసుకొని వీల్ చైర్ అందించడం జరిగిందని ఎవరైనా చిన్నపిల్లలకు ఆర్థ ఆపరేషన్ కానీ,కాళ్లు కోల్పోయి వీల్ చైర్ అవసరం ఉన్నవారు కానీ ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వారికి తగిన సహాయం అందజేస్తామని అలాగే సిద్ధిరాములుకి కూడా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ చంద్రంగౌడ్,జర్నలిస్ట్ అరుణ్ యాదవ్,మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణ గౌడ్,నవీన్ కుమార్,బిక్షపతి,శంకర్, ప్రశాంత్ నరేష్,చెప్యాల మల్లేశం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేయడం పై కేంద్ర ప్రభుత్వం వివక్ష

-రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం ప్రతి విషయంలోనూ వివక్ష చూపుతోంది.

హుజురాబాద్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రానికి యూరియా మంజూరు చేపియడంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా మంజూరుకు కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయి మూడు నెలలు అవుతున్న తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాల్సిన 90 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సింది పోయి 40 వేల మెట్రిక్ టన్నుల కేటాయించి మిగతా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వకుండా తెలంగాణలో ఉన్న రైతు సోదరులను ఇబ్బంది పెట్టడమేనని కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ స్టార్ట్ కాకముందే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని మెట్రిక్ టన్నుల ఎరువులు మరియు యూరియా కావాలని కేంద్ర ప్రభుత్వానికి



నివేదికించినప్పటికీ కావాలనే తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం తగదని తెలంగాణ రాష్ట్రం నుండి భారతీయ జనతా పార్టీకి సంబంధించిన 8 మంది పార్లమెంట్ సభ్యులు ఉంటే దాంట్లో ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మిగతా ఆరుగురు పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రైతాంగం ఇంత ఇబ్బంది పడుతున్న యూరియా కోసం పార్లమెంట్ సమావేశాలలో కానీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రసాయన మరియు ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా మాట్లాడి తెలంగాణ రాష్ట్రానికి ఖరీఫ్ సీజనుకు సరిపడే యూరియా సరఫరా చేర్చడంలో విఫలమయ్యారు. గతంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వర్ రావు భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రసాయన మరియు ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ప్రత్యేక సమావేశమై తెలంగాణ రాష్ట్రానికి సరిపడే ఎరువులను సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ కాడ నుండి తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం ప్రతి విషయంలోనూ వివక్ష చూపుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనతో ఈనెల 12వ తేదీన రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ తో కలిసి ఢిల్లీలో కేంద్ర రసాయన మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ సింగ్ పటేల్ కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు నిరంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సోదరులు పడుతున్న ఇబ్బందిపై పార్లమెంట్ పార్లమెంట్ సమావేశాలలో యూరియా కొరత పై మాట్లాడుతూ అదేవిధంగా కేంద్ర మంత్రులను కలిసి తమ తెలంగాణ రాష్ట్రానికి యూరియా లేక రైతాంగం ఇబ్బంది పడుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి 50వేల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 50వేల మెట్రిక్ టన్నుల యూరియాను మంజూరు కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులకు ఈ సందర్భంగా అంబాల రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ ఇలాగే ఎరువుల సరఫరా విషయంలోనే కానీ నిధుల విషయంలోనే కానీ వివక్ష కొనసాగితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## సత్తుపల్లి లోని పీవీ నరసింహారావు కాలనీ నందు వాకింగ్ ట్రాక్ మరియు సిమ్మింగ్ ఫుల్ నిర్మించాలి

-ఏరియా జిఎం కు వినతిపత్రం అందజేసిన. ఐ ఎన్ టి యు సి. ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ, రజాక్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు కి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీ నందు వాకింగ్ ట్రాక్ మరియు స్విమ్మింగ్ పూల్ లను కట్టించాలని,ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మెమొరాండం అందజేయడం జరిగింది అందుకు కొత్తగూడెం ఏరియా జిఎం గారు సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారని తెలియజేశారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాగాల నవీన్ రెడ్డి నియామకం

దేవరుప్పుల, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలంలోని పెద్దమదూరు గ్రామానికి చెందిన భాగాల నవీన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భాగాల నవీన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు పదవి అప్పగించినందుకు జిల్లా లోని పలు మండలాల నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీ ఎదుగుదలకు కృషిచేస్తానన్నారు. నా పై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి వచ్చేందుకు కృషి చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, కే వి ఎల్ ఎన్ రెడ్డికి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహనం ఢీ వ్యక్తి మృతి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 21:



గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి. వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున ఉదయం 3 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి (35 )తెలుపు రంగు అంగి, నలుపు రంగు ప్యాంటు ధరించి కొత్తగూడెం జంక్షన్ దగ్గర స్టేట్ హైవే- 02 పైన రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం టక్కరి ఇవ్వగా, అతని ఎడమకాలకు బలమైన గాయమై విరిగిపోయినది, అతనిని 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యన చనిపోయాడు.ఇట్టి వ్యక్తి ఆచూకీ గాని, గుర్తుపట్టిన వారు గాని ఎవరైనా ఉన్నట్లయితే ఫోన్ నెంబర్లు 8712670189, 87126 70151 లకు సమాచారం అందించాలని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..



సంగారెడ్డి లోని రాజంపేట నుంచి హాస్టల్ గడ్డ వరకు రోడ్డును అద్భుతంగా మార్చాలని, జగ్గారెడ్డి సీసీ రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గురువారం రోడ్డు వెంబడి తిరిగి చూసి తెలిపారు. ఇందుకు సంబంధించిన అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన ఆయన జనరల్ నిధుల నుంచి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు పనులు వెంటనే ప్రారంభించాలని ప్రజలు కూడా ఆ యొక్క రోడ్డును తొందరగా చేపట్టాలని చూస్తున్నారని ఆయన తెలిపారు. రాజంపేట నుండి హాస్టల్ గడ్డ వరకు ఉన్నటువంటి రోడ్డును సీసీ రోడ్డుగా వేసి తొందరగా అందుబాటులోకి తేవాలని సంగారెడ్డి లో ఉన్నటువంటి ఈ యొక్క రోడ్డు అన్ని విధాలుగా అందుబాటులోకి వస్తుందని అక్కడ అంగడిపేట మరి ఇక్కడ హాస్టల్ గడ్డకు అందుబాటులో సంగారెడ్డి వరకు ఉంటుందని తెలిపారు. ఈ యొక్క పనులను వెంటనే ప్రారంభించాలని జగ్గరెడ్డి ఆదేశించారు.

## మొరం మాఫియా కు కేరాఫ్ అడ్రస్ తురకల మద్దికుంట అక్రమ మొరం తరలింపు రెండు జెసిబిలు సీజ్

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 21( తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలోని ఏనా బోర్ల గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న పక్క సమాచారం అందుకున్న మైనింగ్ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకోగానే మొరం తరలించే వ్యక్తులు జెసిబిలను వదిలేసి పరారయ్యారు తర్వాత ఎవరి ఆ జెసిబి లు అని అధికారులు ఆరా తీశాక గత్యంతరం లేక అక్కడకు వచ్చిన ఓనర్లు జెసిబి లో డీజిల్ లేదు అంటూ అధికారులకు జెసిబి ఓనర్లు రెండు గంటలసేపు చుక్కలు చూపించారు నానా తంటాలు పడి అధికారులు చివరికి రెండు జెసిబిలను సీజ్ చేసి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. మొరం మాఫియా కు అడ్డుకట్ట వేయాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి ఆర్ఐ వెంకటగిరి పాల్గొన్నారు..

# అసలు సిసలు ఎన్నిక

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్ 21తెలంగాణ పత్రిక :



రాజ్యాంగ,ప్రజాస్వామ్య విలువలను హననం చేసే కుయుక్తులు ఓ వైపు వాటిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్న శక్తులు మరోవైపు ఈ రెండింటి పోరులో ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారనే అంశాలను పక్కన బెడితే ఈ రెంటిలో ఎవరు ఎటు నిలబడ్డారనేది కీలకం.గత లోక్‌సభ ఎన్నికల్లో నియంతృత్వ మోడీ సర్కారును గద్దె దించేందుకు ఏకమైన వివిధ పార్టీలు ఇండియా బ్లాక్‌గా ఏర్పడి పోరాడాయి. నయా ఫాసిజపు పోకడలున్న ఎన్డీయే కూటమిని అధికారం నుంచి దింపలేక పోయినా,దాని సీట్ల సంఖ్యను మాత్రం ఇండియా బ్లాక్ గణనీయంగా తగ్గించ గలిగింది.అదే విశ్వాసం, అదే నమ్మకంతో ఇప్పుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ బిడ్డ,తెలుగువాడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తమ కూటమితరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా బ్లాక్ ప్రకటించింది.ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన కొద్ది రోజులకే గత నెల 21న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తన పదవికి రాజీనామా చేయటం తీవ్ర చర్చనీయాంశమైంది.దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది.అనారోగ్య సమస్యల వల్ల తాను పదవి నుంచి వైదొలుగుతున్నానని ధన్‌కర్ ప్రకటించినప్పటికీ అసలు కారణాలు వేరే ఉన్నాయనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారం పైనా, ఆయనపై రాజ్యసభలో ప్రతిపాదించిన అభిశంసన తీర్మానంపైనా,అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన కోసం తన ముందుకు వచ్చిన లేఖపైనా సభలో స్పందించటమే ఆయన కొంపముంచింది. వర్మ,యాదవ్‌లపై వచ్చిన అభిశంసనల తీర్మానాలకు సంబంధించి యాభై మంది సభ్యుల మద్దతుంటే ముందుకు వెళతానంటూ విస్పష్టంగా ప్రకటించటమే ధన్‌కర్‌కు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ రెండు తీర్మానాలను ప్రకటించిన వెంటనే ఆయన సభ నుంచి వెళ్లిపోవటం గమనార్హం. ఆ వెంటనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ధనకర్ ప్రకటించటం ఈ రెండు ఘటనల మధ్య ఏం జరిగిందనేది భారత రాజకీయాల్లో జరుగుతున్న విచిత్ర,విపత్కర పరిణామాలకు పరాకాష్ట. ఆ తర్వాత ధన్‌కర్ ఎక్కడున్నారో చెప్పాలంటూ శివసేన ఎంపీ సంజరు రౌత్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాయటం ధన్‌కర్ పట్ల కేంద్రం అనుసరిస్తున్న తీరుకు నిదర్శనంగా చెప్పొచ్చు.భారత అత్యున్నత చట్ట సభ అయిన రాజ్యసభ అధ్యక్షుడికే ఇంతటి అవమానం జరిగిన క్రమంలో ఇక రాజ్యాంగం, ప్రజాస్వామ్యం,లౌకికత్వం మాటేమిటి? అసలు ఈ పదాలను మోడీ సర్కారు పరిగణనలోకి తీసుకుంటుందా ? సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తూ,వాటిని మున్సిపాల్టీలకంటే అధ్వాన్నంగా మార్చిన బీజేపీ, దాని పరివారం నిధులివ్వాలని అడిగితే మేం చెప్పినట్టే నడుచుకోవాలి, మేం చెప్పిన పద్ధతుల్లోనే పథకాలను అమల్జేయాలి, లేదంటే మీకు ఒక్క పైసా కూడా ఇవ్వమంటూ రాష్ట్రాల మెడమీద కత్తి పెట్టటం అత్యంత దుర్మార్గం, రాజ్యాంగ విరుద్ధం. పొద్దున లేస్తే హిందూ మతం, హిందూ ధర్మం ప్రమాదంలో పడ్డాయంటూ ఊదర గొట్టే కాషాయ నేతలు%ౌ% ఈ దేశాన్ని రెండొందల ఏండ్లపాటు బ్రిటీష్ వారు, అంతకుముందు ఎంతోమంది ముస్లిం రాజులు పరిపాలించినప్పుడు కూడా ఆ మతం ప్రమాదంలో పడలేదనే విషయాన్ని అంగీకరిస్తారా? మరి ఇప్పుడు అసలైన హిందువునని చెప్పుకునే మోడీ హయాంలో హిందూ ధర్మం ప్రమాదంలో పడిందంటూ గగ్గోలు పెట్టటం దేనికి సంకేతం..? నిత్యజీవిత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చి, పబ్బం గడుపుకోవాలన్నదే మోడీ ఎత్తుగడ. అందులో భాగంగా ఏం మాట్లాడేందుకైనా,ఏం చేయటానికైనా ఆయన పరివారం సిద్ధం. ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే వచ్చిన ఉప రాష్ట్రపతి ఎన్నిక ఇప్పుడు ఇండియా బ్లాక్‌కు ప్రతిష్టాత్మకం.దేశానికి, ప్రజలకు అత్యంత కీలకం. పార్లమెంటు,రాజకీయ విలువలు జీవన్మరణ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న వేళ కార్పొరేట్లు, మతోన్మాదుల గొలుసు కట్టు బంధపు విష కౌగిలిలో దేశం నలిగిపోతున్న ప్రస్తుత తరుణంలో దాన్ని కాపాడుకునేందుకు ఇండియా బ్లాక్ తన ప్రతినిధిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది.1988 నుంచి ఇప్పటిదాకా 37 ఏండ్లపాటు న్యాయవాద వృత్తిలో అపార అనుభవం గడించిన ఆయన్ను దేశ ఉపాధ్యక్షుడి పదవికి అభ్యర్థిగా ఎంపిక చేసుకోవటం ముదావహం. హైకోర్టులో ప్రభుత్వ ప్లీడర్ నుంచి సుప్రీంకోర్టు అదనపు న్యాయమూర్తి వరకు అంచె లంచెలుగాఎదిగిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకం.జస్టిస్ సుదర్శన్ రెడ్డి వెలువరించిన పలు తీర్పులు మానవ హక్కులు,రాజ్యాంగ విలువలను కాపాడేందుకు దోహదపడ్డాయి.ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు తెలుగు రాష్ట్రాలకు చిరపరిచితులైన ఆయనకు ఆత్మప్రబోధానుసారం ఓటేసి,గెలిపించటం తెలంగాణ,ఏపీలోని ఎంపీలందరి విద్యుక్త ధర్మం.ప్రజాస్వామిక హక్కులు, రాజ్యాంగ పరిరక్షణకు అది అత్యంత ఆవశ్యకం..

## హైదరాబాద్ మియాపూర్ మక్తాలో విషాదం

-ఒకే కుటుంబంలో అయిదుగురీ అనుమానాస్పద స్థితిలో మృతి..

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆగష్టు 21, (తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లోని మక్తా లో విషాదం చోటు చేసుకుంది ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు మృతుల్లో రెండేళ్ల చిన్నారికూడా ఉన్నారు అయితే స్థానికుల సమాచారం మేరకు గురువారం నాడు ఉదయం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించీ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు మృతులంతా కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లా రంజోలికి చెందిన వారిగా గుర్తించారు మృతుల్లో లక్ష్మయ్య (60),వెంకటమ్మ (55),కవిత (38),అనిల్ (40) లతో పాటు చిన్నారి అప్పు (2), ఉన్నారు వీరంత ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు శవాల పక్కన వాంతులు కనిపించడంతో విషం సేవించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ముందుగా చిన్నారిని హత్య చేసి ఆ తర్వాత మిగతా వారు విషం తీసుకున్నట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలే కారణమై ఉంటాయన్నది పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు, ఘటనకు గల నిజమైన కారణం పోస్టుమార్టం నివేదికతో పాటు దర్యాప్తులో బయటపడనుంది. ఈ దారుణ ఘటనతో ముక్తమహబూబ్‌పేట ప్రాంతమంతా తీవ్ర విషాదంలో మునిగిపోయింది. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ఇది హత్య, ఆత్మహత్య.. లేదంటే ఎవరైనా కావాలని చేశారా అనే పలు కోణాలలో మియాపూర్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు..

## ఉద్యోగులలో ఎందుకు ఆందోళన?

-పరిష్కారం ప్రభుత్వం యెట్లా పరిష్కరిస్తుంది.

-సిపిఎస్ ఉద్యోగుల బతుకులు నడిరోడ్డున

-పాత పెన్షన్ పునర్దరన చేయాలి

చిన్నశంకరంపేట. ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక )

కొత్త పెన్షన్ విధానం మీద ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని జనవరి 2004 కేంద్రం, సెప్టెంబర్ 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తర్వాత ఉద్యోగంలోనికి వచ్చిన ఉద్యోగులు తమ ఉద్యోగ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ చూసిన తర్వాత వారి హృదయం చలించిపోతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఈ జనవరి లో పదవి విరమణ చెందిన ఉపాధ్యాయుడు కిషన్ గారికి (దాదాపు 20 సంవత్సరాలు సర్వీసు) రాబోయే పెన్షన్ 4500, వాచ్మెన్ కోడూరి చంద్రయ్య కు పదవి విరమణ తర్వాత వచ్చే పెన్షన్ 1367 కూడా లేదన్నారు . ఉమ్మడి నల్లగొండ జిల్లా కు చెందిన దొంతరబోయిన దైవదినం కు వస్తున్న పెన్షన్ 1124, భద్రాద్రి జిల్లా కు చెందిన పదవి విరమణ చెందిన ఎంపీడీవో వరప్రసాద్ గారికి కూడా 4600 వరకు రావొచ్చు. నిర్మల్ కు చెందిన దివ్యాంగ ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి కి వచ్చే పెన్షన్ 800 రూపాయలు. సంతోష్ రెడ్డి గారే ఉద్యోగంలోకి రాకుండా వుండి వుంటే ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ కన్న తక్కువ అంతే కాదు అన్ని ప్రభుత్వ సౌకర్యాలను వారి కుటుంబ నష్ట పోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కొత్త పెన్షన్ విధానం లో పెన్షన్ 3500 మాత్రమే సిద్దిపేట కు చెందిన పదవి విరమణ చెందిన ఒక డాక్టర్ పొందుతున్నారు.కొత్త పెన్షన్ విధానం అమలు ప్రారంభంలో కొంత మంది ఉద్యోగ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలకు వత్తాసు పలికే నాయకులు కొత్త పెన్షన్ అమలు అయితే ఉద్యోగులకు కోట్లు వస్తాయి అని చెప్పి కొత్త పెన్షన్ లోకి తీసుకు వచ్చి జనవరి 2004 కేంద్రంలో, సెప్టెంబర్ 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగంలొకి వచ్చిన ఉద్యోగుల గొంతు నొక్కరని తెలిపారు. దేశవ్యాప్తంగా,అన్ని రాష్ట్రాల ఉద్యోగులు చనిపోయిన మరియు పదవి విరమణ చేసిన ఉద్యోగుల పరిస్థితి



గమనించి పోరాట బాట పట్టారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల ఆందోళనను గుర్తించి రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, జార?ండ్, పంజాబ్ మరియు హిమాచల్ ప్రదేశ్ లో ఉద్యోగులకు పాత పెన్షన్ పునర్ధుంచాలి. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులు 28, తేదీ 23.08.2014 లోనే ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టారు. ఇది గమనించిన ఉద్యోగులు 2016 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

**-కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 21 ( తెలంగాణ పత్రిక)

భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా





తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపోందించాలన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో ఎరువుల కొరత... పడిగాపులు కాస్తున్నా రైతన్నలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 21 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడలో రైతులను యూరియా కొరత వేధిస్తోంది. వ్యవసాయశాఖ ఆఫీసులు, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల వద్ద, ఎరువుల షాపుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. తెల్లవారుజామున నుండి ఎండనగా, వాననక తరబడి ఎదురుచూస్తున్నారు. అదిలాబాద్ జిల్లా ఏ మూలకు వెళ్లినా ఇదే పరిస్థితి. లైన్లో చెప్పులు పెట్టి మరీ వేచి చూడాల్సిన దుస్థితి. అవసరానికి తగినంత యూరియాను అధికారులు సరఫరా చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం





చేస్తున్నారు. కొందరు వ్యాపారులు కృత్రిమ వ్యవసాయ శాఖ అధికారులు వారితో చేతులు కలిపి కొరతను సృష్టిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని వారు వాపోతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో యూరియా కోసం క్యూలు కట్టే పరిస్థితి ఉండేదని, తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి రాదని చెప్పిన ముఖ్యమంత్రి.. ఈ దుస్థితికి ఏం సమాధానం చెప్తారని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు.

# జిల్లా వ్యాప్తంగా పనుల జాతర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

కామారెడ్డి, ఆగస్ట్ 21 ( తెలంగాణ పత్రిక )

22వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 22వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ఆయా గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు, ఏపీవోలు, పిఆర్



ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలా చూడాలన్నారు. గ్రామ సభలో ఆయా గ్రామంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సిగ్రిగేషన్ షెడ్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు, తదితర పనుల వివరాలను ఆ పనులను చేపట్టడం వలన గ్రామంలోని ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించాలని, అలాగే ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పనిచేసిన ఉపాధి హామీ కూలిని, అత్యధిక పని దినాలు పనిచేసిన దివ్యాంగ కూలిని, మల్టీపర్పస్ వర్కర్స్ సన్మానించాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డీపీఓ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి నిధుల కోసం ఎమ్మెల్యే వినతిపత్రం

రాయికల్ ఆగష్టు 21(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ పంచముఖ లింగేశ్వర, శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీ సూర్యణనారాయణ స్వామి దేవస్థానం గుడి కోట ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



హృదయపూర్వకంగా కల్పిస్తారు.అనంతరం దేవాలయం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శ్రీధర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి మహేందర్రెడ్డి ,కోశాధికారి శ్రీనివాస్ ,సంయుక్త కార్యదర్శి అశోక్, ప్రచార కార్యదర్శి బత్తిని నిరంజన్ గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అవార్డు కో ఆర్డినేటర్ గా డాక్టర్ కాయితి శంకర్ నియమాకం

రాయికల్ ఆగష్టు 21(తెలంగాణ ప్రతిక):



టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అవార్డు కో ఆర్డినేటర్ గా రాయికల్ పట్టణానికి చెందిన డాక్టర్ కాయితి శంకర్ ను నియమిస్తున్నట్లు టొలాసా యూనివర్సిటీ ఇండియా డైరెక్టర్ కట్ట బ్రహ్మన్ గురువారం డాక్టర్ కాయితి శంకర్ కు నియమాలక పత్రం అందించినట్ల పత్రిక ప్రకటనలో తెలిపారు. నియమనిబంధనల ప్రకారం మాత్రమే అవార్డు సెలెక్షన్ చేయాలని సూచించారు .ఈ సందర్భంగా డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ ఎంతోమంది సమాజంలో సేవాకార్యక్రమాలు చేసినప్పటికీ వారికి సరైన గుర్తింపు లభించడం లేదన్నారు.అలాంటి వారిని గుర్తించి యూనివర్సిటీ ద్వారా అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు, డాక్టరేట్ అవార్డును ఇవ్వడానికి టొలాసా యూనివర్సిటీ ముందుకు వచ్చిందన్నారు తనపై నమ్మకం తో రెండు తెలుగు రాష్ట్రాలు అవార్డు కో ఆర్డినేటర్ గా నియమించి బాధ్యతలు అప్పగించినందుకు ఇండియా డైరెక్టర్ కట్ట బ్రహ్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక చనిపోయిన గిరిజన బాలింత

**-ఏమని రాయను! ఎలా రాయను! రాయడానికి మనస్సు ఒప్పుకోవడం లేదు, కలం ముందుకు కదలడం లేదు. స్వాతంత్ర్య భారతమా సిగ్గు పడు.**

**-ఈ స్వాతంత్రం ఎవరికి వచ్చింది.? ఏ వర్గానికి వచ్చింది? కేవలం దోచుకొని దాచుకునే వారికే వచ్చిందా?**

**-కనీస సౌకర్యాలు కల్పించలేని ప్రజా ప్రతినిధులు మనకు అవసరమా?**

**-రోడ్డు లేక అవస్థలు పడి బాలింత మృతి చెందింది. 7 రోజుల ఆ పసి పాపకు మాతృ మూర్తి ప్రేమను దూరం చేసిన ప్రజా ప్రతినిధులను, అధికారులను ఏమనాలో మండలం మరియు జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులే ఆత్మ విమర్శ చేసుకోవాలిలి**

వాంకిడి,ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో గొంద పూర్ గ్రామానికి చెందిన ఆత్రం దేవుబాయ్ అనే బాలింత గురువారం మృతి చెందింది. దేవు బాయి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం .. ఈనెల 14 వ తేదీన పురిటి నొప్పులతో బాధపడుతుండగా గ్రామానికి రోడ్డు సరిగా లేకపోవడంతో సమయానికి అంబులెన్స్ గ్రామానికి చేరుకోలేక పోయింది.దీంతో ఆ బాలింతను కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనంపై నాలుగు కిలోమీటర్లు



గ్రామపంచాయతీ చౌపన్ గూడ వరకు తీసుకొని వచ్చారు. అనంతరం అంబులెన్స్ వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆడపిల్లకు జన్మనిచ్చిన దేవు బాయ్ కు రక్తం లేక ప్రసవానంతరం పరిస్థితి విష మించడంతో అంబులెన్స్ ద్వారా మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు గాంధీ ఆసుపత్రిలో తరలించారు. గురువారం చికిత్స పొందుతూ దేవు బాయి మృతి చెందినట్లు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలపడంతో పండగ పూట ఇంట్లో విషాదఛాయలు అలుము కున్నాయి. గ్రామంలో రోడ్డు సౌకర్యం ఉంటే ఈరోజు దేవ్ బాయ్ ప్రాణాలతో బతికి ఉండేదాన్ని రోడ్డు సౌకర్యం లేకుండానే చనిపోయిందని కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

# చిన్నశంకరంపేటలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయండి

చిన్నశంకరంపేట. ఆగస్ట్.21 (తెలంగాణ పత్రిక)



చిన్న శంకరంపేట మండలంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరుతూ చిన్న శంకరంపేట బిజెపి నాయకులు గురువారం ఢిల్లీలోని మెదక్ పార్లమెంట్ ఎంపీ రఘునందన్ రావును ఎంపీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చిన్నశంకరంపేట బిజెపి మండల అధ్యక్షులు పోగుల పెద్దరాజు పాల్గొన్నారు

## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఆశ కార్యకర్త

ఎల్లారెడ్డి, ఆగస్టు19(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామానికి చెందిన మ్యదరి అంబిక (40 )గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఆమె తన ఇంటిలో సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.ఆమె కుమార్తె పెళ్లి చేసిన అప్పులపలైందని,మరోవైపు ఒంటరిగా ఉండడంతో బాధపడుతూ మరణించినట్లు తెలిపారు.గతంలో కూడా ఆత్మహత్యకు ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు పంచానామ నిర్వహించి పోస్టుమార్టం కోసం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నానో యూరియాపై అవగాహన పెంచుకోవాలి

**-వ్యవసాయ అధికారి ప్రజాపతి**

ఎల్లారెడ్డి, ఆగస్టు21(తెలంగాణ పత్రిక):



రైతులు నానో యూరియాపై అవగాహన పెంచుకొని లాభసాటి వ్యవసాయం చేయడంతో పాటు ఆరోగ్యకరమైన పంటను పండించాలని సదాశివనగర్ మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఉత్తునూర్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రాల్లో డ్రోన్ తో నానో యూరియా పిచికారి చేసే విధానాన్ని డెమో చేసి రైతులకు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ 45 కిలోల యూరియా బస్తాకి సమానమని,పనిచేసే సామర్థ్యం కూడా నానో యూరియాకు ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఇది చాలా సులువుగా చాలా రకాల పురుగుమందులు, నానో డీఏపీ, నానో యూరియా,నానో జింక్ తో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలియచేశారు.రైతులు 30 రోజుల తర్వాత నానో యూరియాను వాడుకోవచ్చని, డ్రోన్ల ద్వారా కాని చేతి పంపుల ద్వారా కాని పిచికారీ చేసుకోవచ్చన్నారు.ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగానే ఉంటుందన్నారు.ఖర్చు కూడా ఆదా అవుతుందని,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల్లో పెద్ద ఎత్తున నానో యూరియా వాడకంపై శ్రద్ధ చూపేలా అవగాహన పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రావు,సీఈఓ నైమోద్దీన్,విస్తీర్ణ అధికారి ప్రణీత,సహకార సిబ్బంది శివాజీ రావు,రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి లావణ్యను సన్మానించిన గ్రామ ప్రజలు

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)



దండేపల్లి మండలం తాళ్లపేట్ గ్రామానికి చెందిన మేక లావణ్య తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ఆమె అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ఆమెను గురువారం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ గ్రామానికి మరింత సేవ చేసి,ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల షాపులు తనిఖీ

తెలంగాణ పత్రిక/ ఆగస్టు 21/ అడవిదేవులపల్లి :



అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మండల ప్రత్యేక అధికారి టి వెంకటేశం ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు మండల కేంద్రంలోని ఎన్ డి సి ఎం ఎస్ లిమిటెడ్ నందు యూరియా అందుబాటులో ఉందని రైతులకు తెలియజేశారు అంతేగాక యూరియాను ఎమ్మార్పీ రేట్లకి అమ్మాలని డీలర్లను ఆదేశించారు ఎరువుల నిల్వలో ఎలాంటి తేడా లేకుండా ఎప్పటికప్పుడు రికార్డుల్లో రాసుకోవాలని తెలిపారు తదనంతరం మరియు బిల్ బుక్కులు ఎరువుల దుకాణాల్లో పరిశీలించారు ఎరువుల దుకాణాలతనిఖీలలో మండల వ్యవసాయ అధికారి జి సరిత తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు పొందిన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కు సన్మానం

పెనుబల్లి, ఆగష్టు 21 (తెలంగాణ పత్రిక)



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ జి విజయ కుమారి 2025 - 2026 సంవత్సరానికి గాను జిల్లా స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును ఈ నెల ఆగష్టు 15వ తేదీన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అడవి మల్లెల గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మాణిక్యమ్మ, వైస్ ప్రెసిడెంట్ ఈ నాగరాజు, జనరల్ సెక్రటరీ జె. రాము, కె.లక్ష్మీనారాయణ, జె. గోపి, జుంజునూరి గోపి, జె. వెంకటకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నాగ శిరోమణి, జె.విపి. శీరిష, కళాశాల ఉపాధ్యాయ, ఉపాధ్యేతర సిబ్బంది ప్రిన్సిపాల్ జి. విజయ కుమారిని అభినందించారు.

## మానకొండూరు ఎమ్మెల్యేను పరామర్శ

-హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు

-ఇల్లంతకుంట దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు



హుజురాబాద్ ఆగష్టు 21 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు,మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మార్కెట్ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, మార్కెట్ డైరెక్టర్ సూర్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాల్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ గ్రామంలో పెద్దమ్మ గుడి కి భూమి పూజ



శివంపేట/తెలంగాణ పత్రిక 21

ఈరోజు రత్నాపూర్ గ్రామంలో ఉదయం 5:56 నిమిషాలకు పెద్దమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది మరియు పెద్దమ్మ కమిటీ సభ్యులందరి సమీక్షంలో కండెగారి ఆంజనేయులు తన సొంత నిధుల తోని బోర్ వేయించడం జరిగింది జై పెద్దమ్మతల్లి జై ముదిరాజ్ ఈ కార్యక్రమంలో దేవి పంతులు మరి చండి పంతులు మరియు అధ్యక్షులు ఖండే గారి వెంకటేష్ మరియు ఉపాధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ మరియు సభ్యులు బొగ్గుల కుమార్ బొగ్గుల నవీన్ ఖండే గారి ఆంజనేయులు కృష్ణ అల్లం నరసింహులు చిక్కుడు బాలేష్ చిక్కుడు కృష్ణ దొడ్లే భూమయ్య అల్లం శివయ్య దొడ్లే సాయిలు మన్నె శ్రీనివాస్ మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు మరియు వాణి రామ్మోహన్ రెడ్డి కోమటి నర్సింలు నాయిని నరసింహారెడ్డి వేమారెడ్డి బొగ్గుల యాదగిరి సోమన్న గారి పోచ గౌడ్ సోమన్న గారి చిన్న రమేష్ గౌడ్ బొగ్గుల తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి :యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలుకావొద్దని సూచించారు. తనను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చని చెప్పారు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు ఇస్తున్నానని వెల్లడించారు. రాంచందర్‌రావు అంటే తనకు గౌరవం ఉందని, అబద్ధాలు చెప్పి బీజేపీని బాగుచేయాలంటే సాధ్యం కాదన్నారు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరని వెల్లడించారు. రాంచందర్‌రావు వాస్తవాలు ఒప్పుకోవాలని హితవుపలికారు.

## ఆకస్మిక తనికి చేసిన ఐటీడీఏ పిఓ, సబ్ కలెక్టర్







-గిరిజన ఆశ్రమ పాఠశాల కోసం పది లక్షలు మంజూరు

-సమస్యలపై చిట్టీల పద్ధతిలో పిల్లల అభిప్రాయాలు

-2 గంటల పాటు ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పీవో, కల్లూరు సబ్ కలెక్టర్

కల్లూరు ఆగష్టు 21(తెలంగాణ పత్రిక)

గత కొద్ది రోజులుగా మున్సిపాలిటీ కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని అస్వస్థతకు గురవుతున్న విద్యార్థినిలను ఐటీడీఏ పీవో బి రాహుల్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ గిరిజన ఆశ్రమ పాఠశాలను గురువారం సందర్శించారు. దాదాపు రెండు గంటల పాటు విద్యార్థినిలతో గడిపారు. ముందుగా హాస్టల్ మొత్తం కలియతిరిగి పరిసర ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి వారు సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఇకపై పాఠశాల నుండి విద్యార్థినిల ప్రతిభ పాఠవాల ఫలితాలపై చర్చ ఉంటుందని సమస్యలపై చర్చించే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. విద్యార్థినిలు అస్వస్థతకు గురైన సమయంలో డివిజనల్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సత్వరమే స్పందించి తగిన చర్యలు చేపట్టారని అన్నారు. జరిగిన సంఘటనపై హాస్టల్ లోని మంచినీటిని, ఆహారం శాంపిల్ సేకరించి ల్యాబ్ పరీక్షల కోసం పంపించడం జరిగిందని మంచినీటి శాంపిల్ లో ఎటువంటి సమస్య లేదని ఆహారానికి సంబంధించిన రిపోర్టులు రావాల్సి ఉందని అన్నారు. గతంలో ఉన్న బియ్యాన్ని, వంట సరుకులను పూర్తిగా మార్చి బియ్యంతో సహా కొత్త సరుకులను సమకూర్చి వంట వారిని సైతం మార్చడం జరిగిందని అన్నారు. హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేసి ఇన్చార్జ్ బాధ్యతలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుకు అప్పగించామని అన్నారు. ఆశ్రమ పాఠశాల పరిసరాలలో మౌలిక వసతుల అభివృద్ధికి పది లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతర్గత డ్రైనేజ్ నీటి సరఫరా ప్రహరీ మరమత్తులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. పట్టణ కేంద్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు ఉండడంతో అదనపు పక్క భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విద్యార్థినిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పూర్తి స్థాయిలో తెలుసుకొనేందుకు స్థానికంగా ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించడానికి భయాందోళనలో ఉన్న విద్యార్థినిలు నిర్భయంగా నిజాలు చెప్పేందుకు ఎవరికి వారే వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెల్ల కాగితంపై రాయించి గోప్యంగా హాస్టల్ లో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకున్నారు. రహస్యంగా విద్యార్థులు తెలిపిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ఇకపై విద్యార్థినిలు విద్యపై దృష్టి పెట్టి ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఇకపై గిరిజన ఆశ్రమ పాఠశాల పై మాట్లాడాల్సి వస్తే ఉత్తమ ఫలితాలపై తప్ప సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ బి సైదులు, తాహశీల్దార్ పులి సాంబశివుడు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్, రెవెన్యూ అధికారులు ఉపాధ్యాయిని విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు దేహదానం చేసిన అధ్యాపకులు

సిరిసిల్ల టౌన్ ఆగష్టు 21 (తెలంగాణ పత్రిక)

సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ మరణానంతరం దేహదానం చేస్తామని అంగీకార పత్రాలు గురువారం కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి జాటోత్ కు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కనక శ్రీ విజయ రఘునందన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అధ్యాపకులు తమ అంగీకార పత్రాలను అందజేయగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి దేహదానం దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి మాట్లాడుతూ బాడీ డొనేషన్ చేయడం అనేది ఒక



పవిత్రమైన కార్యమన్నారు. చనిపోయిన తర్వాత కాల్చడము, పూడ్చడము చేస్తారని అయితే మెడికల్ కళాశాలకు దేహ దానం చేయడం ద్వారా వైద్య విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడానికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే పరిశోధనకు జ్ఞానాభివృద్ధికి ఉపయోగపడుతుందని పేర్కొంటూ అంగీకార పత్రాలు అందించిన దాతలను అభినందించారు. కనక శ్రీ విజయ రఘునందన్ కుటుంబం స్ఫూర్తితో దేహదాన పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. అంగీకార పత్రాలు అందించిన వారిలో ప్రిన్సిపల్ విజయ రఘునందన్ వాసర వేణి పరశురాములు , చిన్నోజ్వల శశిధర్, గుమ్మడి మురళి గుమ్మడి స్వప్న, సామాజిక కార్యకర్త దుంపన రమేష్ లు ఉన్నారు. మెడికల్ కళాశాలకు బాడీ డొనేషన్ చేసిన మొదటి ఆరుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు కావడం విశేషం. ఇందులో ప్రిన్సిపల్ జాటోత్ రాజేశ్వరి అనాటమీ డిపార్ట్మెంట్ హెడ్ అన్వరున్నీసా, డాక్టర్ అర్పిత, డాక్టర్ దివ్య తదితరులున్నారు.

## మండపాలకు అనుమతులు తప్పనిసరి

- అధిక సౌండ్ తో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దు.

- దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు

దుబ్బాక, ఆగస్టు21 (తెలంగాణ పత్రిక):

వినాయక మండపాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరని దుబ్బాక పట్టణ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన శాంతి పరిరక్షణ కమిటీసమావేశంలో, దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రజలు, భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవడానికి ప్రజలు కుల, మతాలకు అతీతంగా సహకారం అందించాలన్నారు. మండపాలకు కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో





మండపాల వద్ద డిజే సౌండ్ ఏర్పాటు చెయ్యవద్దని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అధికారుల సూచనల మేరకు మండపాలకు విద్యుత్ సరఫరా పొందాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద కచ్చితంగా సభ్యుల పర్యవేక్షణ ఉండాలన్నారు. రాత్రి సమయాల్లో అధిక సౌండ్ పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, ఏఎస్ఐ సందాని, విద్యుత్ శాఖ ఏఈ కనకరాజు, అగ్నిమాపక అధికారి లక్ష్మణ్, మండపాల నిర్వాహకులు, వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు త్వరగా పరిష్కరించాలి

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 21:

ఉపాధ్యాయ,విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 23 న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు టీ ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు తెలిపారు.గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బి.రామ్ చంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు గడుస్తున్నప్పటి కీ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్సీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని,బకాయిపడిన ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని,హెల్త్ కార్డు ద్వారా వైద్యం అందెలా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్, పిఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని,సిఆర్టి ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి చెల్లించాలని, గురుకుల టైం టేబుల్ ను సవరించాలని,కేజీబీవీ, మోడల్ స్కూల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ మంత్రులు,ఆఫీసర్ల తో కమిటీలు వేసిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెల దశలవారీగా ఉద్యమ కార్యచరణ చేపట్టాలని ఈఎస్పిసి నిర్ణయించిందన్నారు. మండల స్థాయి, జిల్లాస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మెమోరాండాలు సమర్పించామని తెలియజేశారు.అయినా ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు.అనివార్యంగా ఆగస్టు 23న హైదరాబాదులో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీదేవి, జే.పుల్లయ్య, సీనియర్ నాయకులు రాఘవరావు, శ్యామ్ కుమార్, జి.నాగరాజు, బి. సింగ్యా హతీరామ్, శ్రీధర్, వర్జీనియా, విజయశ్రీ, ఎం. నాగేశ్వరరావు, చంద్ర ప్రకాష్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

అక్కన్నపేట్ మండల్.. 21.,తెలంగాణ పత్రిక:



అక్కన్నపేట.మండల్.. . పట్టణంలో ఘనంగా తీజ్ పండుగను తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకుంటారు. శ్రావణ మాసంలో వచ్చే రాఖీ పూర్ణిమి రోజు ప్రారంభమై గోకులాష్టమి రోజున ముగుస్తుంది. పెళ్ళికాని అమ్మాయిలు అందరు పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందల్ రాథోడ్ మాట్లాడుతూ వెదురు బుట్టల్లోనే కాకుండా "మోదుగు" ఆకులతో గుల్లగా చేసి అందులో మట్టిని పోసి, గోదుమలని చల్లుతారు. పెళ్ళికాని ఆడ పిల్లలు ప్రతిరోజు మూడు పూటలు అందంగా ముస్తాబై వెదురు బుట్టల్లో ఉన్న గోదుమలకు నీల్లు జల్లుతారు. ఐతే ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు "పులియాగెణో" పూర్ణకుంభం తలపై పెట్టుకొని బావి నీళ్లుకాని, బోరింగ్ నీళ్ళుకాని, చెరువు నీళ్లుకాని, తీసుకు వచ్చి తీజ్ కి పోస్తారు. ఈ కార్యక్రమం జరిగేటప్పుడు పెళ్ళికాని మగపిల్లలు తీజ్ కి నీళ్ళ పోయ్యనివ్వకుండా ఆపి కొన్ని పొడుపు కథలు వేస్తారు. వాటికి సమాధానం చెప్పినవారికి తీజ్ కి నీళ్ళు పొయ్యనిస్తారు. ఈ విధంగా రోజుకు మూడు పూటల పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నీళ్ళు జల్లుతూ అగరు బత్తులతో దూపం చేస్తూ నైవేద్యం పెడుతూ ఆనందంగా ఈ పండుగను నిర్వహించుకుంటారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడకుంట్ల ప్రకాష్

పరకాల నియోజకవర్గం ఆగస్టు 21 తెలంగాణ పత్రిక



గీసుగొండ మండలంలోని శాయంపేట (హవేలీ) గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అంకతి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలలో ఒక్క గ్యారెంటీ హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు...మహిళలకు 2500, వృద్ధులకు 4000 పింఛన్, వికలాంగులకు 6000 పింఛన్, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగ భృతి 3000 ఇలా ఏ ఒక్క హామీ కూడా ఇవ్వకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది..కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి నాటి కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు తెలియని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ ప్రతిపాదన తెచ్చి బీసీలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అది కార్యరూపం దాల్చే ప్రసక్తే లేదని అన్నారు.రైతులకు రైతు భరోసా పేరిట బకాయి పడ్డ 27 వేల కోట్ల ధనం ఏమైనట్టు అని ప్రశ్నించారు.ఇదే వంచనగిరి సొసైటీ గోదాం వద్ద బస్తా యూరియా కోసం రైతులు నెల రోజుల నుండి యూరియా కొరతతో తిప్పలు పడుతున్నారని, అదే కేసీఆర్ ప్రభుత్వంలో యూరియా కొరత ఉండేది కాదని తెలిపారు.ఈ సమావేశాలకు మండల సంన్వయ కమిటీ సభ్యులు పుంద్రు జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముంత రాజయ్య యాదవ్, గీసుగొండ మండల యూత్ నాయకులు సిరీసే శ్రీకాంత్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజారుద్దీన్ (మున్నాభాయ్) గ్రామ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు కొంగర రవి, కందగట్ల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ కొంగర చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ రాజబోయిన రాము, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్తర్ పాష, మండల యూత్ ఉపాధ్యక్షుడు కొంగర చంటి.మండల ప్రచార కార్యదర్శి గాలి అన్వేష్, మండల యూత్ నాయకులు కొంగర ప్రభాకర్, సీనియర్ నాయకులు కొమ్ము కొమురయ్య, ఎస్.సంపత్, ఎం.వెంకటేష్,కె.సాంబమూర్తి, ఈ .సాంబయ్య, ఎండి.యాకూబ్, పి.నర్సింగం, మాజీ వార్డ్ సభ్యులు బి.ప్రభాకర్, ఎన్.రమేష్,సోషల్ మీడియా నాయకులు గబ్బేట తేజాస్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మండల నాయకులు కోట ప్రమోద్, లెనిన్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములపై కన్నేసిన బడా బాబులు

-మాకు న్యాయం చేయండి. దళితుడి ఆవేదన

-అధికారులు దళితుడికి న్యాయం జరిగేలా చేస్తారా ?

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 21 తెలంగాణ పత్రిక





చుంచుపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ సున్నం బట్టి ఏరియాకి చెందిన మద్దాల గోవర్ధన్ బాబు క్యాంపు లోని మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని తమ పూర్వీకుల భూమిపై జరుగుతున్న ఆక్రమణలపై ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. తమకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని కొందరు బినామీ వ్యక్తులు నకిలీ పత్రాలతో ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, దీనిపై తాము న్యాయపోరాటం చేస్తున్నామని మద్దాల గోవర్ధన్ తెలిపారు మద్దాల గోవర్ధన్ తాతగారైన మద్దాల ఆనందం, తండ్రి లక్ష్మయ్య 1964లో సర్వే నెంబరు 17/1, 17/2 , 17/3లో ఉన్న 5.05 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అప్పటి నుండి ఈ భూమి వారి ఆధీనంలోనే ఉంది. అయితే, మద్దాల ఆనందం మరణానంతరం, ఈ భూమి వారి కుమారుడు మద్దాల రాములుకు వారసత్వంగా సంక్రమించింది. ఈ భూమిని తమ వద్ద నుండి కొనుగోలు చేసినట్లుగా, ఎం.వి. చౌదరి బినామీగా ఉన్న ఈసం నాగమణి, భర్త భైరెడ్డి సత్యనారాయణ నకిలీ పత్రాలను సృష్టించి, భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారు. దీనిపై మద్దాల కుటుంబం అప్రమత్తమైంది. ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకుంటూ, తమ ఆస్తి హక్కులను కాపాడుకోవడానికి హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఇదే సమయంలో, కొలిశెట్టి వెంకటనర్సయ్య, తండ్రి రామయ్య (లేట్) తమ వద్ద నుండి ఈ భూమిని కొనుగోలు చేసినట్లుగా మరోసారి నకిలీ పత్రాలు సృష్టించారు. అంతేకాకుండా, వెంకటనర్సయ్య తన కుమారుడు కొలిశెట్టి రమణరావుకు 1048 చదరపు గజాల భూమిని వీలునామా ద్వారా రిజిస్ట్రేషన్ చేయించారు.ఈ భూమిని కొలిశెట్టి రమణరావు, .2018న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, కోయగూడెం గ్రామ పంచాయతీ, రావులపాడుకు సంబంధించిన వ్యక్తులకు విక్రయించినట్లుగా పత్రాలు సృష్టించారు. మద్దాల గోవర్ధన్ మాట్లాడుతూ మా తాత కష్టపడి సంపాదించుకున్న ఆస్తిని కొందరు దుండగులు నకిలీ పత్రాలతో ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మేము కోర్టుల చుట్టూ తిరుగుతున్నాము. మాకు న్యాయం జరగాలని కోరుకుంటున్నాము. అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని, నకిలీ పత్రాలను రద్దు చేసి, అసలు యజమానులైన మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాము అని తెలిపారు మరి వీరికి ఎటువంటి న్యాయం జరుగుతుంది ప్రభుత్వ అధికారులు వీరికి అండగా నిలుస్తారా దళితులకు న్యాయం జరుగుతుందా ఆసక్తిగా ఎదురు చూస్తున్న చుంచుపల్లి మండల వాసులు.

# వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కొరకు స్థల పరిశీలన







కొత్త మార్కెట్ నిర్మాణమునకు ప్రతిపాదనలు సమర్పించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

-ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

జిల్లా కేంద్రంలో నూతనంగా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణమునకు ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ గురించి అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం బండారుపల్లిలోని జిల్లా పశు వైద్యశాఖ కార్యాలయ ఆవరణము ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఒకే మార్కెట్ ఉన్నందున, జిల్లా పశు వైద్య శాఖ కార్యాలయ ఆవరణంలో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి కొమురయ్య, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసిన సంఘమిత్ర యూత్ నూతనకార్యవర్గం

రాయికల్ ఆగష్టు 21(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సంఘమిత్ర యూత్ నూతనకార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హృదయపూర్వకంగా కల్పిస్తారు.అనంతరం సంఘమిత్ర యూత్ సొసైటీకి స్థలం ఉందని అట్టి స్థలంలో యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వహణకుగాను నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు . ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి , రాజిరెడ్డి,రవీందర్ రావు,సంఘమిత్ర యూత్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కోశాధికారి అనిల్ యూత్ సభ్యులుశివ ,గంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ముత్యంరాజు, గోపాల్, జిత్తు రంజిత్ రెడ్డి,శ్రీనివాస్,కిరణ్,నాయకులు జగన్,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి లాంటి మత్తు పదార్థాలను కనిపెట్టడానికి పోలీస్ జాగిలాలతో తనిఖీలు



నార్సింగి ఆగస్టు 21 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో పట్టణ పరిధిలోని దాబా హెూటల్లో,పాన్ షాప్ లు,కిరణ షాప్,మొదలగు ప్రాంతల్లో తనిఖీలు చేపట్టడం జరిగిందని ఎస్ఐ సృజన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విస్తృత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని మత్తు పదార్థాలు లేని ప్రాంతంగా మండలాన్ని తీర్చిదిద్దడం లో ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.ద

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-బీజేపీ మాజీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్

మంగపేట,ఆగస్టు21(తెలంగాణ పత్రిక)



మండలంలో రెండు వారల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరి పొలాల్లో ఇసుక మేట వలన నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు పల్నాటి సతీష్ అన్నారు మండలంలో ఉన్నటువంటి 25 గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ జ్వరాలు రాకుండా ఉండడానికి ప్రతి గ్రామ పంచాయతీలలో నీరు నిలవకుండా డ్రైనేజీలను శుభ్రం చేయాలి అదేవిధంగా దోమల వలన ప్రజలకు రోగాలు రాకుండా ప్రతి రోజు వాడ వాడల బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందు పిచికారి చేయాలి వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలి మంచి నీటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వాటర్ పైపులు లికేజీలు పూడ్చాలి అకాల వర్షంతో వరి పొలంలో ఇసుక మేట వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి వర్షానికి రోడ్లు కొట్టుకు పోయిన చోట మొరంతో నింపాలి ఉచిత విద్యుత్ తో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు రైతులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సక్రమంగా ఉండేటట్లు అందరికి అందించాలి ప్రతి గ్రామ పంచాయతీ లో గ్రామ కార్యదర్శి నిత్యం ప్రజల సేవలో నిమగ్నమై ఉండాలని మండల ప్రత్యేక అధికారి గ్రామ పంచాయతీ ల పై నిఘా పెంచాలాని అందరూ ప్రభుత్వ నిబంధన మేరకు విధులు నిర్వహించాలని మండల బీజేపీ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని పల్నాటి సతీష్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజాన్



# హేమచలం నూతన ఈఓ గా మహేష్

మంగపేట,ఆగస్టు 21(తెలంగాణ పత్రిక)



తెలంగాణ లో రెండవ యాదగిరిగుట్ట గా పులువబడే ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో హేమచల గుట్టల్లో స్వయంబుగా వెలసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి ద్వైత అమ్మవార్ల ఆలయానికి నూతన కార్యనిర్వాహనాధికారిగా రేవెల్లి మహేష్ గురువారం ప్రస్తుతం ఈఓ గా ఉన్నా శ్రవణం సత్యనారాయణ నుండి బాధ్యతలు స్వీకరించగ నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ శర్మ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ పవన కుమారచార్యులు న్యాతని సీతయ్య ఆలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :



పేద కుటుంబాలలోని అభాగ్యులకు ఆలయ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ పేర్కొన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం దేవుల గూడా గ్రామానికి చెందిన మోడీ నరసింహారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఆలయ ఫౌండేషన్ దృష్టికి రావడంతో అతనికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి పండ్ల నరహరి (ఐ ఎ ఎస్) చొరవతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి అవసరం ఉన్న ఫౌండేషన్ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు వోడ్డేపల్లి శ్రీపతి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వనపర్తి వినయ్ కుమార్ ఉన్నారు.

# శ్రీ గురుపీఠం లో ప్రత్యేక పూజలు

-అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు

-నిర్వహించిన దిగల పద్మారావు -వెంకటలక్ష్మి దంపతులు.

శివంపేట/తెలంగాణ పత్రిక 21



శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం దేవాలయంలో గురువారం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా, పెరవల్లి మండలం, అన్నవరప్పాడు గ్రామ వాస్తవ్యులు, దిగల పద్మారావు, దిగల వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో,కుటుంబ సభ్యుల దిగల హారిక దుర్గ భవాని, దిగల శ్యామలాదేవి ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠం దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ఆలయానికి వచ్చే భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ట్రస్ట్ సేవాసమితి సేవకులు కుమ్మరి భాస్కర్,కొంతన్ పల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ చేసిన ఆలయ కమిటీ చైర్మెన్ రాజిరెడ్డి

దుబ్బాక, ఆగస్టు21(తెలంగాణ పత్రిక):



అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామానికి 8 లక్షల నిధులతో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ లో మంజూరైన నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి గురువారం కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి, సోలిపేట ప్రసాద్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. భవనం మంజూరు చెయ్యడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షులు రెడ్డి బాలనర్సు, ఉపాధ్యక్షులు, సిద్ధిని పెద్దరాజు, మండల నాయకులు సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగి బిక్షపతి, సిద్ధిని రాజ మల్లయ్య, జంగి రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నగరం లక్ష్మి, గ్రామ పార్టీ నాయకులు దుబ్బాక భానుప్రసాద్, సిద్ధిని పెద్ద స్వామి, కమటం రమేష్, రేఖ%శీ% బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

దేవరుప్పుల ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):



దేవ రుప్పుల బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం జన్మదిన వేడుకలు శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రేణులంతా కలిసి మల్లేశంతో కేకు కట్ చేయించి తినిపించారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ శ్రేణులంతా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మల్లేశం కూడా పార్టీ ముఖ్యులు అందరికీ కేకును తినిపించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, ఏల సుందర్, సుడిగెల హనుమంతు, తాటిపల్లి మహేష్, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, బసవ వెంకన్న, శీల తిరుమలేష్, బిల్లా యాదవ రెడ్డి, మహేష్, యాకూబ్ పాషా, గుండె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

-వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..

-జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 21 తెలంగాణ పత్రిక





కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లాస్ ప్రోగ్రాము ను విజయవంతం చేయండి ఎంపీడీవో రవి

నల్లబెల్లి ఆగస్టు 21 తెలంగాణ పత్రిక





నవభారత సాక్షరత కార్యక్రమం లో భాగంగా ఉల్లాస్ వయోజన విద్యా కార్యక్రమాన్ని నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో మండలంలోని 29 గ్రామ పంచాయతీల ఉపాధ్యాయులకు, స్వయం సహాయక సంఘాల వివోఏ (విలేజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లకు) ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి అనురాధ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో పి రవికుమార్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. 15 సంవత్సరాలు పైబడిన పాఠశాల విద్యకు దూరంగా ఉన్న నిరక్షరాష్యులను,అక్షరాస్యులుగా చేయడం కోసం మండలంలోని వివోఏలు, ఉపాధ్యాయులు వాలంటరీ టీచర్లకి శిక్షణ ఇచ్చి ఉల్లాస్ ప్రోగ్రాం విజయవంతం చేసి మండలంలో గల నిరక్షరాష్యులను అక్షరాస్యులుగా చేయవలసిందిగా సమావేశ ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఏపీఎం సుధాకర్, నల్లబెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత, ఉల్లాస్ ఆర్పీలు ఉడుత రాజేందర్, సిహెచ్ స్వరాజ్యం ,సి సి ఏ లు ఎం ఆర్ సి సిబ్బంది రాజేశ్వరి, విజయ్ కుమార్ ఆనందం సిఆర్పీలు రవి ,రాంబాబు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోమారం గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో

-నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

శివంపేట/తెలంగాణ పత్రిక 21



శివంపేట మండలం, గోమారం గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పల్లె బాట కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గురువారం ఉదయం గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి ప్రజల వద్దకు వెళ్లి, గ్రామ సమస్యలు, మరియు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను, నేరుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అలాగే ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని రాజిరెడ్డి అన్నారు. గోమారం గ్రామ అభివృద్ధికి ఎస్సీ ప్లాన్ 15 లక్షలు, ఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 8 లక్షలు, మరియు ప్రత్యేకంగా గ్రామ అభివృద్ధికి అదనంగా 40 లక్షలు కేటాయించడం జరిగింది. ప్రజా సమస్యలను తీర్చేయానికి అనునిత్యం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధీర్ రెడ్డి, పెదపట్ల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి కమల పూల్ సింగ్, లక్ష్మీకాంతం, అభిలాష్ కుమారి అంజనేయులు, భానూరి నారా గౌడ్, నర్సింగ్ రమేష్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాలు లేని సమాజమే మన ధ్యేయం

-న్యాయమూర్తి కాసమల సాయి కిరణ్

లక్షెట్టిపేట, ఆగష్టు21 తెలంగాణ పత్రిక :



వృద్ధాశ్రమాలు లేని సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ఆలోచించి, ఆచరించాలని న్యాయమూర్తి కాసమల సాయి కిరణ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఎన్నో వ్యయప్రయాసలు పడి పిల్లలను పెంచి పెద్ద చేస్తే, నేడు సమాజంలో వృద్ధులను ఆశ్రమాలకు అంకితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల మీద ప్రేమతో తల్లిదండ్రులు ఆస్తులన్నీ రాసి ఇవ్వడం ఆ తర్వాత నెల వారి ఖర్చుల కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం సాధారణంగా మారిందన్నారు. పెద్ద మనుషులు పసి పిల్లలతో సమానమని వారికి చట్టం అనేక రకాల హక్కులను రాజ్యాంగంలో కల్పించిందని వివరించారు. ముఖ్యంగా పిల్లలకు తల్లిదండ్రులు ఆస్తులు రాసిచ్చేటప్పుడు కొన్ని షరతులు విధించాలని అప్పుడే గిఫ్ట్ డీడ్, సెల్ డీడ్ లాంటివి పెద్దలకు అనుకూలంగా ఉంటాయాన్నారు. జీవితకాలం పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేసిన తల్లిదండ్రులను అనాధ ఆశ్రమాల్లో వదిలిపెట్టడం చాలా దారుణమైన విషయమన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను బాధ్యతగా పెంచే క్రమంలో ఎన్నో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు న్యాయవాదులు సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి రిటైర్ ఎంప్లాయిస్ కు వివరించారు. అనంతరం న్యాయమూర్తి సాయి కిరణ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోమిరెడ్డి సత్తన్న లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అక్కల శ్రీధర్, గుండారపు పద్మ, కారుకూరి సురేందర్,ఏజీపీ వేల్పుల సత్యం, రెడ్డిమల్ల ప్రకాశం, సుమన్ చక్రవర్తి, రిటైర్డ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ నేరెళ్ల రాజమల్లయ్యతో పాటు పలువురు రిటైర్డ్ ఎంప్లాయిస్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సంజయ్ బేకరీ స్వీట్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 21.



వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా లింగరాజుపల్లి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సంజయ్ స్వీట్స్ బేకరీ షాపును గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మండల ప్రజలకు బేకరీ స్వీట్స్ సరసమైన ధరలకు అందుబాటులో ఉంటుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సంజయ్ బేకరీ స్వీట్స్ షాప్ యజమాని సంజయ్ ప్రియా దంపతులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఆనంద యోగ గణపతి... సకల విఘ్నాలకు అధిపతి

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 21:**

సమస్త ప్రకృతిలో చరాచరాత్మక సృష్టిని ఎవరు నిర్వహిస్తున్నారో ఆ పరమేశ్వర – చైతన్యమే గణపతి. రూప జగత్తుకు, శబ్ద ప్రపంచానికి గణపతి అధిపతి అని వేదం ప్రకటించింది. ఏ రూపము లేని పరబ్రహ్మకు ఆకృతి లభిస్తే ఆ రూపం గణేశుడిగా తేజరిల్లుతుందని ఉపనిషత్తు వాక్కు. గణేశుడిని సూచించే "గ" కారమే మంత్ర బీజాక్షరం. సకల దేవతల చేత పూజలందుకొనే గణపతిని వేదం "బ్రాహ్మణ స్పతి"గా ప్రస్తావించింది. ' గనం' అంటే సమూహం. అనేక గణాల మేలు కలయిక అయిన ఈ సృష్టిని నడిపే లోక నాయకుడు గణాధిపుడు! ' ఓం%–% కారంలో గణపతి రూపాన్ని దర్శించి సృష్టి రచనా దక్షతను బ్రహ్మ పొందాడంటారు. అ, ఉ, మ – అనే మూడు అక్షరాల సమ్మిళితమైన ఓంకారాన్ని ఆశ్రయించి గణపతి వెలుగొందుతున్నాడని ముద్గల పురాణం విశ్లేషించింది. ఈ మూడు అక్షరాలు సృష్టి, స్థితి, లయ అనే ప్రక్రియను జాగృత, స్వప్న, సుషుప్తి అనే అవస్థలను సంకేతిస్తాయి. శక్తి, యుక్తి, ఐశ్వర్యం, ఆనందం – అనే నాలుగు అంశాల పరిపూర్ణ తత్త్వమే గణపతి రూపం. గణేశుడి ఏనుగు ముఖం శక్తికి, బలానికి సూచిక. ఆనందమే గణేశుడి రూపం అని శ్రీ విద్యార్ణవ తంత్రం పేర్కొంది. మోద: అంటే ఆనందం. ఆనందకారకమైన మోదకాలను ఆహారంగా శివబాలుడు స్వీకరించి, వాటినే తన భక్తులకు అనుగ్రహ ఫలాలుగా అందిస్తాడు. ప్రకృతిపురుష అభేదాత్మక: గణేశ: అని గణేశ పురాణోక్తి. ప్రకృతి ఆకృతే గణపతి. విశ్వమంతా రూపొందకముందు.. నిరున పరబ్రహ్మగా ఉన్న ఆవ్యక్త రూపమే – గణపతిగా ఆవిష్కృతమైంది. ఒక్కటిగా ఉన్నప్పుడు అన్ని ఆ స్వరూపంలో ఉన్నాయి. విడివడి ప్రపంచం గా రూపాంతరం చెందినప్పుడు అనేక దేవతా శక్తులుగా, గణాలుగా వ్యక్తమయ్యాయి. వేద సంప్రదాయం ప్రకారం మూడు ముఖ్య గణాలు ఉన్నాయి. అవి భూమి, అంతరిక్షం, దివి, ఈ మూడు గణాలు గణపతి అధీనంలోనే ఉంటాయి. ఇంద్రియ ప్రాణాదుల రూపంలో ఈ గణాలు వ్యక్తుల భౌతిక శరీరంలోనూ సమ్మేళనమే ఉంటాయి. ఆ గణాల్ని జాగృతపరిచే మహా చైతన్య స్ఫూర్తి – గణపతి. అనేకంగా వ్యాపించి ఉన్న గణాల్ని ఏకోన్ముఖంగా ప్రాణశక్తిగా ఆత్మదీప్తిగా ఎవరు ప్రజ్వలింపజేస్తున్నారో ఆ దివ్య సమ్మోహనరూపమే మహాగణపతి. విష్ణు తేజస్సు బ్రహ్మ యశస్సు, ఈశ్వరుడి ఓజస్సు ఏకీకృతమై విలసిల్లే విరాట్ మంగళమూర్తిగా విశ్వగణపతి ప్రకటితమయ్యాడు. భాద్రపద శుద్ధ చవితిని అభయ వరద చతుర్థి అంటారు. ఈశ్వర తత్వాన్ని విఘ్న నాశక స్వరూపంగా వినాయక చవితినాడు ఆరాధిస్తారు. కాలాన్ని, ప్రకృతిని, జీవుల్ని నియంత్రించే ఈశ్వరుడి అనుగ్రహంతో అన్ని అవరోధాల్ని అధిగమించడానికి గణేశ చతుర్థి నాడు విగ్నేశ్వరరాదన నిర్వహిస్తారు. తుండం అంటే ఖండించడం. వక్రాలన్నింటినీ ఖండించే భవ్య రూప దారి – గణేష్వరుడు. అభ్యుదయంలో, పురోగతిలో ఏర్పడే విఘ్నాలే వక్రాలు. మాయగా అడ్డువచ్చే వక్రాల్ని తొలగించే వక్రతుండ విజయకారకుడు – వరసిద్ధి వినాయకుడు. యజ్ఞత్వం, దైవత్వం, మంత్రత్వం, ద్రవ్యత్వం, అనే నాలుగు అంశాలతో కూడుకున్నదే గణపతి ఆరాధన. ఆయన నాలుగు వేదాల్లో ఆవరించిన వేదమూర్తి. ఆయన చతుర్భుజుడిగా బీజ, అండ, పిండ, బ్రహ్మాండమంతా వ్యాపించి ఉండే మహోత్కట గణపతి. చతుర్థి నాడు ఉద్భవించిన చిన్మయ చిదానందుడిగా, నాలుగు సంఖ్య ప్రధానంగా కలిగిన "చవితి దేవరగా" వినాయకుడు ప్రణతులు అందుకుంటున్నాడు. ' గజ ' వదనుడిగా జగదానంద తేజోమయ ఆనందరూపుడిగా జయకర, శుభకర వినాయకుడిగా



చవితినాడు సకారమవుతాడు. అనంత సౌభాగ్య సిరుల్ని అనుగ్రహించే ఆహ్లాద పూరితమైన గణేశారాధన పూర్ణత్వమైన ఆనంద యోగసాధన!.

**వినాయకుడి ఆగమనం...**

వినాయక చవితి..భారత దేశంలో హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో ఇది కూడా ఒకటి. శివపార్వతుల కుమారుడైన వినాయకుని పుట్టిన రోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. ప్రతియేటా భాద్రపద మాసం శుక్ల చతుర్థినాడు వినాయక చవితిని జరుపుకుంటారు. ఈ పండుగనే వినాయక చతుర్థి, గణేశ చతుర్థి అని కూడా పిలుస్తారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 11 రోజుల పాటు గణేశ విగ్రహాలు ప్రత్యేక పూజలు అందుకుని.. ఆ తర్వాత నిమజ్జనం కోసం ఊరేగింపుగా బయలుదేరుతాయి. విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని ఎంతో కోలాహలంగా నిర్వహిస్తారు.

**ఊరూ వాడా ఏకమై భక్తి శ్రద్ధలతో...**

గ్రామాలు, నగరాల్లోని బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్లలో అందరూ కలిసి వినాయక చవితి వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్యోద్యమంలో ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తిని రగిలించడంలో వినాయక చవితి మహోత్సవాలు కూడా కీలక పాత్ర పోషించారు. 1892లో దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని రగిలించేందుకు స్వాతంత్ర సమరయోధుడు లోకమాన్య తిలక్.. గణపతి ఉత్సవాలను ప్రారంభించారు.

**"గృహాల నుండి గల్లీల వరకు ఉత్సాహం"**

వినాయక చవితి రాగానే ప్రతీ ఇంటి నుంచీ, ప్రతి గల్లీ నుంచీ ఒక ప్రత్యేకమైన ఆనందం పరుచుకుంటుంది. చిన్న చిన్న పిల్లల హడావిడి, పెద్దల పూజా ఏర్పాట్లు, యువతీయువకుల జోష్ – ఇవన్నీ కలగలిసి ఒక పండుగ వాతావరణాన్ని సృష్టిస్తాయి. ప్రతీ ఇంటి గుమ్మం తులసితో, మామిడి ఆకులతో, రంగురంగుల తోరణాలతో అలంకరించబడుతుంది. గణపయ్య ప్రతిమను గౌరవంగా ఇంటి మధ్యలో ప్రతిష్ఠించి, కుటుంబ సభ్యులందరూ కలసి పూజలు చేస్తారు. శుక్లచతుర్థి ఉదయాన్నే మంత్రోచ్చారణలతో శోభాయమానమైన పూజలు మొదలవుతాయి. ప్రతి వీధిలో యువకులు ముందుండి మండపాలను తీర్చిదిద్దుతారు. ఆడపిల్లలు, అక్కాచెల్లెళ్లు రంగోళీలతో గల్లీలను ముస్తాబు చేస్తారు. మైక్‌లలో వినిపించే భజనలతో గల్లీ మొత్తం గణపయ్య శోభను ఆస్వాదిస్తుంది. ప్రతి ఇల్లు ఇచ్చే సహకారంతో గల్లీ గణపయ్య ఉత్సవం ఘనంగా జరుగుతుంది. రాత్రివేళల్లో గల్లీల్లో బజన సమితులు, నృత్య ప్రదర్శనలు, హరిదాసుల గానం – ఇవన్నీ పండుగకు కొత్త ఊపు ఇస్తాయి. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఒకే వేదికపై కలిసిపోయి ఆనందిస్తారు. వినాయక చవితి ఒక్క ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాదు, ఒక సామాజిక ఐకమత్యానికి ప్రతీక. గృహాల నుండి గల్లీల వరకు వ్యాపించే ఈ ఉత్సాహం, మన తెలుగు సంస్కృతిలోని కలిసికట్టుగా పండగ జరుపుకునే ఆనవాయితీని మరింత బలపరుస్తుంది.పర్యావరణ హిత గణపతులు – భవిష్యత్ తరాలకు బహుమతులు వినాయక చవితి పండుగ వచ్చేసరికి ప్రతి ఇంటి ముందూ, వీధి వీధి గూడా గణపతి విగ్రహాలు కనబడుతాయి. భక్తులంతా ఉత్సాహంగా గణపతి బప్ప మోరియా అని నినదిస్తారు. అయితే, గత కొన్ని దశాబ్దాలుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు కెమికల్ రంగులుతో చేసిన విగ్రహాలు విస్తృతంగా వాడుతున్నారు. ఇవి తాత్కాలికంగా ఆకర్షణీయంగా కనిపించినా, పర్యావరణానికి పెద్ద ముప్పు తెస్తున్నాయి. కాలుష్య సమస్య ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులు నీటిలో కరిగిపోవు. బదులుగా చెరువులు, కుంటలు, నదులు కలుషితం చేస్తాయి. వాటిలో వాడిన రసాయన రంగులు నీటిని విషపూరితం చేస్తాయి. ఫలితంగా చేపలు చనిపోతాయి, మనం తాగే నీటిలోనూ ప్రమాదకరమైన ప్రభావం చూపుతాయి. పర్యావరణ హిత గణపతులు: ఇలాంటి సమస్యలకు పరిష్కారం పర్యావరణ హిత గణపతులు. ఇవి సహజ పదార్థాలతో తయారు అవుతాయి: మట్టి గణపతులు – సులభంగా నీటిలో కరిగిపోతాయి. విత్తన గణపతులు %–% నిమజ్జనం తరువాత మట్టిలో నాటి, మొక్కలుగా పెంచవచ్చు. పేపర్ గణపతులు – తేలికగా కరిగి, కాలుష్యం ఉండదు. ఆహార పదార్థ గణపతులు : (చాక్లెట్, శెనగపిండి) %–% నిమజ్జనం తరువాత పక్షులు లేదా జంతువులు ఆహారంగా తీసుకుంటాయి. నీటి కాలుష్యం నివారించవచ్చు. పర్యావరణ సమతుల్యం కాపాడవచ్చు. భవిష్యత్ తరాలకు శుభ్రమైన ప్రకృతిని అందించవచ్చు. చిన్నపిల్లలలో పర్యావరణం పట్ల అవగాహన పెంచవచ్చు.మన బాధ్యత...: గణపతి పండుగ అంటే ఆనందం, ఉత్సాహం. కానీ ఆ ఉత్సవం మన ప్రకృతి తల్లిని నాశనం చేసేలా కాకుండా జరుపుకోవాలి. అందుకే ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత గణపతులనే ఎంచుకుని, ఇంట్లోనే బకెట్‌లో నిమజ్జనం చేసే విధానాన్ని పాటిస్తే మంచిది.

**నిబంధనలు ఏమంటున్నాయి?**

వినాయక చవితి పండుగను ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ప్రతీ వీధిలోనూ గణపతి బప్పా మోరియా నినాదాలు మార్మోగుతాయి. అయితే, గత కొన్నేళ్లుగా ఈ ఉత్సవాలు డీజే సౌండ్‌లు, భారీ స్పీకర్లు వాడకంతో పండుగ ఆనందం కంటే శబ్ద కాలుష్యం ఎక్కువైపోతోంది. శబ్ద కాలుష్యం ప్రభావం:ఆరోగ్య సమస్యలు: అధిక డెసిబెల్స్‌లో డీజే సౌండ్ వింటే చెవుల్లో మోత, తలనొప్పి, నిద్రలేమి సమస్యలు వస్తున్నాయి. విద్యార్థులు %–% వృద్ధుల ఇబ్బంది: చదువుకునే పిల్లలు, వృద్ధులకు పెద్ద పెద్ద భరించలేనిదిగా మారుతోంది. జంతువులపై ప్రభావం.. పెంపుడు జంతువులు, పక్షులు సౌండ్ షాక్‌కు గురై అల్లాడుతున్నాయి. పర్యావరణానికి హాని..అధిక శబ్దం వాయు కాలుష్యంతో పాటు మానసిక ఒత్తిడిని పెంచుతుంది. రాత్రి 10 గంటల తర్వాత డీజేలు, లౌడ్ స్పీకర్లు నిషేదించారు.

**అధికారులు చేసిన సూచనలు:**

వినాయక ఉత్సవాలను పారంపర్య భజనలు, శ్రవణీయమైన సంగీతంతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. డీజే సౌండ్ కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, హరతులు నిర్వహించాలని సూచనలు చేస్తున్నారు. పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిస్తున్నారు. వినాయక చవితి ఆనందాన్ని శాంతి – పర్యావరణ హితంగా జరుపుకుంటేనే అసలైన గణపతి ఆశీస్సులు లభిస్తాయని పెద్దలు, చెబుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల గర్ల్స్ హాస్టల్ లో వైద్య శిబిరం

**హుజూరాబాద్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)**

గురువారం రోజు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని జమ్మికుంట మున్సిపల్ పరిధి ప్రభుత్వ డిగ్రీ %డ% పీజీ కళాశాల గర్ల్స్ హాస్టల్ లో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది.ఈ వైద్య శిబిరంలో 35మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది.అదేవిధంగా వర్తక సంఘం ఏరియాలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 58 మంది కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. అదేవిధంగా వెంకటేశ్వర పల్లి గ్రామంలో డాక్టర్




బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 30 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేయడం జరిగింది.ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణకు ల్యాబ్ కు పంపించడం జరిగింది.ఈ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పడం జరిగింది. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు డ్రై డే ల పై అవగాహన కల్పించనైనది. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించనైనది. దోమల నివారణ మరియు అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకి అవగాహన కల్పించనైనది.ఈ కార్యక్రమములో డాక్టర్ చందన,డాక్టర్ మహోన్నత పటేల్,డాక్టర్ బిందు,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్నకుమారి,సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంఎస్ మంజుల,రజిత,రాదా ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

**అక్కన్నపేట్ మండల్.. 21.,తెలంగాణ పత్రిక:**





అక్కన్నపేట.మండల్.. . పట్టణంలో ఘనంగా తీజ్ పండుగను తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకుంటారు. శ్రావణ మాసంలో వచ్చే రాఖీ పూర్ణిమి రోజు ప్రారంభమై గోకులాష్టమి రోజున ముగుస్తుంది. పెళ్ళికాని అమ్మాయిలు అందరు పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందల్ రాథోడ్ మాట్లాడుతూ వెదురు బుట్టల్లోనే కాకుండా "మోదుగు" ఆకులతో గుల్లగా చేసి అందులో మట్టిని పోసి, గోదుమలని చల్లుతారు. పెళ్ళికాని ఆడ పిల్లలు ప్రతిరోజు మూడు పూటలు అందంగా ముస్తాబై వెదురు బుట్టల్లో ఉన్న గోదుమలకు నీల్లు జల్లుతారు. ఐతే ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు "పులియాగెణో" పూర్ణకుంభం తలపై పెట్టుకొని బావి నీళ్లుకాని, బోరింగ్ నీళ్ళుకాని, చెరువు నీళ్లుకాని, తీసుకు వచ్చి తీజ్ కి పోస్తారు. ఈ కార్యక్రమం జరిగేటప్పుడు పెళ్ళికాని మగపిల్లలు తీజ్ కి నీళ్ళ పోయ్యనివ్వకుండా ఆపి కొన్ని పొడుపు కథలు వేస్తారు. వాటికి సమాధానం చెప్పినవారికి తీజ్ కి నీళ్ళు పొయ్యనిస్తారు. ఈ విధంగా రోజుకు మూడు పూటల పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నీళు ్ర జల్లుతూ అగరు బత్తులతో దూపం చేస్తూ నైవేద్యం పెడుతూ ఆనందంగా ఈ పండుగను నిర్వహించుకుంటారు.

# నేడు సిద్దిపేట జిల్లాలో "పనుల జాతర"

**– జిల్లాలోని 496 గ్రామాల్లో "పనుల జాతర"**

**– రూ. 12.85 కోట్లతో 536 పనుల ప్రారంభం**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):**



సిద్దిపేట జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 22న పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'పనుల జాతర' కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబడిన పనులకు శంకుస్థాపనలు మరియు పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుపరిచేందుకు గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు పాఠశాలల ప్రహరీ గోడలు మరియు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా ఉపాధి హామీ పథకంలో ప్రజలకు వ్యక్తిగత లబ్ధి చేకూర్చే పౌల్ట్రీ షెడ్లు, పశువుల పాకలు, ఇంకుడు గుంతలు మరియు కొత్తగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు పరిష్కారం

**–ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేదు**

**–భూ సమస్యల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 21 ( తెలంగాణ పత్రిక)**



భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారంఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.వాటిలో 1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్ 2. భూ విస్తీర్ణ సవరణ 3. 3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్4. పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణ 5. పెండింగ్ మ్యూటేషన్ 6. పెండింగ్ సక్సేషన్ 7. నాలా 8. కోర్ట్ కేసు పిపిబి 9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవం

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 21:**



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ లో శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాల్లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, ఆవుల పావని జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ ప్రెసిడెంట్ కోలన్ జనార్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోలన్ జయరామ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కోలన్ రాజమోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కోలన్ ప్రతాపరెడ్డి , ట్రెజరర్ కోలన్ విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కోలన్ కమలమ్మ, కోలన్ జ్యోతి, కోలన్ మాధవి,కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, కోలన్ ముత్యంరెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ' వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి'

**-సదాశివనగర్ ఎస్సై:పుష్పరాజ్**

**ఎల్లారెడ్డి, ఆగస్టు21(తెలంగాణ పత్రిక):**



వినాయక చవితి సమీపిస్తుండటంతో గణపతి మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ గణపతి నవరాత్రుల కోసం మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు కీలక సూచనలు చేశారు. గణపతి నవరాత్రుల కోసం మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవడం తప్పసరి అని తెలిపారు. %ఠ్ట్రజూం://జూశీశ్రీఱఎవజూశీఱ్ఞశ్రీ.ంజూశీశ్రీఱఎవ.ఠ్రశీజ.ఱఅ/ఱఅఒవఞ.ఠ్ట ఎ% లో పర్మిషన్ కోసం అప్లై చేయాలని సూచించారు. అలాగే మండపం నిర్మాణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు పోలీసులు సూచించారు. విద్యుత్ కనెక్షన్ల కోసం నిపుణులతో మాత్రమే పని చేయించాలని స్పష్టం చేశారు. అలాగే గణపతి మండపాల నిర్వాహకులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని కూడా సూచించారు. అలాగే పలు కీలక ఆదేశాలు కూడా జారీ చేశారు. విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ కట్టాలి సొంతంగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా నిపుణులతో మాత్రమే పనిచేయించాలని సూచించారు. గాలి,వానలను తట్టుకునేలా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మండపాలకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం తగిన ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనుమానస్పద వ్యక్తులను గుర్తిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి నెల అన్న ప్రసాద వితరణ

**కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 21**



గురువారం రోజున కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలో శ్రీ లోంక రామేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రతినెల మాస శివరాత్రిని పర్వదినాన్ని పురస్కరించుకొని శివదీక్ష మండలి వారు అన్నప్రసాదా వితరణ చేయడం జరుగుతుంది అలాగే ఈ నెల మాస శివరాత్రి రోజున దాతల సహాయంతో అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రతినెల భక్తులు పెరగడం జరుగుతుంది అని శివదీక్ష మండలి సభ్యులు చెబుతున్నారు.

## పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

**-జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్**

**హుజురాబాద్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)**



మొక్కల పెంపకం, పచ్చదనంతో నే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన వృక్షశాస్త్ర విభాగం , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో పలురకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మొక్కలను నాటి పరిరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరి డా.కె. గణేష్ , డా. కె రాజేంద్రం, వృక్షశాస్త్ర విభాగాధిపతి సీ. రాజకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా రవి, రవీందర్, సాయికుమార్, ప్రశాంత్ అధ్యాపకులు, విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి ని పరామర్శించిన వీణవంక నాయకులు..

**వీణవంక ప్రతినిధి, ఆగస్టు 21 ( తెలంగాణ పత్రిక).**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం బుధవారం మరణించగా, గురువారం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను పరామర్శించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు అన్నారు .వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, నాయకులు కనకం వెంకటస్వామి, సారయ్య తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు చేరువలో బోపన్న డెంటల్ కేర్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 21:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలో డా. ఫణి ప్రణీత %వీణా% నూతనంగా ఏర్పాటు చేసిన బోపన్న డెంటల్ కేర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన మాజీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఐసీసీ లీడర్ జెట్టి కుసుమ కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో డెంటల్ కేర్ కీలక పాత్ర పోషిస్తుందని, బాచుపల్లి పరిధిలో నూతనంగా ఏర్పడిన ఈ కేంద్రం స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైనారిటీ అధ్యక్షులు ఎండి అంజాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, వాసు, ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పొలాల అమావాస్య- నేతకాని సామాజిక వర్గానికి ఇది చాలా పెద్ద పండగ

**-గోళ్ళ రాజమల్లు - నేతకానీ మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి**

**మంచిర్యాల జిల్లా, తెలంగాణ పత్రిక, (జిల్లా స్టాఫర్ తిరుపతి) ఆగస్టు 21:**

గోళ్ళ రాజమల్లు నేతకానీ మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ..పొలాల అమావాస్య గ్రామీణ రైతుల పండగ, పాడి పశు వులను పూజించే పండుగ, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు అందరూ చల్లంగా ఉండాలని పల్లె ప్రజానీకం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే పండగ పొలాల అమావాస్య. శ్రావణ బహుళ అమావాస్యను పొలాల అమావాస్య అంటారు. స్త్రీలు తమ సౌభాగ్యం కోసం, తమ పిల్లల యోగక్షేమాల కోసం, తమ కుటుంబం కోసం వ్రతాలు ఆచరించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ పొలాల అమావాస్య వ్రతం ప్రత్యేకంగా సంతాన రక్షణ కోసం నిర్దేశించబడినది. రైతులు తమ వ్యవసాయం తమతో పాటు శ్రమించిన ఎడ్లనుపూజిస్తారు. ఎడ్లు లేని రైతులు మట్టితో ఎడ్ల ప్రతిమలు చేసి పూజిస్తారు. శ్రావణ మాసంలో మద్య, మాంసాలకు దురంగా ఉండి, దైవ చింతనతో ఉండే పల్లె ప్రజానీకం శ్రావణ మాసం ముగింపు సందర్భంగా పొలాల అమావాస్య పండుగ జరుపుకుంటారు. ముఖ్యంగా నేతకాని సామాజిక వర్గానికి ఇది చాలా పెద్ద పండగ అని తెలిపారు. ఈ సామాజిక వర్గానికి చెందిన వారు ఈ పండగను అయిదు రోజుల పాటు జరుపుకోవడం జరుగుతుంది . నేతకాని సామాజిక వర్గానికి చెందిన వారు మొదటి రోజు అమావాస్య రోజున ఉపవాసాలు ఉండి పిండివంటలు చేస్తారు. సాయంత్రం మట్టితోఎడ్ల ప్రతిమలను తయారు చేసి చనిపోయిన పెద్దల పేరును తలుచుకొని నూతన వస్త్రాలు పెట్టి పూజిస్తారు. తమ స్వంత ఎడ్లను ముస్తాబు చేసి ఊరేగించి నైవేద్యాలు సమర్పిస్తారు. రెండవ రోజు ఉదయం జంగమయ్యలకు చనిపోయిన పెద్దల జ్ఞాపకర్థం బియ్యం, పప్పులు, ఇతర ధాన్యాలను చేస్తారు. ఇంట్లోని ఎడ్ల ప్రతిమలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. మూడవ రోజు ఉదయం నుంచి మహిళలు ఉపవాసాలతో



ఉండి మట్టి గౌరమ్మలు (గురుగులు) చేసి పూజిస్తారు. నాలుగవ రోజు కూడా మహిళలు ఉపవాసాలు చేసి గౌరమ్మను ( గురుగులను) పూజిస్తారు. అయిదవ రోజు మహిళలు సామూహికంగా డప్పు చప్పట్లతో, మేళా తలాలతో, డీజే నృత్యాలతో కోలాహలంగా గౌరమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేసి నృత్యాలు చేసి పొలాల సంబరాలకు వీడ్కోలు పలుకుతారు అని తెలిపారు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ సత్తా చాటాలి

**-మాజీ జడ్పిటిసి పోలీస్ ధర్మారావు**

**పరకాల నియోజకవర్గం ఆగస్టు 21 తెలంగాణ పత్రిక**

పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వంచంగిరి, బోడుచింతలపల్లి, శాయంపేట, గ్రామాలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి స్థానికసంస్థల్లో మన పార్టీ సత్తా చాటాలి,సోషల్ మీడియాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని కార్యకర్తలతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,సమన్వయ కమిటీ సభ్యులు బోడకుంట్ల ప్రకాష్,అంకతి నాగేశ్వర్ రావు,పుంద్రు జైపాల్ రెడ్డి ,



ముంత రాజయ్య,,కంబాల కోటి,గుర్రం రఘు,కొల్లూరి రవీంద్ర యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్,సోషల్ మీడియా కోర్డినేటర్ జూలూరి లెనిన్,యూత్ కార్యదర్శ అజర యూత్ నాయకులు



ప్రమోద్, అన్వేష్, కన్నాయా,చంటి,గ్రామాల అధ్యక్ష కార్యదర్శిలు,యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు..

## పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్లు అందించిన ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక )**

మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్లు అందజేసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేని అని వారు నిరంతరం శ్రమించి సత్తుపల్లి పట్టణాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నారని కొనియాడారు. వారి శ్రమకు నిదర్శనమే సత్తుపల్లి లోని కాలనీలో ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడిందని అన్నారు. పరిశుద్ధ కార్మికులు ఎండనక వాననక నిరంతరం శ్రమిస్తూ సేవలందించడం అభినందనీయమని కొనియాడారు,మున్సిపల్ కమిషనర్ కార్మికులకి రైన్ కోట్స్ కావాలని అడిగిన వెంటనే స్పందించి రైన్ కోట్స్ అందించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో



మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వారిని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు, రాబోయే శీతాకాల సమావేశాల్లో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల జీతాలు పెంపుపై అసెంబ్లీలో మాట్లాడుతానని ఎమ్మెల్యే అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల కష్టాన్ని తాను



స్వయంగా చూశానని వారికి అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఎస్ఎల్ ప్రదీప్, పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉగాది చెన్నారావు, కమల్ పాషా, మున్సిపల్ ఉద్యోగులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, పారిశుద్ధ కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు,

### సోనాలా మండల తహసిల్దార్ కు వారి కార్యాలయ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీద ఘనమైన సన్మానం

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగస్టు 21 :-**

అదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని కొత్తగా ఏర్పడినటువంటి మండలంలో ని తహసిల్దార్ కార్యాలయంలో క్యాడర్ పూర్తి స్ట్రెంత్ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం సాంక్షన్ చేసిన సందర్భంగా సోనాల మండల కాంగ్రెస్ నాయకులులి సాంక్షన్ కోసం కృషిచేసిన తహసిల్దార్ కి మరియు సిబ్బందికి శాలువతో సత్కరించి స్వీట్లు తినిపించడం జరిగింది . ఈ సందర్భంగా సోనాల మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కొత్త మండలంలో అన్ని శాశ్వత పోస్టులు భర్తీ చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, మరియు, డిప్యూటీ సీఎం, బట్టి విక్రమార్క కి, రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు



అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, మరియు, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కి, అదిలాబాద్ జిల్లా పాలన అధికారి కి సాంక్షన్ పోస్టుల కోసం ఎంతో కృషి చేసినటువంటి స్థానిక తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా సోనాల మండలం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావున



రక్షణ వ్యవస్థ అయినటువంటి పోలీస్ స్టేషన్ అతి త్వరలో ఏర్పాటు చేసి మండల అభివృద్ధిలో పాల్పంచుకోవాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ బత్తుల, పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , మరియు రామాయి రాము, కసిరే పోతన్న, బా శెట్టి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు యూరియా కోసం ఆందోళన చెందొద్దు - తహశీల్దార్

**నార్సింగి ఆగస్టు 21 తెలంగాణ పత్రిక**



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహశీల్దార్ గ్రేస్ బాయి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విజృంభణ,దివ్య తో పాటు ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వ్యవసాయం 5747 ఎకరాలలో సాగుతుందని అందుకోసం 633 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 341 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి సరఫరా జరిగిందని ఇంకా 292 మెట్రిక్ టన్నుల యూరియా కూడా సరఫరా సజావుగా జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. గురువారం ఆగ్రోస్ ఎరువుల కేంద్రంలో యూరియా వస్తుందని రైతులు పంటకు ఇప్పుడు ఉన్న అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలని పంటలో రెండో దఫా వాడేందుకు ఇప్పుడే నిలువ చేసుకోవద్దని అన్నారు. రైతులకు అవసరం ఉన్నంత మేర యూరియా సరఫరా ఖచ్చితంగా జరుగుతుందని రైతులు అపోహలు నమ్మి ఆందోళన పడవద్దని తహశీల్దార్ గ్రేసీ బాయి అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నూతన ఆధార్ సాఫ్ట్వేర్ పై శిక్షణ కార్యక్రమం : ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

-త్వరలో జిల్లాలో కొత్త ఆధార్ కేంద్రాలు

-కొత్త సాఫ్ట్వేర్ తో ఆధార్ సేవలు మరింత సులభతరం.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

గురువారం రోజున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ములుగు జిల్లాలో ఉన్న ఆధార్ కేంద్ర నిర్వాహకులతో ఆదేశాల మేరకు కొత్తగా వచ్చిన యూనివర్సల్ క్లైంట్ ఆధార్ సాఫ్ట్వేర్ పైన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కొత్త ఆధార్ సాఫ్ట్వేర్ తో ఆధార్ సంబంధిత మొబైల్ నెంబర్ లింక్, చిరునామా నమోదు, పేరులో సవరింపులు, పుట్టిన తేదీలో సవరింపులు, కొత్త ఆధార్ కార్డులు మొదలగు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.

హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్ ప్రతి ఒక్క సర్వీస్ గురించి ఆధార్






సెంటర్ నిర్వాహకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా శిక్షణ ఇచ్చినారు. 18 సంవత్సరాల వయసు ఉండి ఆధార్ కార్డు లేని వారికి మరియు అనాధ పిల్లలకి మరియు ఎక్కువ వయసు పైబడిన వారికి సంబంధించిన ఆధార్ సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే ఆధార్ సెంటర్ నిర్వాహకులు వారి వారి సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. దరఖాస్తుదారుని నుండి అదనపు రుసుము వసూలు చేసిన, ఎటువంటి పొరపాటు చేసిన, తప్పుడు పత్రాలు అప్లోడ్ చేసిన, అప్లికేషన్ ఫారం తప్పుగా నింపిన దానికి సంబంధించి వివిధ రకాల పెనాల్టీ అమౌంట్ ప్రకారం 1000 రూపాయల నుంచి 50 వేల వరకు ఫైన్ విధించబడునని తెలిపారు అలాగే తప్పును బట్టి ఒక నెల నుండి సంవత్సరం వరకు ఆధార్ సెంటర్ ని డిసేబుల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ రత్నాకర్, మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ మరియు టీజీ ఆన్లైన్ మేనేజర్ రాకేష్ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి,ఆగస్టు 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా లో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు,అన్ని మతాల పెద్దలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాస్థాయి పీస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయని జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని ఉత్సవ నిర్వాహకులు, అన్ని మతాల ప్రజలు సోదర భావంతో మెలిగి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా వినాయక ప్రతిమలను ప్రతిష్టించే ముందు ప్రతిష్టించే స్థలానికి, మరియు నిమజ్జనానికి ఊరేగింపు తీసుకువెళ్లేందుకు రోడ్డుకు అనుకూలమైన సైజు విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని, రోడ్లను ఆక్రమించి వినాయక మండపం నిర్మించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సరైన స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని, ప్రతి మండపం వద్ద రక్షణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి వినాయక మండపానికి ఒకరు బాధ్యులుగా ఉండి ప్రభుత్వం నుండి సరైన అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని, లౌడ్ స్పీకర్ల వినియోగం ప్రభుత్వ నిబంధనలో మేరకే జరగాలని, నిమజ్జన సమయంలో కూడా




చిన్నపిల్లలు, మహిళల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం రోజు ఉదయం త్వరగా ఊరేగింపుగా వినాయకులను తీసుకుని వెళ్లాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే వినాయక మండపాలకు విద్యుత్ సరఫరా చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, వినాయక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లే సమయంలో విద్యుత్ వైర్లు తెలియకుండా లూజ్ వైర్లను సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల వలన గుంతలమైన రోడ్లను మరమ్మత్తులు చేసి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి సులభంగా వెళ్లేలా చూడాలని, నిమజ్జనం స్థలాల వద్ద విద్యుత్, త్రాగునీరు, క్రేన్ల సౌకర్యం కల్పించాలని సనిటేషన్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను, ఇదేవిధంగా గ్రామపంచాయతీ స్థాయిలలో కూడా చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ మరియు కామారెడ్డి ఎల్లారెడ్డి ఆర్డీవోలు పోలీస్, రెవెన్యూ, ఫైర్, పంచాయతీ మున్సిపల్ అధికారుల సహకారంతో ఓవర్ ఆల్ గా పర్యవేక్షించాలని, ఇదే సమయంలో మిలాద్ ఉన్ నబి పండుగ కూడా వస్తుండడంతో పోలీస్ శాఖ వారు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, డివిజన్ మరియు మండల స్థాయి పీస్ కమిటీలను ఏర్పాటుచేసి సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ వినాయక చవితి అతి పెద్ద ఉత్సవం అని వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరు సహకరించి విజయవంతం చేయాలని అన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ముందు పోలీస్ శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నిర్ణీత సమయం వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలని, ఫైర్ సేఫ్టీ కొరకు ప్రతి మండపం వద్ద అగ్నిమాపక పరికరంను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, అన్నదానం చేసేటప్పుడు ఎలాంటి తొక్కిస్తాలాట జరగకుండా ముందస్తు పోలీసులకు సమాచారం అందించాలని, వర్షాకాలం కాబట్టి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంటది గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్లను అన్ని పునులచే మాత్రమే కనెక్షన్లు ఇప్పించాలని, డిజెలకు బదులుగా స్థానిక డప్పు కళాకారులకు ఉపాధి కల్పిస్తూ వారి సేవలను ఉపయోగించుకోవాలని, వినాయక చవితి మరియు మిలాద్-ఉన్-నబి పండుగలను శాంతియుత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ చందర్ నాయక్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థసింహారెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గణేష్ మండప కమిటీ సభ్యులు, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తిలో అంగరంగా వైభవంగా పోచమ్మ బోనాలు

-దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

-తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక

-అమ్మవారికి ఒడిబియ్యం,బోనాలు సమర్పించిన మహిళలు

-తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాల గుబాళింపు బోనాలు

-ప్రత్యేక ఆకర్షణలో నిలిచిన ఆడపడుచులు

యాచారం ఆగష్టు 21 (తెలంగాణ పత్రిక ):

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక.ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత,బోనాల పండుగ సందర్భంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల జాతర



భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు.బోనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,బి.ఎన్.రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్,కంబాలపల్లి ఉదయశ్రీ,మూడేడ్ల వెంకట్ రెడ్డి,హాజరైనారు.ఈ తెల్లవారుజామున అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి..తొలి బోనం సమర్పించారు.డప్పుచప్పుళ్ల మధ్య విన్యాసాలు,నృత్యాలతో తిరుగుతూ ఊరేగించారు.విన్యాసాల మధ్య యువకుల కేరింతలతో బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది.సంప్రదాయబద్ధంగా ముస్తాబైన మహిళలు నెత్తిన బోనాలతో బాజభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేధ్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.సాయంత్రం వేలాదిగా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి.ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురిపించి పంటలు బాగా పండించేలా చూడాలని,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు.అంటువ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు.ఈ యొక్క కార్యక్రమంలో మాల కులస్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ వాటర్ ప్లాంట్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు

ముస్తాబాద్ ఆగష్టు 21(తెలంగాణ పత్రిక)

ఆవునూర్ గ్రామంలో పూర్వ విద్యార్థులు 1982-83 ఎస్ఎస్సి బ్యాచ్ వారు ప్రాథమిక పాఠశాలలో మంచి నీటి సౌకర్యార్థం పిల్లల దాహం తీర్చే దిశగా 40,000 వేల రూపాయలు వెచ్చించి మినీ వాటర్ ప్లాంట్ ను నేటిదినం ఆ పూర్వ విద్యార్థుల చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముల స్వామి,ప్యాక్స్ డైరెక్టర్ ఆవునూరి సతీష్ చందర్ రావు,స్థానిక నాయకులు గుండం నర్సయ్య,సొల్ల క్రాంతి కుమార్,వేణు, శ్రీనివాస్,రాజు తదితరులు వారిని అభినందించారు.



# హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో మాస శివరాత్రి పూజలు ఘనంగా

కొడిమ్యాల, ఆగస్టు 21: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల పట్టణంలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో మాస శివరాత్రి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు, మాస శివరాత్రి సందర్భంగా పట్టణంలోని గుండ్రప్ప శివాలయంలో పంచామృతాభిషేకం, అన్నపూజ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.?అదేవిధంగా, పట్టణంలోని మన హనుమాన్ దేవాలయంలో శ్రీరామ నామ సంకీర్తన, లింగాష్టకం, శ్రీ హనుమాన్ దండక చాలీసా పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు భక్తిశ్రద్ధలతో వీటిని విజయవంతం చేశారు.?ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హనుమాన్ సేవా సమితి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసింది.?హనుమాన్ సేవా సమితి, కొడిమ్యాల పట్టణం.

# సంగారెడ్డిలో జాతీయ వృద్ధుల దినోత్సవం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ

సంగారెడ్డి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..



సంగారెడ్డి జాతీయ వృద్ధుల దినోత్సవం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వైస్ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, శ్రీమతి జి భవాని చంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈరోజు ది గ్రేస్ వృద్ధాశ్రమం, సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి సౌజన్య గారు తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి మీ సౌజన్య గారు మాట్లాడుతూ, వృద్ధుల పట్ల చిన్నచూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలని అన్నారు అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. న్యాయపరమైన విషయంలో ఉచిత న్యాయ సాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవర్కర సంస్థ కార్యాలయం సంగారెడ్డిని సంప్రదించగలరు, 2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం, మన సమాజంలోని వృద్ధుల దృక్పదాలు అనుభవాలు మరియు జ్ఞానాన్ని గుర్తించడం మరియు విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది ఈ జీవితాల్లోకి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి మీ సౌజన్య గారు వృద్ధులు ది గ్రేస్ వృద్ధాశ్రమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల ముదిరాజ్ సంఘం గెండెం-1 కు నూతన కార్యవర్గం ఎన్నిక

-బల్ల చిన్న అంజయ్య అధ్యక్షుడిగా ఎంపిక

కొడిమ్యాల, ఆగస్టు 21. తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల పట్టణంలోనీ ముదిరాజ్ గెండెం-1 సంఘానికి గురువారం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్ష పదవికి ముగ్గురు సభ్యులు పోటీపడగా, చిట్టీల పద్ధతిలో నిర్వహించిన డ్రా ద్వారా బల్ల చిన్న అంజయ్య అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.?ఈ సందర్భంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అంజయ్య మాట్లాడుతూ, "సంఘం ఒక కుటుంబం లాంటిది. ఇది పరస్పరం సహాయం, ధైర్యం, ఆసరా ఇచ్చేది. సంఘం అంటే కేవలం సభ్యుల సమూహం కాదు, అది ఒక ఆలోచన, సిద్ధాంతం. మనమందరం కలిసి సంఘం నిర్ణయాలను గౌరవించి, ఒకరికొకరం అండగా ఉండాలి" అని అన్నారు.?ఈ ఎన్నికల ప్రక్రియలో చొక్కల అంజయ్య కోలకానిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చొక్కల రాజేశం, చొక్కల రాయమల్లు, బైరి సూరి, చొక్కల నాగార్జున వంటి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరుపేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,21 (తెలంగాణ పత్రిక):



పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమ అభివృద్ధి మరిచిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే నిరుపేదల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకున్న 16 మంది లబ్ధిదారులకు ఆరు లక్షల 79 వేల రూపాయల నిధులు మంజూరయ్యాయి. వారికి నేడు చెక్కులు అందజేశారు. 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తూ నిరుపేదల సంక్షేమ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర టిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి రాష్ట్ర కిషోర్మాన్ కార్యదర్శి తలారి మల్లేష్ జిల్లా మహిళా మండల అధ్యక్షురాలు ముత్తబాయ్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# గ్రామాలలో పరిశుద్ధ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి ,ఆగస్టు 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



వర్షాల ప్రభావంతో నీరు నిల్వ ఉండి అధికంగా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పాశుద్ధ్య కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురిసిన అనంతరం వాన నీరు నిలిచి ఉండి ఆ నీటిలో దోమలు గుడ్డు పెట్టి దోమలు అధికంగా వృద్ధి చెందాయని అధికారులు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత పకడ్బందీగా నిర్వహించి ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని, డ్రై డే రెగ్యులర్ గా నిర్వహించాలని అన్నారు. మరొకసారి జిల్లాలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీలో ఎక్కడ కూడా డ్రైనేజీలు బ్లాక్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వనమహోత్సవం కార్యక్రమం ద్వారా కామారెడ్డి మున్సిపాలిటీకి నిర్దేశించిన రెండు లక్షల మొక్కలను ఈ నెల చివరిలోగా నాటి జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్లో వివరాలను పొందుపరచాలని, కలెక్టరేట్ ఆవరణలో మియావకి పద్ధతిలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, వర్షాలలో దెబ్బతిన్న పట్టణంలోని రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు.

# నిరక్షరాసులని అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస లక్ష్యం

**-మండల విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు**



**నర్సంపేట ఆగస్టు 21 తెలంగాణ పత్రిక**

నిరక్షరాసులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా మార్చి సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశమని మండల విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు. వరంగల్ జిల్లా దుగ్గొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉల్లాస్ మండల స్థాయి ఉపాధ్యాయులు వివోఏ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు దీనిలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు ఏ రామస్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఎంఈఓ ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలో 100 మందికి 66 మంది మాత్రమే అక్షరాస్యులుగా ఉన్నారని మిగిలిన వారందరూ నిరక్షరాస్యులుగా మిగిలిపోయారని వారందరినీ కూడా అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస లక్ష్యమని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ రామస్వామి మాట్లాడుతూ నిరక్షరాస్యత దేశ అభివృద్ధికి ఆటంకంగా మారిందని తెలిపారు ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మార్చటానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిపిఎం ఎస్ రేవతి ఏపీఎం రమేష్ కుమార్ లు పాల్గొన్నారు. ఆర్పీలు సిహెచ్ రామకృష్ణ రఘుపతి పుల్లాస్ కార్యక్రమం పై ఉపాధ్యాయులు విఓఏలకు శిక్షణ ఇచ్చారు దీనిలో సిఆర్పిలు సిహెచ్ శోభన్ ఏ అరుణ ఎన్ సరిత డి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

**-నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రెడ్డి**

**శివంపేట/తెలంగాణ పత్రిక 21**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఆపద సమయంలో ఆపన్నా హస్త అందిస్తూ పేదవారికి అండగా నిలుస్తుంది అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు, శివ్వంపేట మండల కేంద్రంలో 24 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ 8,60,000 చెక్కుల పంపిణీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి ప్రభుత్వం అని పేదవాని కనీస అవసరాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందని అందులో భాగంగానే ఇందిరమ్మఇండ్లు,సన్న బియ్యం,రైతు భరోసా,ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా మొదలగు సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మాధవరెడ్డి,కర్ణాకర్ రెడ్డి,సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,మాజీ జెడ్పిటిసి కమలాపుల్ సింగ్,రాష్ట్ర నాయకులు తరుణ్,నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి,గడ్డమీద కృష్ణ,నారా గౌడ్,మండల యూత్ అధ్యక్షులు అక్బర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహాల నిర్మాణం లో వేగం పెంచాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి ,ఆగస్టు 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 818 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా వాటిలో 5909 గృహాలకు మార్కింగ్ ఇచ్చి ప్రారంభించడం జరిగిందని, 2660 గృహాలు బేస్మెంట్ లెవల్ వరకు, 283 ఇండ్లు రూమ్ లెవెల్ వరకు, 107 ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు. అదేవిధంగా 100% పూర్తయిన ఇళ్ల నిర్మాణాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. తప్పుగా నమోదైన లబ్ధిదారుల ఆధార్ కార్డుల సవరన త్వరగా చేయించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యను త్వరగా పరిశీలించాలని అన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి



ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడి ఇంకా ప్రారంభించని ఇళ్లకు వెంటనే మార్కౌట్ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇండ్లను త్వరితగతిన నిర్మించుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని, ఇంటి నిర్మాణానికి ఇసుక ఇతర మెటీరియల్ కొరత రాకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డీపీఓ మురళి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు తదితర అన్ని ప్రభుత్వ ఆస్తుల సంబంధించిన భవనాలపై సోలార్ విద్యుత్ సిస్టం ఏర్పాటు చేయుటకు క్షేత్రస్థాయిలో స్వీకరించిన డాటాను ఆయా కార్యాలయం విద్యుత్ మీటర్ల ను సరిచూసుకొని రేపట్లోగా ఒక జాబితా తయారు చేసి ఆన్లైన్లో పొందుపరచాలని రెడ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ రమణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డిపిఓ మురళి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో గల మూడు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలలో అధికంగా ప్రవేశాలు జరిగేలా అధికారులు సంయుక్తంగా పనిచేయాలని సూచించారు. గ్రామాలు మండలాల వారిగా అర్హులైన వారి జాబితాను సేకరించి, వారిని మొబ్బులైజ్ చేసి ఏటీసీ కేంద్రాల అదునాతన కోర్సులను చదువుకోవడం ద్వారా త్వరగా వచ్చే ఉద్యోగ అవకాశాలను వివరించి గ్రామాల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయితీ సిబ్బంది ఏటీసీ కేంద్రాల్లో యువత చేరేల చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజంపై మార్వాడీల కత్తి

**-ఓయు జెఏసి బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు.**

**హుజురాబాద్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)**

తెలంగాణ సమాజం పై మార్వాడీలు కత్తి పెట్టారని విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్వాడి వ్యాపారాలు చేసే వ్యాపారాల వల్ల విశ్వకర్మల వృత్తి పూర్తిగా దెబ్బతింటున్నదని మండిపడ్డారు. మార్వాడీలు విశ్వకర్మల వృత్తిని కబళిస్తున్నారని దీంతో




తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. మార్వాడీలు అన్ని రకాల వ్యాపారాలు చేస్తూ నాణ్యతలేని నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంత వ్యాపారుల వ్యాపారాలు క్షీణించడానికి కారకులవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాంతం మన వ్యాపారం అనే నినాదంతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. మార్వాడీల గో బ్యాక్ ఉద్యమానికి ఓయూ జెఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్చిన రాష్ట్ర బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులు నందగిరి శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, రావుల వేణు, వేము నూరి శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యం, నందా చారి, బిక్షపతి ,పంచకోటి సత్యనారాయణ, బండ్లోజు లింగమూర్తి, రాంపల్లి రాజ్ కుమార్, నాంపల్లి మహేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామపంచాయతీలలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి ,ఆగస్టు 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో శుక్రవారం రోజు పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 22వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ఆయా గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారులు,



ఎంపీడీవోలు, ఎంపీలు, ఏపీవోలు, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలా చూడాలన్నారు. గ్రామ సభలో ఆయా గ్రామంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సిగ్రిగేషన్ షెడ్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు, తదితర పనుల వివరాలను ఆ పనులను చేపట్టడం వలన గ్రామంలోని ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించాలని, అలాగే ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పనిచేసిన ఉపాధి హామీ కూలిని, అత్యధిక పని దినాలు పనిచేసిన దివ్యాంగ కూలిని, మల్టీపర్పస్ వర్కర్స్ సన్మానించాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డీపీఓ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న జిల్లాలోని (9) షాపుల లైసెన్సులు రద్దు

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబబాద్ జిల్లా, జిల్లాలో యూరియా కొరత ను అధిగమించేందుకు, వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న, యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు. జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు, యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత




టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియా ను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న, జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండాలోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం జరిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను, వారి లైసెన్సుల ను రద్దు చేస్తామని, అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ



**అక్కన్నపేట్ మండల్.. 21.,తెలంగాణ పత్రిక:**

అక్కన్నపేట.మండల్.. . పట్టణంలో ఘనంగా తీజ్ పండుగను తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకుంటారు. శ్రావణ మాసంలో వచ్చే రాఖీ పూర్ణిమి రోజు ప్రారంభమై గోకులాష్టమి రోజున ముగుస్తుంది. పెళ్ళికాని అమ్మాయిలు అందరు పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందల్ రాథోడ్ మాట్లాడుతూ వెదురు బుట్టల్లోనే కాకుండా "మోదుగు" ఆకులతో గుల్లగా చేసి అందులో మట్టిని పోసి, గోదుమలని చల్లుతారు. పెళ్ళికాని ఆడ పిల్లలు ప్రతిరోజు మూడు పూటలు అందంగా ముస్తాబై వెదురు బుట్టల్లో ఉన్న గోదుమలకు నీల్లు జల్లుతారు. ఐతే ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు "పులియాగెణో" పూర్ణకుంభం తలపై పెట్టుకొని బావి నీళ్లుకాని, బోరింగ్ నీళ్ళుకాని, చెరువు నీళ్లుకాని, తీసుకు వచ్చి తీజ్ కి పోస్తారు. ఈ కార్యక్రమం జరిగేటప్పుడు పెళ్ళికాని మగపిల్లలు తీజ్ కి నీళ్ళ పొయ్యనివ్వకుండా ఆపి కొన్ని పొడుపు కథలు వేస్తారు. వాటికి సమాధానం చెప్పినవారికి తీజ్ కి నీళ్ళు పొయ్యనిస్తారు. ఈ విధంగా రోజుకు మూడు పూటల పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నీళ్ళు జల్లుతూ అగరు బత్తులతో దూపం చేస్తూ నైవేద్యం పెడుతూ ఆనందంగా ఈ పండుగను నిర్వహించుకుంటారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాల ఏర్పాటు

**ఎంపీ నిధుల నుంచి మంజూరు**

**నంగునూరు, ఆగస్టు 21(తెలంగాణ పత్రిక):**

మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పార్లమెంటు నియోజకవర్గ నిధుల నుంచి నంగునూరు మండలానికి అయిదు కేంద్రీకృత సౌర విద్యుద్దీపాలు మంజూరయ్యాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నంగునూరు, రామచంద్రాపూర్, సిద్దన్నపేట, రాజగోపాల పేట, ముండ్రాయి. గ్రామాలలో బిగించారు. కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాల బిగింపును ఎం పీ రఘు నందన్ రావు ఫోన్ లో మండల బిజెపి నాయకుల ద్వారా పర్యవేక్షించారు. సందర్భంగా ఆయన మండల స్థాయి బిజెపి నాయకులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు సహకరిస్తానని చెప్పారు. అడగగానే కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాలను మంజూరు చేసిన ఎంపీ రఘునందన్ రావుకు బీజేపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ నాయకులు పప్పు సురేందర్ రెడ్డి, తుపాకుల నరేష్, సతీశ్ గౌడ్, లవ కుమార్, రజినీకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎన్న రాజు పాల్గొన్నారు.

**సిద్దన్నపేటలో.....**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎం పీ నిధుల నుండి మంజూరు చేసిన కేంద్రీకృత సౌర విద్యుత్ దీపాన్ని గురువారం సిద్దన్నపేట గ్రామ మహంకాళి, హనుమాన్, మాతమ్మ ఆలయల సమీపంలో ఏర్పాటు చేశారు. భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దీనిని రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్, ఆయా ఆలయాల ప్రతినిధులు హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంగ నరసింహారెడ్డి, చిలుకల తిరుపతిరెడ్డి, అన్న రాజయ్య కత్తుల పరమేశ్వర్ రెడ్డి, బొల్లు అజయ్ దేవులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగాన్ని రూపు మాపేందుకు చర్యలు తీసుకోవాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి ,ఆగస్టు 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.ధ గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులతో జిల్లాలో మదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మానవులను మానసికంగా పశువుల స్థాయికి తీసుకువెళ్తాయని, మత్తు పదార్థాలకు బానిస వ్యక్తులు సమాజంలో అరాచకాలను సృష్టిస్తారని అన్నారు. జిల్లాలో ఏ స్థాయిలో కూడా మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకుండా అన్ని పాఠశాలలు, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీలు



విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలను వివరించాలని అన్నారు. అలాగే పోలీస్ ఎక్సైజ్ తదితర శాఖలో అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి నిషేధిత మత్తు పదార్థాలు సరఫరా కాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మద్యానికి బానిసైన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ చేసి సాధారణ స్థితికి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల స్థాయి నుండి డిగ్రీ స్థాయి వరకు విద్యార్థులు ఎవరైనా విచిత్రం గా ప్రవర్తించిన, క్లాసులకు హాజరు కాలేకపోయినా, అనారోగ్యం పాలైన ఆయా విద్యార్థులకు గుర్తించి వాటికి గల కారణాలను పూర్తిగా పరిశీలించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా అన్ని స్థాయిల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ మరియు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారు మరింత ఎక్కువగా మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు, డిడబ్ల్యూఓ ప్రమీల, డీఈవో రాజు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలా ధైవినియోగం మరియు అక్రమ రవాణాపై అవగాహన మరియు నష ముత్తు భారత్ అభినయ్ న్ ప్రతిజ్ఞ కార్యక్రమం







**సంగారెడ్డి ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ పెట్టినది. టీ .మాణిక్యం...**

సంగారెడ్డి జిల్లాలో మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషాముక్త భారత్ అభినయం క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై మోక్షం యూనివర్సిటీ కంకోల్ విద్యార్థిని విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య సెక్రెటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మాట్లాడుతూ, ఎన్ డి పి ఎస్ చట్టంపై అవగాహన కల్పించారు మాదకద్రవ్యాల సరఫరా మూటాలు ప్రధానంగా విద్యార్థులకుని లక్ష్యంగా చేస్తూ వారిని మాదక ద్రవ్యాలకు అలవాటు చేసే వారి ద్వారా మాదకద్రవ్యాల సరఫరా చేస్తారని విద్యార్థులు వాటికోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి గారు మాట్లాడుతూ, విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించుటకై వివిధ శాఖల సమన్వయంతో తెలంగాణ ప్రభుత్వం: మిషన్ పరివర్తన: కార్యక్రమంలో నిర్వహించినట్లుగా తెలిపారు. ఏదైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న నషాముక్తి భారత్ అభినయం హెల్ప్ లైన్ నెంబర్ 14446 ఫోన్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. తదనంతరం మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు. మరియు విద్యార్థులచే నషాముక్త భారత్ అభినయం ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వోక్స్ యూనివర్సిటీ డైరెక్టర్ శశికాంత్ ఉపాధ్యాయ యూనివర్సిటీ దిన్ అన్నంనేని శ్రీలత, శ్రీధర్ డైరెక్టర్ అండ్ సెక్యూరిటీ కంకల్ మెడికల్ ఆఫీసర్ రాణి, ఎక్సైజ్ ప్రొడ్యూషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, జగదీశ్వర్ పోలీస్ అధికారి మహిళా జిల్లా సాధికారత సమన్వయకర్త పల్లవి, మహిళా జిల్లా శిశు విద్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి

**-పాలస్తీనాప్రజలకు మణుగూరులో భారీ ర్యాలీ చేపట్టిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు...**

**మణుగూరు ఆగష్టు 21, తెలంగాణ పత్రిక..**

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం మణుగూరు తహసిల్దార్ కార్యాలయం నుండి పూల మార్కెట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచశాంతి వర్ధిల్లాలని, పాలస్తీనా ప్రజలను రక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో హిట్లర్ యూదులను ఊచకోత కోసి వేలాది మందిని చంపితే యూదులు తమ రక్షణ కోసం ఉండడానికి ఏ దేశం సహకరించకపోతే తల దాచుకోవడానికి యూదులకు పాలస్తీనాలో చోటిచ్చిన పాపానికి పాలస్తీనాలో ఇజ్రాయిల్ దేశం ఏర్పాటు చేసుకోవడమే కాకుండా పాలస్తీనాలో మెజారిటీ భూభాగాన్ని ఆక్రమించుకొని, కొద్దిపాటి



భూభాగానికి పాలస్తీనాను పరిమితం చేయడమే కాకుండా పూర్తిగా పాలస్తీనా దేశాన్ని లేకుండా చేయాలనే దుర్బుద్ధితో స్కూల్ ల మీద, హాస్పిటల్ ల మీద బాంబులు వేస్తూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా మారణ హోమం సృష్టిస్తుందన్నారు. వారికి ఆహారం, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు ఇజ్రాయిల్ గురి చేస్తూ, పాలస్తీనా జాతి హననానికి పాల్పడుతుండడం. దుర్మార్గమన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచ శాంతి కాపాడాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ (ప్రజాపందా) నాయకులు ముద్దా. బిక్షం, ఆర్. మధుసూదన్ రెడ్డి, మల్లెల. రామయ్య, టిడిపి నాయకులు వట్టం. నారాయణ, వై. పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి. చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏ. చంద్రం, ఎం. నాగేశ్వరావు, ఎస్ డి. నాజర్ పాషా, సిపిఎం నాయకులు నెల్లూరు. నాగేశ్వరరావు, సత్తరపల్లి. సాంబశివరావు, నైనారపు. నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు గడ్డం. వెంకటేశ్వర్లు, రాయల. బిక్షం, సీతారాములు, కాంగ్రెస్ నాయకులు కూచిపూడి. బాబు, గుండ్ల.వెంకటేశ్వర్లు(జీ వి), ఎండి. రహీమ్ పాషా, బి ఆర్ ఎస్ నాయకులు యూసఫ్, జావీద్, హబీబ్, ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు ఎండి. ఇస్మాయిల్, ఎండి. సిరాజ్ పాషా, ఎండి ముస్తఫా, బీసీ సంఘం నాయకులు బుర్ర. సోమేశ్వర్ గౌడ్, పెనుగొండ. సాంబశివరావు, బింగి. రమాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము.హుస్సేన్, కొండయ్య పి. కళ్యాణ్ బాబు, మాల మహానాడు నాయకులు వి. నరేష్, మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే. బోస్, ఎస్ కే. బాబా, పి. సింహాచలం డిగ్రీ,జూనియర్ ప్రభుత్వ,ప్రైవేటు కాలేజీల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి ఫ్లెక్సీ లు ధ్వంసం

**-నా ఎదుగుదలను ఓర్వలేక కావాలని కొంత మంది చేసిన వ్యక్తులు..కర్నె రవి.**

**మణుగూరు ఆగష్టు 21, తెలంగాణ పత్రిక.**

మణుగూరు జెడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్న సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి తన పబ్లిసిటీ కోసం ఫ్లెక్సీ లు పెట్టిన ప్రదేశం లో కొందరు గిట్టని వారు ఫ్లెక్సీ లను చించి వేసి ధ్వంసం చేశారని న్యాయవాది కర్నె రవి మంగళ వారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిపై ఉక్కు పాదం మోపుతూ అన్యాయం జరిగిందంటే ముందుండే వ్యక్తి నేనని, రానున్న పంచాయతీ ఎలక్షన్లో



ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తూ ఫ్లెక్సీలను పబ్లిక్ సిటీ కోసం పెట్టుకుంటే కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే నా ఎదుగుదలను ఓర్వలేక ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని తెలిపారు. అంతేకాకుండా 17వ తారీకు ఆదివారం కిన్నెర కల్యాణ మండపం లో జరిగిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజ అయోధ్య సంతాప సభ కార్యక్రమం కోసం అభిమానిగా నా ఫోటో వేసుకొని పూల మార్కెట్ చౌరస్తాలో కట్టిన ఫ్లెక్సీ ఫ్రేమ్ తో పాటు మాయం చేశారని అన్నారు. అదేవిధంగా తోగ్గూడెం సమ్మక్క సారక్క గుడి వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని నా మీద కోపంతో చింపేశారని తెలిపారు. నా మీద కొంతమంది అజ్ఞాత వ్యక్తులు చేస్తున్న వ్యతిరేకులపై మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఉదయం ఫిర్యాదు చేయడం జరిగిందని, అలాగే దిని పైన విచారణ జరిపి ఈ చర్యకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా అజ్ఞాత వ్యక్తులను హెచ్చరించారు.

# సెప్టెంబర్ 9న హైద్రాబాద్ పరేడ్ గ్రౌడ్లో జరుగు

**-వికలాంగుల, వృద్దు, వితంతుల,యుద్ధబేరి, మహా సభ జయప్రదం చేయండి. నెమలి నర్సయ్య మాదిగ**

**ములుగు జిల్లా, కన్నాయిగూడెం, తెలంగాణ పత్రిక. అగస్టు 21,(జిల్లా బ్యూరో)**

కన్నయ్య గూడెం మండలం, ఐలాపూర్ గ్రామానికి, ఛత్తీస్ ఘడ్ వలస ఆదివాసి ప్రజలకు వికలాంగుల, వృద్ధుల, వితంతువుల చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి .ఎమ్మార్పీఎస్, . వి హె పి ఎస్. వ్యవస్థాపక అధ్యక్షుడు



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9వ తారీకున తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడి బొడ్డున పరేడ్ గ్రౌండ్లో జరుగు వికలాంగులవృద్ధులవితంతువుల యుద్ధభేరి బహిరంగ సభ ను విజయవంతం కొరకు మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సయ్య మాదిగ. సమాచారం. ఇవ్వగా యం. అర్ పి ఎస్రాష్ట్రఉపాధ్యక్షుడు ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాల్ల రమేష్ మాదిగ బృందాన్నిఆహ్వానించుకొనుటకు ఐలాపూర్ గ్రామానికి 400 ఏండ్లుగా కనీస బాట లేని అడవి బాట గుండా కొత్తూర్ సర్వాయ గ్రామ మార్గమధ్యలో ఎమ్మార్పీఎస్ బృందాన్ని కలుసుకున్న ములుగు జిల్లా నాయకులు మడకం బొజ్జయ్య ఆదివాసీ, యం అర్ పియస్ ఛత్తీస్ ఘడ్, పూల్యాల నగ్గేస్ మాదిగ, నుగూర్ వెంకట పూరం, వాజేడ్ మండల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ, ములుగు జిల్లా కార్యదర్శి వాసంపల్లి సతీష్ మాదిగ,తుపాకులగూడెం గ్రామ కార్యదర్శి మేడిచర్ల చిన్నన్న, తో కలసి పిల్గొన్నారు

# మృత్యువుని తలపిస్తున్న రోడ్లు

**ఏన్కూర్(తెలంగాణ పత్రిక) ఆగస్టు 21:**

ప్రధాన రహదారి ఏన్కూర్ నుండి తిమ్మారావు పేట వరకు రహదారీ ప్రమాదకరం గా మారాది వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంది. ఈ వర్షాకాలం మరింత



ప్రమాదకరం గా మూరెడు లోతులో గుంటలు ఏర్పడ్డాయి.పొరపాటున గుంటలో పడితే యమలోకానికి అనేలా తలపిస్తున్న రహదారులు. నిత్యం రద్దీగా ఉండే వాహనాలు ఆర్టీసీ బస్సులు, ట్రాక్టర్లు లారీలు,ఆటోలు,ద్విచక్ర వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఏదైనా ప్రమాదం జరగక ముందే రోడ్డు మరమ్మతులు త్వరగా చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను వాహనదారులు, గ్రామ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ధ

# శ్రీనిధి రుణాల రికవరీ

**ఎల్లారెడ్డి, ఆగస్టు21(తెలంగాణ పత్రిక):**

మహిళల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తున్నదని సదాశివనగర్ మండల ఐకేపీ ఏపీఎం ప్రసాద్ అన్నారు.గురువారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో శ్రీనిధి రుణాల రికవరీ చేయడం



జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం,మహిళా సాధికారతే లక్ష్యంగా 'శ్రీనిధి' సంస్థ పనిచేస్తున్నదని అన్నారు.మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో పాదయాభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అనూష,సీసీలు అంజయ్య,రాములు,నరేందర్,కృష్ణఅంజలి,సౌజన్య,సూపర్వైజర్ లత తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రైతులపై రాజకీయం ఎందుకు

**-జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**

కామారెడ్డి ,ఆగస్టు 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రైతులపై రాజకీయం చేయడం సరైనది కాదని కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించవలసిన రసాయన ఎరువులను కేటాయించకుండా, సరఫరా చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేసి,తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటా కంటే తక్కువ యూనియ సరఫరా చేసి రైతులపై రాజకీయం చేయడం సరైనది కాదని, రైతులకు కావలసిన యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల రాజకీయ పార్టీలు రాజకీయం చేయడం సరైనది కాదని,ఏది ఏమైనా పార్టీలకతీతంగా బిజెపి ప్రజాప్రతినిధులు సంబంధిత కేంద్ర మంత్రి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లి రాష్ట్రానికి రావలసిన రసాయన ఎరువులను వచ్చేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# కొత్త్ర ఘనంగా బోనాల పండుగ



తెలంగాణ పత్రిక ఆగస్టు 21, (కల్వకుర్తి ప్రతినిధి):

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామ లో బోనాలవేడుకలు అత్యధ్య భక్తిశ్రద్ధలతో జరిగాయి గ్రామదేవతలు పోచమ్మ, మైసమ్మ,ఈదమ్మ,దేవతలకు భక్తులు బోనాలు సమర్పించారు, అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.యువకులు కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు గ్రామస్తులంతా పోతురాజు విన్యాసాలతో పోచమ్మ,మైసమ్మ, ఈదమ్మ బోనాలు ఊరేగింపులో డబ్బు చప్పుళ్ళు డోలు వాయిద్యాల నడుమ శివశక్తుల పూనకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి బోనాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది గౌడ కులస్తుల ఈరబోనం గ్రామస్తులని ఎంతగానో ఆకట్టుకున్నాది వీర బోనం నిర్వాహకులు బాదేపల్లి సాయిలు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పాడిపంటలతో వర్షాలు బాగాపడి రైతులంతా సంతోషంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సత్యనారి దశరథం కన్నారావు భాస్కర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రణవ్

**-వర్షాభావ పరిస్థితుల్లో రోగాలు బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి.**



హుజురాబాద్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)



వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,దాంట్లో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని,రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# కొడకండ్ల కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్







**-బీఆర్ఎస్ లోకి 500మంది చేరికలు**

**-కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు.**

కొడకండ్ల ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీకి మండలంలో పెద్ద షాక్ తగిలింది. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండలంలోని పలు గ్రామాల నుండి వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బీఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దొంగ 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి ప్రభుత్వం లోకి వచ్చారని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సుమారు రెండేళ్లలో ఇరవైఏండ్ల అభివృద్ధి వెనక్కు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో రెండు సంవత్సరాలుగా కొడకండ్ల మండలంలోని ఏ గ్రామంలో తట్టెడు మట్టి పోయలేదని ఎద్దేవా చేశారు. వంద కోట్లతో టెక్స్ టైల్ పార్క్ ను తీసుకొస్తే ఆ పనులను ఆపారన్నారు. కాంగ్రెస్ హయాంలో యూరియాకు కొరత ఏర్పడిందని యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారని విమర్శించారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్ అని గుర్తుచేశారు. అప్పుడు ఎట్లుండె యూరియా కొరత అనేది కనబడ్డదా రాష్ట్రంలో అని అన్నారు.

అంతకుముందు మండలపార్టీ ముఖ్య నేతల ఆధ్వర్యంలో కొడకండ్లతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి సుమారు 500మంది మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు బీఆర్ఎస్ లో చేరారు.కొడకండ్ల నుండి మాజీ ఎంపీటీసీ01 కుందూరు విజయలక్ష్మి (కాంగ్రెస్), అమరేందర్ రెడ్డి మాజీ ఏఎంసీ డైరెక్టర్, కోలా రామ్మూర్తి గౌడ్, మామిడి మల్లయ్య, కోటగిరి కుమారస్వామి, సూదగాని మహేష్ కుమార్, మాజీయూత్ అధ్యక్షుడు కొలిపాక నరేష్ , సుమారుగా 95 మంది కొడకండ్ల మండలకేంద్రం నుండి చేరారు. రేగుల గ్రామం నుండి మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి , ఉపసర్పంచ్ ఎల్లమ్మ , నాయకులు బచ్చలి వెంకటయ్య , గంగారపు. ఐలయ్యలు,ఏడునూతుల గ్రామం నుండి జంపాల వెంకన్న, కోట శ్రీను,పల్లె వంగయ్య , పల్లె వెంకటయ్యలు,

చెరువుముందుతండ నుండి ధారావత్ బాలు ,ధారావత్ శివ,వంకుడోత్ శ్రీను, గూగులోత్ రాంబాబులు ,నర్సింగపురం గ్రామం నుండి చెన్నబోయిన మల్లయ్య, దండేపల్లి శ్రీనివాస్,గుడికుంట్ల నారాయణ, పనస యాదగిరి,మట్టి ఉప్పలయ్యలు,పెద్దబాయి తండ నుండి వాంకుడోత్ కిమ్లా ,వాంకుడోత్ చంద్రు,వాంకుడోత్ సీతారాంలు బీఆర్ఎస్ లో చేరారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు సింధె రామోజీ,పేరం రాము, దేశగాని సతీష్,వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ నుండి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ – సోషల్ మీడియా నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# వచ్చే ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా పార్టీ ఇంచార్జ్ అద్దంకి దయాకర్ వెల్లడి**

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 21 (తెలంగాణ పత్రిక)





రానున్న ఎన్నికల్లో కార్యకర్తలను సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలుగా గెలిపించే బాధ్యత తమదేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం జరగా ఇందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అద్దంకి దయాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఓట్ చోరీపై రాహుల్ గాంధీ చేసిన ప్రసంగాన్ని వీక్షించారు. రుద్రవరం సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్ లు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయ చైతన్యానికి ప్రత్యేక అని పేర్కొన్నారు. పిసిసి పదవుల కోసం తీసుకున్న దరఖాస్తుల్లో రాష్ట్రవ్యాప్తంగా సిరిసిల్ల జిల్లా పరిధి నుంచి సుమారు1700 అప్లికేషన్లు వచ్చాయన్నారు. రానున్న రోజుల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు. రానున్న ప్రతి ఎన్నికల్లో వారికి గెలుపులో తాము భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో పార్టీ కార్యకర్తల శ్రమ ఫలితమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ పదవుల్లో మహిళలకు పెద్దపీట వేస్తామన్నారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరికీ అవకాశాలు వస్తాయని వివరించారు. బిజెపి వీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో ఓటు చోరీ చేశాయి అన్నారు. దానికి నిదర్శనమే 2018 ఎన్నికల్లో తాము ఓడిపోవడానికి కారణమని వివరించారు. బిజెపి ప్రభుత్వంలో ప్రతిపక్షాలు ఎక్కడ బలంగా ఉన్నాయో అక్కడే ఓట్ల చోరీ చేస్తూ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని ఆరోపించారు. కేటీఆర్ ఓట్ల చోరీ పై మాట్లాడకుండా యూరియా కొరతపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి పీఠం కోసం కేటీఆర్, హరీష్ రావు, కవిత తమలో తామే కొట్టుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ పదాన్ని పార్టీ నుంచి తొలగించిన రోజే తెలంగాణ రాష్ట్ర ప్రజలతో తమ పేగు బంధం తెగిపోయిందని రాష్ట్రంలో ఏమి చేయలేని కెసిఆర్ టిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవాలని చూశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా కాంగ్రెస్ నేతలు గడ్డం నరసయ్య, సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, కణమేని చక్రధర్ రెడ్డి, సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు









**-నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,21(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లావెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో గురువారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం పూర్తయింది. నేడు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి నిరుపేదలకు సొంత ఇంటి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డిమాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాజీ సొసైటీ చైర్మన్ శేఖర్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి రాష్ట్ర ఫిషర్ మాన్ కార్యదర్శి తలారి మల్లేష్ జిల్లా మహిళా మండల అధ్యక్షురాలు ముత్తబాయ్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com